ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

16-12-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 318 పేజీలు: 10+4 వెల: 6.50



'మహా' కొలువులో 39 మంది మంత్రులు
తెలుగు రాష్ట్రాలకు జాతీయ ఇంధన అవార్డులు
5లో




ఆదివారం అమరజీవి విగ్రహానికి నివాళిని అర్పిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు

## ఇక పొట్టి శ్రీరాములు

# తెలుగు వర్సిటీ

### ఆయన పేరిట అమరావతిలో స్మారకం ఏర్పాటు

### సుస్థిర ప్రభుత్వంతోనే నిరంతర సంక్షేమం, అభివృద్ధి

### ఎపిని అంతర్జాతీయ స్థాయిలో నిలుపుతాం

### శ్రీరాములు, పటేల్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్, మంత్రులు

**విజయవాడ, డిసెంబరు 15:** అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా జాతీయ,.అంతర్జాతీయ స్ధాయిలో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలుపుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల స్ఫూర్తితో సుపరిపాలన అందిస్తున్నామన్నారు. సుస్థిర ప్రభుత్వంతోనే నిరంతర సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం జరిగిన అమరజీవి పొట్టిశ్రీరాములు ఆత్మార్పణదినం ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పాల్గొని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రతిరోజూ ఓ ముఖ్యమైనదే అయినా ఈరోజుకు ఓ ప్రత్యేకత ఉందన్నారు. తెలుగు ప్రజలు గర్వంగా చెప్పుకునే ఓ వ్యక్తి పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. చాలాకొద్ది మందే జాతికోసం ఆలోచిస్తారని ఇదేకోవలో తెలుగు జాతి కోసం ఆలోచించి, ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ చేసి మధ్యాహ్నం భోజనం చేయకపోతేనే తట్టుకోలేం అలాంటిది 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి, భయంకర పరిస్థితుల మధ్య సంకల్ప సిద్ధికోసం త్యాగం చేసిన ఏకైక నాయకుడు పొట్టి శ్రీరాములు అని, అందుకే ఆయన అమరజీవి అయ్యారన్నారు. ఓ వ్యక్తి త్యాగం భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణమైంది. ఇలాంటి నాయకులను శాశ్వతంగా గుర్తుంచుకోవాల్సిన అవసరముందని భావించి.. ఈ స్ఫూర్తిని రాష్ట్రం మొత్తంమీద వ్యాప్తిచేయాల్సిన బాధ్యత ఉందని మొట్టమొదట చెప్పిన వ్యక్తి పవన్ కళ్యాణ్‌గారు. తెలుగుజాతి కోసం ప్రాణాలర్పించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అయితే దేశాన్ని ఐకమత్యంగా ఉంచేందుకు పోరాడిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని వివరించారు. తెలుగుజాతి అనేకసార్లు చాలా ఇబ్బందులు పడిందని, ఒకప్పుడు ఏ పనికావాలన్నా మద్రాస్ వెళ్లాల్సిన >>2



# 'జమిలి' వాయిదా?

### శీతాకాల పార్లమెంటు జాబితా నుంచి బిల్లు వెనక్కి

### 20తో సమావేశాలు పూర్తి

**న్యూఢిల్లీ,డిసెంబరు 15:** జమిలి ఎన్నికల బిల్లులపై కేంద్రం పునరాలోచనలో పడింది. తాజాగా లోక్‌సభ బిజినెస్ జాబితానుంచి రెండు బిల్లులను తొలగించారు. తొలుత ఈనెల 16న లోక్‌సభ ముందుకు బిల్లులు తీసుకురావడానికి కేంద్రం సిద్ధమైంది. ఆ మేరకు లోక్‌సభ బిజినెస్ జాబితాలో కూడా పొందుపరిచారు. కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ బిల్లుపెడతారనికేంద్రం వెల్లడించింది. కానీ తాజాగా రివైజ్‌చేసిన లోక్‌సభ బిజినెస్‌లో జమిలి ఎన్నికల బిల్లులు లేవు. ఈనెల 20తో పార్లమెంటు సమావేశాలు ముగియనున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో శుక్రవారంతో ముగిసే శీతాకాల సమావేశాల్లో బిల్లులు పెట్టడంపై సందిగ్ధత నెలకొంది. లోక్‌సభ రాష్ట్రాల అసెంబ్లీలకు జమిలి ఎన్నికల అమలు కోసం రాజ్యాంగంలో కొత్తగా 82ఎ అధికరణాన్ని చేర్చాల్సి ఉంటుంది. పార్లమెంటు పదవీ కాలంలో మార్పుకోసం అధికరణం 83ని,అసెంబ్లీపదవీకాలం సవరణకు అధికరణం 172ను ఎన్నికల నిబంధనల రూపకల్పన కోసం పార్లమెంటుకు అధికారం ఇచ్చే అధికరణం 327ని సవరించాల్సి ఉంటుంది. లోక్‌సభ అసెంబ్లీ ఎన్నికలతో పాటే స్థానిక సంస్థల ఎన్నికలనూ నిర్వహించాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింగ్ ఆధ్వర్యంలోని కమిటీ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల విషయాన్ని ప్రస్తుతానికి పక్కనపెట్టిన కేంద్ర మంత్రిమండలి లోక్‌సభ అసెంబ్లీ ఎన్నికలకోసం రూపొందించిన రెండు బిల్లులకు ఈనెల 12న ఆమోదం తెలిపింది. అయితే >>2

## సాగునీటి సంఘాలు

# ఎన్డీయే ఖాతాలోకి

### 95% పైగా అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఏకగ్రీవం

**విజయవాడ డిసెంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమి అత్యాధిక స్ధానాలు ఏకగ్రీవంగా గెలుచుకుంది. మొత్తం 6149 సాగునీటి సంఘాలకు గాను 5946 సంఘాల ఎన్నికల ప్రక్రియ పూర్తయింది. వీటిలో 95 శాతానికి పైగా అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అన్ని సంఘాలు ఎన్డీయే ఖాతాలోకి వచ్చాయి. మరో 103 సంఘాల ఎన్నికల వాయిదాపడ్డాయి. ఈ ఎన్నికలకు దూరంగా ఉంటున్నట్లు వైకాంగ్రెస్ పార్టీ స్పష్టం వెల్లడించింది. రాష్ట్రంలో మొత్తం 6149 సాగునీటి సంఘాలకు 49020 ప్రాదేశిక నియోజకవర్గాల సభ్యులకు నిన్న ఎన్నికలు జరిగాయి. ఆయా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు సాగునీటి సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షులను ఎన్నుకుంటారు. ఈ సాగునీటి సంఘాల అధ్యక్షులు డిస్ట్రిబ్యూటరీ కమిటీల అధ్యక్షులను ఎన్నుకుంటారు. శనివారం ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల్లో అత్యధిక మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . సాధారణ సర్వసభ్య సమావేశాలు ఏర్పాటు చేసి అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలూ పూర్తి చేశారు. మాజీ సీఎం, వైకాపా అధ్యక్షులు జగన్ సొంత నియోజకవర్గం పులివెందులో మొత్తం 29 సాగునీటి సంఘాలను టిడిపి ఏకగ్రీవంగా గెలుచుకుంది. ఉమ్మడి నెల్లూరు జిల్లా ఇందు >>2

# ఇబ్బందులు తాత్కాలికమే..


### వాటిని అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం

### సిఎం చంద్రబాబు నేతృత్వంలో మరింత ముందుకు

### శ్రీరాములు వంటి మహనీయులను నిరంతరం స్మరించాలి: డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాభివృద్దిని మహనీయుల ఆశయాలకు అనుగుణం చేపట్టామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ శివారు గ్రామాలకు సైతం పటిష్టమైన రహదారులు,రవాణా వ్యవస్ధ, మంచినీటి సదుపాయం కల్పిస్తామని తెలిపారు, పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఏపీ డిప్యూ టీ సీఎం పవన్ కల్యాణ్ ఆదివారం విజయవాడలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతుండగా గట్టిగా మాట్లాడాలని అభిమానులు కోరారు. వర్ధంతి కదా అరిస్తే బాగోదు అంటూ పవన్ ఛలోక్తి విసిరారు. మహనీయుల వర్దంతి, జయంతిలు చేయాలని, భవిష్యత్తు తరాలకు వారి సేవలను తెలిసేలా చేయాలని అన్నారు. మనుషులకు మరుపు చాలా సహజమని, ఇటువంటి కార్యక్రమాలు ద్వారా మనం గుర్తు చేసుకుంటామని పవన్ అన్నారు.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు 53 రోజులు ఆమరణ దీక్ష చేసి ప్రాణాలు విడిచారని, కేవలం సమాజం కోసం, రాష్ట్రం కోసం, దేశం కోసం బతికిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని పవన్ కల్యాణ్ కొనియాడారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత పొట్టి శ్రీరాములు గొప్ప తనం అర్థమైందన్నారు. ఆయన విగ్రహం వెతకాలంటే ఆర్య వైశ్య సమాజంలోనే దొరికేదని.. ఆయన ఒక కులానికి కాదు దేశం మొత్తం గర్వించే నాయకుడని వ్యాఖ్యానించారు. ఆయన జివిత గాథతో ప్రదర్శించిన డాక్యుమెంటరీ బాగుందని, హిస్టరీ బుక్‌లు చదవడం ద్వారా తాను ఎన్నో విషయాలు తెలుసుకున్నానని, తెలుగు వారి ఉనికి కోసం



ఆదివారం అమరజీవి ఆత్మార్పణ సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న పవన్

పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేశారన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును ఆనాడు జాతీయ నాయకత్వం వ్యతిరేకించిందన్నారు. చివరికి అమరజీవి త్యాగంతో దిగివచ్చిందన్నారు. ఆ స్ఫూర్తి అందరిలో ఉండాలన్నారు. చంద్రబాబు వంటి విజన్ ఉన్న ముఖ్యమంత్రి వంటి కొంత మంది నాయకులు దూరదృష్టితో ప్రజలకు ఎంతో మంచి చేశారు. మరి కొంతమంది తమ స్వార్థం కోసం రాష్ట్రాన్ని, దేశాన్ని నాశనం చేశారు. గత ఐదేళ్లల్లో పొట్టి శ్రీరాములు స్వగ్రా మంలో అభివృద్ధి లేకుండా చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ అభివృద్ధి కావాలని పని చేశాం. 2019 తర్వాత మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని నాశనం చేశారు.ఒక్క అభివృద్ధి, ఒక్క ప్రాజెక్టు నిర్మాణం లేకుండా చేశారు. ఆరు నెలల పాలనలో వారి తప్పులను సరి చేయడమే సరిపోయింది. సంపద ప్రతిఒక్క కుటుంబానికి అందాలి, జీవన ప్రమాణాలు మారాలి. అందరూ ఆర్థిక అభివృద్ధితో, సంతోషంగా ఉండాలనేదే విజన్ 2047. ఎవరో కుట్రలు చేస్తే మీరు అందులో భాగస్వామ్యం కావద్దు.మీ నెత్తిన చెయ్యి పెట్టి అధికారం లోకి వచ్చాక మీ ఆస్తులే లాక్కున్న పరిస్థితి. పొట్టి శ్రీరాములు త్యాగాలతోపాటు, >>2

## నేడు పోలవరానికి సిఎం చంద్రబాబు

### జనవరి నుంచి డయాఫ్రంవాల్ పనులు

**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టును సోమవారం పరిశీలించనున్నారు. ఈ నేపథ్యంలో ఆ ఏర్పాట్లను ఏలూరు జిల్లా ఉన్నతాధికారులు శనివారం పరిశీలించారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ వేట్రి సెల్వి,ఎస్పీ ప్రతాప్ శివకిషోర్‌లు ఏర్పాట్లను సమీక్షించి ఆయాశాఖల >>2

## అల్పపీడనం నేడు, రేపు వానలు

**విజయవాడ,డిసెంబరు 15 ప్రభాతవార్త:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఆదివారం సాయంత్రం తరువాత అల్పపీడనం ఏర్పడనుంది. ఈ ప్రభావంతో ఏపీలో రేపు, ఎల్లుండి మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేసింది. పలు జిల్లాలకు హెచ్చరికలు కూడా జారీ అయ్యాయి. డిసెంబర్ 17వ తేదీ నుంచి వానలు పడనున్నాయి. మరో రెండు రోజుల్లో బలపడుతుందని పేర్కొంది. ఆ తర్వాత పశ్చిమవాయువ్య దిశగా తమిళనాడు తీరం వైపు కదిలే అవకాశం ఉంటుందని అంచనా వేసింది. ఈ ప్రభావంతో ఏపీతో పాటు తెలంగాణలో వర్షాలు కురిసే అవకాశం ఉంది. అల్పపీడన ప్రభావం ఏపీపై ఎక్కు వగా ఉండనుంది.

అల్పపీడనం ప్రభావంతో రేపు ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. మంగళవారం కోస్తా,రాయలసీమలో విస్తారంగా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్నిచోట్ల చెదురుమ దురుగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో పరివాహక ప్రాంతాల ప్రజలు, లోతట్టు ప్రాంతాలవారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా తిరుపతి, చిత్తూరు జిల్లా వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాగులు వంకలు, నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.

## ఛత్తీస్‌గఢ్ ఆదివాసి గ్రామాలపై

# డ్రోన్ దాడులు


### బిక్కుబిక్కుమంటూ గిరిజనుల జీవనం

**చర్ల : డిసెంబరు 15, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య నిత్యం భీకర పోరు సాగుతుంది. మావోయిస్టుల ఉనికి తెలుసుకునేం దుకు అక్కడ పోలీసు అధికారులు డ్రోన్లను ఉప యోగిస్తున్నారు. మావోయిస్టుల స్థావరాలనే లక్ష్యంగా చేసుకొని డ్రోన్ దాడులకు పాల్పడు తున్నారు. ఈ డ్రోన్ దాడుల కారణంగా ఆదివాసి గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురౌతున్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం లోని సుక్మా, బీజాపూర్ జిల్లాలలో ఆదివాసి గ్రామాలపై భద్రతా బలగాలు నిత్యం డ్రోన్ రాకెట్ లాంచర్లతో దాడులు నిర్వహి స్తుండటంతో అక్కడి ఆదివాసీలు భయాందోళన నడుమ జీవనం సాగిస్తున్నారు. సుక్మా జిల్లా లోని రాయగూడెం బీజాపూర్ జిల్లా పామేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని గొమ్ముగూడెం గ్రామా లలో నూతనంగా ఏర్పాటు చేసిన బేస్ క్యాంపుల నుండి పెద్ద ఎత్తున రాత్రి పగలు తేడా లేకుండా డ్రోన్లు రాకెట్ లాంచర్లతో ఆదివాసి గ్రామాలపై దాడులకు పాల్పడుతున్నారని ఆదివాసీలు అందోళన చెందుతున్నారు. ఏకపక్షంగా వ్యవహ రిస్తూ అడవులను ఆదివాసీలకు కాకుండా చేయ డం ఎంత వరకు సమంజసమని నిలదీస్తు న్నా రు. బాంబ్ దాడుల వల్ల పంట పొలాలు నాశనం అవుతున్నాయని వాపోతున్నారు. అత్యంత దారుణంగా గ్రామాలపై పడి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆదివాసీలు వాపోతున్నారు. మావోయిస్టులతో ఎటువంటి సంబంధాలు లేని వారిని సైతం బేస్ క్యాంపుల దగ్గరకు తీసుకువెళ్లి రోజుల తరబడి అదుపులో >>2



# తబలా విద్వాంసుడు జాకిర్ హుస్సేన్ కన్నుమూత

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** ప్రముఖ తబలా వ్యాకారుడు జాకిర్‌హుస్సేన్ తీవ్ర అస్వస్థతకు గురికావడంతో రాజధాని నగరంలోని శాన్‌ఫ్రాన్సిస్కో ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం ఆయన్ను ఐసియులో చేరి చికిత్స పొందుతూనే కన్నుమూసినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఆయన స్నేహితుడు ప్రముఖ వేణువిద్వాంసుడు రాకేష్‌చౌరాసియా ఆదివారం వివరాలను వెల్లడించారు. 73 ఏళ్ల అమెరికా నివాసి అయిన తబలా వాద్య విద్వాంసుడు జాకిర్‌హుస్సేన్‌కు బిపి సంబంధిత ఆరోగ్యసమస్యలున్నాయని తెలుస్తోంది. శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఒక ఆసుపత్రిలో గుండెసంబంధిత సమస్యలతో గతవారం లోనే చేరినట్లు ఆయన స్నేహితుడు తెలిపారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఆయన్ను >>2




ఆదివారం పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్,మంత్రులుపార్థసారధి,నారాయణ,అచ్చెన్నాయుడు,ఎంఎల్ఏలు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, బొండా ఉమామహేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తదితరులు

# ఇబ్బందులు తాత్కాలికమే..

>> గత పాలకుల పాపాలు కుడా గుర్తు ఉం చుకోండి.లక్షా పాతిక వేలకోట్లు విద్యుత్ భారాలు ప్రజలపై మోపారు. ఇప్పుడు కేంద్రంలో మన పరపతి పెరిగింది కాబట్టి నిధులు వస్తున్నాయి. సుస్థిర పాలనతోనే అభివృద్ధి సాధ్యం అని పవన్ కల్యాణ్ తరచూ చెబుతుంటారు. రూ. 4 వేలు పెన్షన్ ఇవ్వడం దేశంలో ఎక్కడా లేదు. ఇబ్బందులు తాత్కాలికంగానే ఉంటాయని,వాటిని అధిగమిస్తాం. మంచితో పాటు మనకు చెడు చేసిన వారినీ గుర్తుపెట్టుకోవాలి. మీరు గుర్తు పెట్టుకోకుంటే రాష్ట్రం మూడు ముక్కలే అవుతుంది. సీఎంచంద్రబాబు నేతృత్వంలో 2025 మార్చి 16 నుంచి పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలు ఘనంగా చేస్తాం. పొట్టి శ్రీరాములు పుట్టిన గ్రామాన్ని అభి వృద్ధి చేస్తాం, ఇంటిని మెమోరియల్‌గా చేస్తాం. రాజధాని అమరావతిలో స్మృతి వనం ఏర్పాటు చేస్తాం. 2047 నాటికి మన తెలుగువారంతా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి. ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.2030 లక్షలు ఉండాలి అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**ఆ సంకల్పంతోనే పని చేస్తాం:** ఆ సంకల్పంతోనే మేమంతా కలిసి పని చేస్తాం. ఐటీ గురించి నాటి నుంచి నేటి వరకు మాట్లాడే ఏకైక వ్యక్తిని నేనే. ఒక్క బటన్ నొక్కితే చాలు ఏదైనా క్షణాల్లో పని జరుగుతుంది. రైతులకు ధాన్యం డబ్బులు ఇవ్వకుండా పారిపోయారు. మేము రూ.1650 కోట్లు ఆ బాకీ రైతులకు ఇచ్చాం. రైతు నుంచి ధాన్యం తీసుకున్న వెంటనే డబ్బులు పడే ఆలోచన చేస్తున్నామన్నా ఇదంతా సీఎం చంద్రబాబు స్ఫూర్తితోనే జరుగుతుందన్నారు.చంద్రబాబు మార్గదర్శకంలోనే త్వరలోనే వాట్సాప్ గవర్నెన్స్‌ను అమలు చేస్తున్నాం. ఒక్క మెసేజ్‌తో మీ సమస్యలు, ఇబ్బందులు తీరుస్తాం. ప్రజలు కూడా మా ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి. దేశంలోనే ఆదర్శవంతంగా ఉండేలా సుపరిపాలన చేయాలనేది మా అభిమతం.అభివృద్ధి, సంక్షేమం, ఆదాయం లక్ష్యంగా పాలన సాగిస్తాం. ఒకేసారి రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో సభలను నిర్వహించామన్నారు.ముఖ్యమంత్రి ఇచ్చిన ఆలోచనా విధానంలో రూ.4 వేల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.

# ఛత్తీస్‌గఢ్ ఆదివాసి గ్రామాలపై డ్రోన్ దాడులు

>> ఉంచి పోలీసులు నానా చిత్రహింసలకు గురి చేస్తున్నారని ఆయా గ్రామాల ఆదివాసీలు ఆరోపిస్తున్నారు. రాకెట్ లాంచర్లతో మరు భూమిని యుద్ధభూమిగా మారుస్తున్నారని స్వతంత్ర భారతావనిలో స్వేచ్ఛగా బ్రతకలేక గిరిజనులు నలిగిపోతు న్నారని ఆదివాసీ సం ఘాల నాయకులు ఆరోపి స్తున్నారు. కరువ మం టే కప్ప కోపం విడువ మంటే పాము కోపం అన్న చందంగా అటవీ గ్రామాల ప్రజల జీవితాలు అటు పోలీసులకు ఇటు మావోయి స్టులకు మధ్య నలిగిపోతు న్నాయని ఇకనైనా ఉన్నతాధికారులు చొరవచూపి అడవితల్లినినమ్ముకొని జీవనం సాగిస్తున్నఆదివాసీలను కాపాడాలని కోరుతున్నారు.

# తబలా విద్వాంసుడు జాకిర్ హుస్సేన్ కన్నుమూత

>> ఐసియులో ఉంచి చికిత్స అందించారు. ఆయన ఆరోగ్యపరిస్థితివిషమించడంతో ఆదివారం రాత్రి పొదుపోయాక తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. తబలా విద్వాంసుడు అల్లారఖా పెద్దకుమారుడయిన హుస్సేన్ తండ్రి అడుగుజాడల్లోనే నడిచారు. భారత్‌లోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా తబలతా విద్వాంసునిగా పేరుగాంచారు. ఐదు జర్మనీ అవార్డులు పొందారు. 66వ గ్రామీ అవార్డును తాజాగా ఈ ఏడాది సాధించారు. అంతర్జాతీయ కళాకారులతోకలిసి నిచేసారు. 1988లో పద్మశ్రీ 2002లో పద్మభూషణ్, 2023లో పద్మవిభూషణ్ పురస్కారాలు అందాయి.

# ఇక పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ

>> పరిస్థితి ఉండేదని సీఎం ఆనాటి పరిస్థితులను గుర్తుచేశారు. మొట్టమొదటిగా గుంటూరులో యువజన నవ్య సాహితీ సమితి ఏర్పడిందని.. ఆ తర్వాత వివిధ రూపాల్లో దాదాపు 50 ఏళ్ల పోరాటం తర్వాత, పొట్టి శ్రీరాములు గారు ప్రాణత్యాగం చేసిన తర్వాత 1953లో తెలుగు రాష్ట్రం వచ్చిందని వివరించారు. 1912లో గుంటూరు, కృష్ణా, గోదావరి జిల్లాల్లో సంయుక్త సదస్సు ఏర్పాటు చేశారు. నిడదవోలులో పెద్ద సమావేశం పెట్టారు. తెలుగుజాతికి ఒక రాష్ట్రం కావాలని గట్టిగా అడిగారు. 1913లో ఆంధ్ర మహాసభ పెట్టి బాపట్లలో నినదించారు. పట్టాభి సీతారామయ్యగారు ఒక మాట అన్నారు. మనకు తమిళ మంత్రులు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చేలోపే బ్రిటిష్‌వారే స్వాతంత్రం ఇస్తారని. చివరికి అదే జరిగింది. 1948, మార్చిలో నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ విశాఖకు రాగా ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం నిరసన వ్యక్తంచేస్తే.. అదే ఏడాది జూన్ 17న ధార్ కమిషన్ వేశారు. ఆ తర్వాత ప్రత్యేక రాష్ట్రం అవసరంలేదని ఆ కమిషన్ నివేదిక ఇచ్చింది. ఇలా రకరకాల సమస్యలు ఎదురయ్యాయి. చివరికి పొట్టిశ్రీరాములు త్యాగం ఫలితంగా తెలుగు జాతికి ప్రత్యేక రాష్ట్రం వచ్చింది. ఆయన 1901, మార్చి 16న ఆనాటి మద్రాస్ ప్రెసిడెన్సీలోని పడమటిపల్లిలో జన్మించారని.. స్వాతంత్రంతో పాటు సామాజిక ఉద్యమాల్లో పాల్గొని, షెడ్యూల్డు కులాల హక్కుల కోసం కూడా పోరాడిన సామాజిక వాది, మానవతా వాది పొట్టి శ్రీరాములు అని వివరించారు.

పొట్టి శ్రీరాములు త్యాగం, కొందరు రాజకీయ నాయకుల రాజీనామాలతో ఉద్యమం తీవ్రమై చివరకు 1952, డిసెంబర్ 19న ఆనాటి ప్రధాని నెహ్రూ దిగొచ్చి ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇదీ చరిత్ర. ఆ తర్వాత రాజధాని ఏదనే దానిపై గందరగోళం తలెత్తింది. ప్రకాశం పంతులుగారు వంటివారు ఆలోచన చేసి కర్నూలు రాజధానిగా గుంటూరులో హైకోర్టు ఏర్పాటుచేస్తామని చెప్పి శ్రీబాగ్ ఒప్పందం చేసుకున్నారు.ఇలా తాత్కాలికంగా నిర్ణయం తీసుకొని ముందుకెళ్లారు. ఆ తర్వాత 11 జిల్లాలతో రాష్ట్రం ఏర్పాటు బిల్లు 1953, ఆగస్టు 10న పార్లమెంటు ఆమోదించింది. తర్వాత 13 జిల్లాలు అయ్యాయి. 1953, అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా పాలన ప్రారంభమైంది. 1956, ఫిబ్రవరి 1న ఆనాటి ఉప ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి గారు అసెంబ్లీలో విశాలాంధ్ర తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. 1956,నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి.. మొదటి ముఖ్యమంత్రిగా నీలం సంజీవరెడ్డి ప్రమాణం చేశారు. తర్వాతికాలంలో 1969లో తెలంగాణ రాష్ట్ర ఉద్యమం, ఆపై ఇక్కడ జై ఆంధ్రా ఉద్యమం జరగడం.. ఇలా అనేక ఉద్యమాలు జరిగాయి. తెలుగువారంతా ఒకటే అని ఎన్‌టీ రామారావుగారు ముందుకెళ్లారు. తొలిసారిగా తెలుగువారందరినీ గుర్తుంచుకునేలా హైదరాబాద్‌లో ట్యాంక్ బండ్‌పై విగ్రహాలు పెట్టారు. పొట్టి శ్రీరాములు గారి త్యాగాన్ని స్మరించుకుంటూ ఆయన పేరుతో తెలుగు విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. నేను వచ్చాక నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు జిల్లాగా నామకరణం చేశామని సీఎం వివరించారు.

**మహనీయుల పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది :** పొట్టి శ్రీరాములు పుట్టిన ఊర్లో పెద్దఎత్తున కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించామని, నీరు ఇవ్వడంతో పాటు వంతెన వేయాలని, హైస్కూల్ అభివృద్ధి చేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి.. పద్ధతి ప్రకారం అన్ని పనులూ చేసి ఒక మెమోరియల్ ఏర్పాటుకు ముందుకెళ్తే దాన్ని కూడా తర్వాత వచ్చిన ప్రభుత్వం క్యాన్సిల్ చేసే పరిస్థితికి వచ్చారని సీఎం వెల్లడించారు. త్వరలోనే పొట్టి శ్రీరాములు పేరుతో ఆంధ్ర ప్రదేశ్‌లో తెలుగు యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇస్తున్నామన్నారు. మహనీయులు చేసిన త్యాగాలను గుర్తుపెట్టుకావాల్సిన అవసరం ప్రతిఒక్కరికీ ఉందన్న ఆలోచనతోనే ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. మహనీయుల పోరాట స్ఫూర్తిని, ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత రాష్ట్రంలోని అయిదు కోట్ల 50 లక్షల మందిపైనా ఉందన్నారు. ఆర్థిక సంస్కరణలు చేసి దేశానికి దశ దిశను చూపించిన ఏకైక వ్యక్తి తెలుగుబిడ్డ పీవీ నరసింహారావుగారు. ఇలాంటి గొప్పవారి త్యాగాలందరినీ గుర్తుపెట్టుకోవాల్సిన అవసరముంది. ప్రాంతీయ పార్టీ పెట్టినా.. దేశాభివృద్ధి దృక్పథంతో ముందుకెళ్లిన వ్యక్తి ఎన్‌టీ రామారావు అని వివరించారు. త్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తితో ఇబ్బందులను అధిగమిస్తూ ముందుకెళ్తున్నాం.. పొట్టి శ్రీరాములును గుర్తు పెట్టుకోవాలి.. మహాత్మా గాంధీని గుర్తు పెట్టుకోవాలి.. సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను గుర్తుపెట్టుకోవాలి.. ఎన్‌టీ రామారావును గుర్తుపెట్టుకోవాలి.. మరోవైపు చెడుచేసిన వ్యక్తుల్నీ గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నా.. 2025, మార్చి 16 నుంచి పొట్టి శ్రీరాములు 125వ జయంతి ప్రారంభమవుతుందని.. ఈ కార్యక్రమాన్ని ఘనంగా చేద్దామని తెలిపారు. అమరావతిలో మెమోరియల్ పెట్టి.. ఆయన త్యాగాలను గుర్తుంచుకునేలా ఏమే చేయాలో అన్నీ చేస్తామని సీఎం చెప్పారు. పొట్టి శ్రీరాములు ఉన్న ఇంటిని స్మారకంగా అభివృద్ధి చేసి, శాశ్వతంగా గుర్తుంచుకునేలా చేస్తామన్నారు. ఈ సభా ప్రారంభానికి ముందు అందరూ పొట్టి శ్రీరాములు విగ్రహం, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలియజేశారు. పొట్టి శ్రీరాములు త్యాగం వెలకట్టలేనిదని పేర్కొన్నారు.

# డ్రగ్స్ ఫ్యాక్టరీ డాన్ డానిష్ చిక్నా అరెస్ట్

**ముంబయి, డిసెంబరు 15:** మాఫియా డాన్ దావూద్ ఇబ్రహీంకు అత్యంత సన్నిహితుడు డానిష్ మర్చెంట్ అలియాస్ డానిష్ చిక్నాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మాఫియా డాన్ నిర్వహించే డ్రగ్ ఫ్యాక్టరీకి సంబంధించిన కార్యకలాపాలను దోంగ్రి ప్రాంతంలో ఇతడే చూస్తుంటాడని సమాచారం. ఆతడితోపాటు మరో ఖాదిర్ గులామ్‌షేక్ అనే వ్యక్తినికూడా అరెస్టుచేసారు. మహ్మద్ అషికరుర్ షిదుర్ రహ్మాన్, రేహాన్ షకీల్ అన్సారి అనే ఇద్దరు వ్యక్తులను గతనెలలో పోలీసులు అరెస్టుచేసారు. వారినుంచి రాబట్టిన సమాచారంమేరకు తాజాగాచిక్నాను అదుపులోకి తీసుకున్నారు. గత నవంబరు 8వ తేదీ 144 గ్రాముల డ్రగ్స్‌తో రహ్మాన్‌ను మెరైన్‌లైన్ స్టేషన్ పరిధిలో తొలత అరెస్టుచేసారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 15/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 286907
2nd Prize Rs.7000/- 88751
3rd Prize Rs.3500/-
15065 32504 38586 41805 69784
71995 72568 75141 78196 84839
4th Prize Rs.200/-
1611 4053 4315 5019 6308
6414 7737 8794 9830 9880
5th Prize Rs.100/-
1018 2044 3220 3604 5003
5886 5988 6598 7708 8381
6th Prize Rs.50/-
0118 2007 3825 5230 6405 8170
0123 2050 4075 5349 6447 8250
0199 2373 4130 5400 6451 8253
0479 2566 4141 5422 6462 8338
0636 2726 4401 5464 6527 8549
1025 2887 4422 5552 6622 8883
1042 3034 4491 5571 6623 8980
1084 3170 4610 5771 6629 9283
1202 3188 4617 5838 6689 9303
1245 3191 4705 5874 6898 9342
1425 3264 4944 5935 7045 9426
1471 3321 4982 5966 7551 9496
1648 3355 5029 6077 7802 9685
1793 3379 5037 6083 7912 9872
1903 3677 5176 6317 7983 9947
1925 3688 5178 6344 8099
1938 3735 5224 6370 8123

SINGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 114864
2nd Prize Rs.7000/- 96412
3rd Prize Rs.3500/-
13758 39443 48078 67354 68607
81373 87073 88972 89678 91262
4th Prize Rs.200/-
0758 1000 1356 1629 2565
6254 7408 8043 8900 9718
5th Prize Rs.100/-
1098 2818 3142 3722 4136
4979 6217 6338 6431 9995
6th Prize Rs.50/-
0358 2321 3914 5124 6977 8752
0408 2325 3977 5174 7266 8881
0418 2339 3980 5196 7498 9044
0566 2530 4124 5267 7602 9056
0629 2732 4126 5682 7628 9166
0707 2737 4131 5685 7676 9257
0884 2763 4387 5721 7814 9283
0927 2771 4496 5866 7885 9341
0971 2811 4501 6133 7981 9406
1056 2921 4632 6180 8031 9511
1077 2976 4653 6249 8107 9692
1453 3181 4708 6423 8163 9697
1497 3196 4803 6435 8192 9737
1712 3416 4820 6590 8298 9753
1736 3451 4840 6655 8388 9959
2025 3552 4873 6658 8423
2267 3846 4903 6854 8732

KUIL SERIES Dr No:24
1st Prize Rs.100000/- 410769
2nd Prize Rs.7000/- 81372
3rd Prize Rs.3500/-
22177 39332 39868 48089 61224
73029 79388 84896 94019 95823
4th Prize Rs.200/-
0401 0475 0868 1290 2146
2757 6018 9047 9421 9472
5th Prize Rs.100/-
1716 2216 4116 4551 5652
5734 7371 7406 7535 9152
6th Prize Rs.50/-
0137 2770 5105 6180 7299 8761
0156 2957 5175 6192 7301 8833
0166 3004 5221 6354 7309 8845
0199 3110 5273 6518 7511 9148
0310 3223 5311 6531 7617 9149
0544 3424 5339 6883 7705 9239
0698 3828 5433 6896 7950 9275
1071 3835 5450 6943 7992 9333
1098 3863 5697 6956 8224 9339
1241 3977 5721 7059 8372 9405
1282 4257 5728 7126 8458 9504
1558 4347 5765 7130 8475 9681
1641 4471 5786 7136 8531 9746
1991 4542 5930 7257 8555 9771
2260 4680 6114 7259 8625 9886
2439 4733 6133 7273 8672
2499 4746 6176 7284 8736

ROSA SERIES Dr No:24
1st Prize Rs.100000/- 749947
2nd Prize Rs.7000/- 83944
3rd Prize Rs.3500/-
16966 17994 21552 21985 22805
24013 33539 35256 46225 53781
4th Prize Rs.200/-
2083 3533 3671 4008 4902
6714 8096 8572 8883 9148
5th Prize Rs.100/-
0140 0839 1161 1171 2325
4275 4338 5469 7594 9034
6th Prize Rs.50/-
0134 1708 3271 4747 6415 8306
0151 1794 3443 4989 6476 8401
0177 1964 3444 5005 6682 8547
0200 2025 3575 5195 6733 8625
0374 2112 3661 5262 6770 9062
0429 2215 3668 5308 6825 9091
0457 2261 3802 5653 6845 9225
0517 2368 3908 5685 6855 9235
0564 2576 3986 5693 6881 9416
0657 2608 4000 5699 7153 9534
0740 2717 4153 5860 7709 9717
0869 2808 4379 5904 7963 9739
1014 2809 4383 6010 8109 9874
1045 2883 4395 6052 8184 9935
1290 3080 4445 6095 8188 9975
1314 3090 4637 6228 8254
1379 3262 4736 6362 8261

DEAR SERIES Dr No:24
1st Prize Rs.100000/- 462742
2nd Prize Rs.7000/- 46714
3rd Prize Rs.3500/-
07877 10101 19369 42523 49498
50354 57728 74348 76848 81917
4th Prize Rs.200/-
1534 1605 3130 4975 5046
6820 7053 7556 7811 8610
5th Prize Rs.100/-
0263 0693 0814 1162 2052
2218 6409 7474 8145 9806
6th Prize Rs.50/-
0203 1640 2790 4754 6484 8238
0291 1687 2913 4758 6611 8249
0336 1723 2930 4781 6663 8313
0392 1728 3157 5309 6680 8317
0472 2008 3158 5430 6694 8388
0505 2009 3233 5431 6720 8474
0852 2054 3271 5432 6987 8525
0918 2116 3316 5509 6996 8881
0932 2135 3317 5537 7013 8942
0941 2216 3400 5738 7036 9195
1096 2230 3772 5828 7144 9315
1113 2304 3895 5926 7302 9598
1320 2315 3966 5977 7615 9670
1331 2318 4254 5979 7763 9807
1391 2441 4377 6076 8028 9864
1395 2450 4473 6162 8159
1415 2473 4598 6213 8196

THANGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 879185
2nd Prize Rs.7000/- 15603
3rd Prize Rs.3500/-
01346 10030 16756 17313 21058
58066 61811 75612 79453 86870
4th Prize Rs.200/-
0608 2259 3617 4541 5842
6479 7570 7964 8602 9798
5th Prize Rs.100/-
0342 2247 3860 4405 4856
5577 5947 7543 7768 9549
6th Prize Rs.50/-
0125 2153 4073 6011 7089 8835
0331 2202 4150 6072 7561 8947
0348 2320 4256 6162 7813 8976
0542 2501 4275 6167 7835 9051
0730 2502 4389 6178 7849 9176
0852 2504 4558 6188 7951 9196
0992 2542 4804 6216 7960 9294
1019 2683 4914 6363 8240 9343
1094 2717 5018 6472 8338 9361
1363 2910 5032 6611 8379 9402
1481 2927 5045 6667 8504 9463
1604 3209 5105 6710 8531 9562
1724 3328 5203 6716 8558 9721
1744 3421 5441 6841 8616 9829
1776 3545 5628 6982 8652 9917
1970 3610 5777 7000 8704
1977 3852 5858 7055 8781

THE GOVERNMENT OF BODOLAND
Results of 15/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 698977
2nd Prize Rs.7000/- 47412
3rd Prize Rs.3500/-
03848 08526 10990 20608 24696
27899 34625 57561 90361 99939
4th Prize Rs.200/-
1274 1916 6694 7300 8036
8657 8748 9004 9021 9054
5th Prize Rs.100/-
1786 2306 5051 5339 6152
6261 6771 6774 7242 7404
6th Prize Rs.50/-
0087 1674 3392 5022 6202 8083
0150 1832 3414 5035 6301 8247
0252 1871 3478 5144 6600 8520
0259 1936 3603 5228 6652 8685
0267 1980 3822 5351 6790 8848
0290 1997 4031 5377 6982 8870
0358 2045 4108 5418 6991 8881
0487 2189 4379 5472 7160 8993
0542 2354 4399 5537 7247 8996
0567 2596 4400 5613 7319 9146
0663 2611 4488 5628 7605 9158
0853 2689 4490 5654 7728 9544
1047 2749 4492 5687 7861 9714
1076 2969 4616 5765 7865 9776
1176 3037 4749 5857 7988 9905
1587 3054 4838 5878 7989
1662 3267 4936 6067 8038

NALLANERAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 237773
2nd Prize Rs.7000/- 21538
3rd Prize Rs.3500/-
18337 28884 40986 41509 48028
53816 58903 97304 97482 97589
4th Prize Rs.200/-
0384 1906 2948 4123 4394
4529 5135 6415 7743 8406
5th Prize Rs.100/-
0001 0075 0184 0621 4593
6572 7247 9232 9400 9412
6th Prize Rs.50/-
0023 1246 3005 5054 6721 7892
0030 1393 3019 5087 6853 8187
0099 1428 3351 5196 6868 8233
0119 1553 3465 5235 6948 8344
0308 1580 3593 5265 7033 8654
0343 1732 3810 5374 7036 8657
0424 1874 4102 5404 7145 9060
0426 1891 4167 5474 7153 9139
0492 1987 4193 5625 7204 9178
0656 1990 4246 5665 7219 9319
0817 2047 4282 5674 7315 9364
0845 2122 4295 6012 7328 9365
1118 2524 4454 6053 7379 9792
1139 2578 4551 6066 7396 9793
1188 2786 4627 6156 7739 9811
1201 2920 4696 6454 7806
1238 2954 4839 6660 7857

KUMARAN SERIES Dr No:24
1st Prize Rs.100000/- 483338
2nd Prize Rs.7000/- 68320
3rd Prize Rs.3500/-
05630 12088 31262 44625 51009
52936 53806 63446 77143 78910
4th Prize Rs.200/-
1713 3027 3041 4196 4909
5349 6421 7482 8246 8974
5th Prize Rs.100/-
0289 1365 3165 3897 4855
5390 6488 7053 8112 8500
6th Prize Rs.50/-
0091 1499 3562 5343 7777 8891
0156 1539 3777 5412 7783 8922
0211 1673 3802 5994 7914 9067
0283 1910 3949 6129 7978 9083
0381 2115 4121 6584 8044 9139
0458 2460 4149 6605 8073 9149
0576 2586 4197 6686 8135 9290
0605 2644 4254 6690 8300 9430
0702 2739 4616 6760 8482 9537
0798 2818 4706 6955 8496 9623
0877 2836 4828 7095 8506 9722
0906 3028 4910 7244 8528 9785
0939 3035 5047 7417 8585 9851
1100 3121 5092 7504 8706 9949
1271 3160 5213 7664 8836 9972
1283 3348 5265 7675 8841
1471 3443 5275 7762 8842

VISHNU SERIES Dr No:24
1st Prize Rs.100000/- 532179
2nd Prize Rs.7000/- 42122
3rd Prize Rs.3500/-
03320 21346 27678 39727 70199
74343 77807 83297 86518 95974
4th Prize Rs.200/-
0225 0483 0951 1973 4437
5589 5897 6575 7718 8607
5th Prize Rs.100/-
2213 2735 3944 4895 5027
5960 8249 8715 8861 9997
6th Prize Rs.50/-
0101 1937 3621 5571 6635 8453
0367 2097 3841 5719 6697 8470
0600 2304 3861 5735 6981 8659
0629 2329 3927 5822 6996 8701
0662 2331 3939 5824 7055 8896
0745 2452 4014 5856 7056 8955
0988 2750 4436 5887 7061 9018
1316 2842 4499 5913 7114 9127
1360 2874 4613 6053 7123 9371
1375 2879 4775 6136 7533 9466
1398 2917 4868 6184 7642 9533
1434 3039 5140 6201 8062 9566
1513 3151 5288 6243 8113 9868
1572 3254 5348 6255 8163 9926
1768 3316 5352 6270 8215 9946
1794 3580 5485 6344 8284
1800 3594 5548 6362 8434

SWARNALAXMI SERIES Dr No:24
1st Prize Rs.100000/- 468599
2nd Prize Rs.7000/- 81400
3rd Prize Rs.3500/-
13234 24856 35645 46345 57466
68405 68997 79958 81200 92527
4th Prize Rs.200/-
0432 0663 2690 3220 3760
3781 6319 6666 7834 9715
5th Prize Rs.100/-
1168 1300 2114 2187 4447
4602 7542 8453 9884 9976
6th Prize Rs.50/-
0083 1880 3495 5272 6920 8832
0087 1884 3520 5294 6935 8942
0156 1977 3629 5470 7275 9007
0450 2026 3757 5491 7403 9025
0754 2098 3949 5757 7409 9065
0797 2341 4020 5794 7476 9448
0953 2483 4132 5802 7553 9449
1031 2657 4219 5827 7590 9470
1236 2689 4238 5927 7831 9498
1528 2839 4548 5971 7969 9506
1641 2957 4658 5972 7970 9519
1727 3057 4714 6369 8092 9592
1743 3152 4964 6481 8235 9692
1810 3218 5047 6597 8389 9950
1835 3334 5048 6634 8395 9998
1853 3457 5060 6799 8570
1874 3494 5157 6855 8719

LION SERIES Dr No:24
1st Prize Rs.100000/- 523738
2nd Prize Rs.7000/- 91798
3rd Prize Rs.3500/-
12363 23463 34192 34949 45741
56775 67453 78418 78811 89753
4th Prize Rs.200/-
3310 3372 3970 4038 4585
6241 6327 6890 9308 9720
5th Prize Rs.100/-
0151 1062 1526 1773 2398
3651 5808 7964 9038 9637
6th Prize Rs.50/-
0055 1781 3536 5443 6954 8224
0057 1928 3666 5533 7151 8226
0098 2157 3807 5597 7160 8413
0236 2186 3835 5789 7209 8554
0257 2482 3842 5828 7358 8655
0285 2836 4049 5896 7410 8680
0764 2861 4158 5957 7569 9201
1364 2903 4174 6111 7666 9366
1398 3048 4222 6145 7667 9420
1479 3070 4300 6185 7797 9454
1491 3079 4387 6216 7806 9582
1542 3249 4718 6453 7886 9650
1637 3257 4865 6579 7909 9710
1709 3262 4889 6705 8042 9776
1716 3273 5004 6771 8112 9877
1740 3385 5147 6814 8113
1753 3485 5412 6850 8208



ఆదివారం పటేల్ చిత్రపటానికి నివాళిని అర్పిస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

# సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌కు నివాళిని అర్పించిన సిఎం ,డిప్యూటీ సిఎం

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశ సమైక్యత,సంఘటిత,సర్వస్వాతంత్ర ప్రజాస్వామ్య వ్యవస్థకు కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లబాయ్ పటేల్ అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.ఆయన దేశంలో స్వాతంత్ర రాజ్యాలను పాలించేందుకు ప్రయత్నించి శక్తులన్నింటిని అదుపు చేసి,వాటి దేశంలో విలీనం చేసారన్నారు.సర్ధార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ఉండవల్లి నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు.ఆయన జాతి ఎన్నటికి మరువలేనిదన్నారు.రోజు భారత తొలి ఉప ప్రధాని, ఉక్కు మనిషిగా మన్ననలు పొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి వర్ధంతి. ఈ సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పటేల్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్.ఈ సందర్భంగా ఆయన పటేల్ సేవలను కొనియాడారు.

# 'జమిలి' వాయిదా?

>> శీతాకాల సమావేశాలు 20వ తేదీతో ముగుస్తాయి. అంటే వచ్చే శుక్రవారంతో సభ దీర్ఘకాలం పాటు వాయిదాపడనుంది. ఈ క్రమంలో ఈకాలవ్యవధిలోనే బిల్లులు ఆమోదింపచేసుకునేందుకు మోడీ ప్రభుత్వం కీలకంగా వ్యవహరిస్తోంది. అలాంటివేళ ఇలా చివరినిమిషంలో బిల్లు ఆమోదంపై వెనక్కితగ్గడంపై పలు సందేహాలకు తావిస్తోంది. రివైజ్‌చేసిన లోక్‌సభ బిజినెస్ అజెండాలో జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లులులేవు. ఈసమావేశాల్లోనే జమిలి బిల్లులు పార్లమెంటు ముందుకు తీసుకురానున్నట్లు పలువురు కేంద్ర మంత్రులు ఇప్పటికే ప్రకటించారు. అలాంటి వేళ ఈ బిల్లులు ఆమోదింపచేసుకునేందుకు మోడీ ప్రభుత్వం సందిగ్ధంలో పడడంపై సర్వత్రా సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

# సాగునీటి సంఘాలు ఎన్డీయె ఖాతాలోకి

>> కూరుపేట మండల కుడితిపాళెం సాగునీటి సంఘాల ఎన్నికల్లో తెదేపా వైకాపా నాయకులు గొడవ పడ్డారు. వింజమూరు మండలం కిస్తీపురంలో రెండు పార్టీల నాయకులు వాదోపవాదాలకు దిగడంతో పోలీసులు చెదరగొట్టారు. కొండాపురం మండలం ఇస్కదామెర్లలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులతో ఎన్నిక వాయిదా పడింది. సైదాపురం మండలంలోని గిద్దలూరు సాగునీటి సంఘాల ఎన్నిక వాయిదా వేశారు. ఏఎస్ పేట మండలం అబ్బీపురంలో జనసేన నాయకులు పోలింగ్ కేంద్రం వద్ద బైఠాయించి ధర్నా చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలం నవగాం నీటి సంఘం ఎన్నికల్లో వివాదం చోటుచేసుకుంది. పనుకువలస ప్రాదేశిక నియోజకవర్గంలో ఎన్నికల సామాగ్రిని గుర్తు తెలియని వ్యక్తి ఎత్తుకుపోయారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం గణపవరంలో రెండు వర్గాల తోపులాటతో నీటి సంఘం ఎన్నిక వాయిదా పడింది.కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం తాటిపర్తిలోని నీటిసంఘం ఎన్నికల్లో రెండు వర్గాలు గొడవపడటంతో అధికారులు ఎన్నిక నిలిపివేశారు.

# నేడు పోలవరానికి సిఎం చంద్రబాబు

>> సిబ్బందికి తగు సూచనలుచేశారు. హెలిపాడ్ నుంచి ప్రాజెక్ట్ పనుల ప్రాంతాల వరకు సీఎం వెళ్లే అవకాశమున్నచోట్ల వరకు సీఎంకాన్వాయ్ ట్రైల్‌రన్ ను అధికారులు నిర్వహించారు. ప్రాజెక్ట్ ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తును ఏర్పాట్లు చేసినట్లు కలెక్టరు, ఎస్పీలు తెలిపారు. అక్కడే ప్రాజెక్టు పూర్తి చేసేందుకు రూపొందించిన వర్క్ షెడ్యూల్‌ను సీఎం ప్రకటించనున్నారు. పోలవరం ప్రాజెక్ట్, హంద్రీనీవతో పాటు ఇరిగేషన్ ప్రాజెక్టులు, వాటర్ పాలసీలపై ఈనెల 3న సీఎం చంద్రబాబు సమీక్షించారు. పోలవరం ప్రాజెక్ట్ పనులపై షెడ్యూల్ విడుదల చేయాలని నిర్ణయించినట్లు జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ ను సందర్శించి, అక్కడే షెడ్యూల్ విడుదల చేసేలా సన్నాహాలు చేయాలని సీఎం సూచించారని వివరించారు. షెడ్యూల్ ప్రకారం ఒక్క రోజు కూడా తేడా లేకుండా పనులు జరగాలని సీఎం ఆదేశించారని నిమ్మల అన్నారు. ఐదేళ్ల విధ్వంస పాలన నుంచి తిరిగి పోలవరం పనులను పునఃప్రారంభిస్తున్నామని మంత్రి వివరించారు. ఒక్క క్షణం కూడా వృథా కాకుండా పోలవరం పనులు చేపట్టాలని సీఎం సూచించారని మంత్రి తెలిపారు. జనవరిలో డయాఫ్రమ్ వాల్ పనులు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. పోలవరం పునరావాస పనులు కూడా త్వరలోనే చేపడతామని తెలిపారు. ఆర్ అండ్ ఆర్ కాలనీల నిర్మాణం, భూసేకరణ తిరిగి ప్రారంభిస్తామని తెలిపారు. అంతర్రాష్ట్ర సమస్యలను పరిష్కరించి, పోలవరం సకాలంలో పూర్తి చేస్తామని తేల్చిచెప్పారు. గోదావరి జలాలు ఉత్తరాంధ్ర, రాయలసీమకు తీసుకెళ్తామని మంత్రి నిమ్మల వెల్లడించారు. రాయలసీమ సాగు, తాగు నీరు అందించేందుకు హంద్రీనీవ కాలువ సామర్థ్యం పెంచేలా లైనింగ్, వైండనింగ్ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు.



విజయవాడ పుస్తక మహోత్సవ నిర్వహణకు మంచి స్థలం కోసం పవన్ కల్యాణ్‌కు వినతిఇ పత్రం అందిస్తున్న బుక్‌ఫెస్టివల్ నిర్వాహక సంఘ ప్రతినిధులు

# మాతృ భాషపై నవతరంలో ప్రేమాభిమానాలు పెంచాలి

## విజయవాడ పుస్తక మహోత్సవానికి మంచి స్థలం ఇస్తాం: డి.సిఎం పవన్

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** మాతృ భాషపట్ల నవతరంలోనూ, చిన్నారుల్లోనూ ప్రేమాభిమానాలు పెంచడంన కీలక కర్తవ్యం ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల వ్యాఖ్యానించారు. రచయితల గొప్పదనాన్ని తెలియచేసేలా తెలుగు సాహితీ యాత్రలు నిర్వహించే దిశగా ప్రణాళికలు రూపొందించే దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు తెలిపారు. శ్రీశ్రీ, గురజాడ, చలం, గుర్రం జాషువా, విశ్వనాథ సత్యనారాయణ, తిలక్, దేవులపల్లి కృష్ణశాస్త్రి లాంటి గొప్ప కవులు, రచయితల స్వస్థలాలు, అక్కడ వారి జ్ఞాపకాలను కాపాడటం ద్వారా, వారి సాహిత్య సేవలు తెలిపే స్మారక కేంద్రాలు నిర్మాణం ద్వారా ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయవచ్చన్నారు. ఆదివారం రాత్రి తన క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి ప్రవన్ కల్యాణ్ గారిని విజయవాడ బుక్ ఫెస్టివల్ కమిటీ ప్రతినిధులు కలిశారు. 35 సంవత్సరాల నుంచి విజయవాడలో దిగ్విజయంగా పుస్తక మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని చెబుతూ అందుకు సంబంధించిన వివరాలను తెలిపారు. కొద్ది సంవత్సరాలుగా పుస్తక మహోత్సవ నిర్వహణకు అవసరమైన మైదానం కూడా పూర్తి స్థాయిలో అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులుపడుతున్నామని వివరించారు. ఈ సమస్యను పరిష్కరిస్తామని ఉప ముఖ్యమంత్రివర్యులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ గారు మాట్లాడుతూ"ఆధ్యాత్మిక పర్యాటకం, సాహస క్రీడలతో కూడిన పర్యాటకం, చారిత్రక స్థలాల పర్యాటకం ఉన్న విధంగానే సాహితీ పర్యాటకం కూడా రావాలి. తెలుగు భాషకు సేవలందించిన కవులు, రచయితలు స్వస్థలాలు, నివసించిన ప్రదేశాలు, వారి జ్ఞాపకాలు ఉన్న ప్రాంతాలను, ప్రముఖ గ్రంథాలయాలను భాషాభిమానులు, విద్యార్థులు సందర్శించేలా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. వేటపాలెం గ్రంథాలయం, రాజమహేంద్రవరం గౌతమి గ్రంథాలయం, కడప సి.పి.బ్రౌన్ గ్రంథాలయం లాంటి ప్రముఖ గ్రంథాలయాలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నాయి. వీటినీ, కవులు, రచయితల నివాసాలను కలుపుతూ టూరిజం సర్క్యూట్స్ ఏర్పాటు చేయవచ్చు. ఇది తెలుగు భాష అభివృద్ధితోపాటు, పర్యాటక రంగం విస్తరణకు దోహదపడుతుంది. ఈ అంశంపై భాషా – సాంస్కృతిక శాఖ, పర్యాటక శాఖలు సమన్వయంతో ప్రణాళికలు రూపొందించాలి. ఈ దిశగా కూటమి ప్రభుత్వం ఆలోచనలు చేస్తుంది" అన్నారు. ఈ సమావేశంలో విజయవాడ బుక్ ఫెస్టివల్ ప్రతినిధులు టి.మనోహర్ నాయుడు, కె.లక్ష్మయ్య గొల్ల నారాయణ రావు, శ్రీమతి సందీపని పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 16-12-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
పాడ్యమి మ.12.28
ఆరుద్ర రా.1.13
వర్జ్యం : ఉ.10.20-11.51
దు.మ.12.33-1.17, 2) మ.2.46-3.30
శుభసమయం : ఉ.6.30-7.15,
మ.3.30-4.15
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఒకరి ప్రమేయం వలన ఎంతో వివాదాస్పదం అవుతుందనుకున్న పని సానుకూల పడుతుంది.

**వృషభం :** నూతన కార్యక్రమాలను ప్రారంభించడానికి గాను కావలసిన వనరులను సమీకరణ చేసుకుంటారు.

**మిథునం:** సాంకేతిక కారణాల వలన పనులు నిదానంగా సాగుతాయి. ఆలసత్వం ఏర్పడుతుంది.

**కర్కాటకం :** హాని కలిగించే నిజం కన్నా హాయి గొలిపే అపద్ధమే మేలని గ్రహించండి. ధనలాభం.

**సింహం:** గతంలో దూరమైన సన్నిహిత వర్గం తిరిగి మీకు చేరువ అయ్యే సూచనలు గోచరిస్తున్నాయి.

**కన్య :** కొన్ని బాధ్యతల నుండి ఉద్దేశ్య పూర్వకంగానే తప్పుకుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**తుల :** అర్హతలను నిర్దేశించేది ధనమేనని రూఢీ చేసుకుంటారు. వాహనాల విషయంలో జాగ్రత్త అవసరం.

**వృశ్చికం:** ఆహార నియమాలు పాటించడం అన్ని విధాలా శ్రేయస్కరం. శుభవార్తలు వింటారు.

**ధనుస్సు:** మీరు ఎంతగా శ్రమించిన పనులు నిదానంగా సాగుతాయి. బంధువుల కలయిక.

**మకరం:** ఉపయుక్తం లేని ఖర్చులు చోటు చేసుకుంటాయి. మిత్రబృందాలు అండగా నిలుస్తాయి.

**కుంభం:** అచిరకాలంలోనే బంగారు బాటగా భవిష్యత్తు కనబడుతుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

**మీనం :** కఠినమైన నిర్ణయాలను తీసుకుంటారు. వాటిని అమలు పరచడానికి సమయం కోసం వేచి ఉంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## జగన్ జన్మదినం రోజున సేవా కార్యక్రమాలు: పార్టీ శ్రేణులకు వైఎస్సార్సీపీ పిలుపు

**విజయవాడ డిసెంబర్ 15 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 21న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థాయిల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం, ఆ రోజు కార్యక్రమంలో అందరూ మమేకం కావాలని కోరింది. ఎమ్మెల్యేలు, పార్టీ కో–ఆర్డినేటర్లు సమన్వయం చేసుకుని పార్టీ నేతలు, నాయకులు , కార్యకర్తలు, అభిమానులను భాగస్వామ్యం చేస్తూ జగన్ పుట్టినరోజు వేడుకలు అన్ని స్థాయిలో ఘనంగా నిర్వహించాలని నిర్దేశించింది.

## వరికి పంటల బీమా ప్రీమియం చెల్లింపునకు 31 దాకా గడువు

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాత వార్తప్రతినిధి:**రాష్ట్రంలో రైతులను ఏపీ ప్రభుత్వం అప్రమత్తం చేసింది. పంటల బీమా ప్రీమియం చెల్లింపునకు ఈ నెల 15 ఆఖరు తేదీగా ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. వరి పంటకు మాత్రం ఈ అవకాశాన్ని ఈ నెలాఖరు వరకు పెంచింది. బ్యాంకుల్లో రుణం తీసుకున్న రైతులు బ్యాంకుల ద్వారా బీమా ప్రీమియం చెల్లించాలి. రుణం తీసుకోని రైతులు కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా నేరుగా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ రైతులు బీమా ప్రీమియం చెల్లించకపోతే, వారికి ప్రభుత్వ బీమా పథకం వర్తించదు. కనుక రైతులంతా బీమా ప్రీమియం చెల్లించి, తమ పంటలకు బీమా చేసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది. రాష్ట్రంలోని 2024–25 సంవత్సరానికి రబీ సీజన్‌కు పంటల బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. వ్యవసాయ శాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు వ్యవసాయ అధికారులతో సమావేశాలు, వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించారు. పంటల బీమా పథకాన్ని అమలు చేసేందుకు రైతులు ప్రీమియం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించింది. దీంతో అన్ని జిల్లా నుంచి మండలం వరకు వ్యవసాయ అధికారులు రైతులు బీమా చెల్లింపునకు చర్యలు చేపట్టారు. డిసెంబర్ 15న ఆఖరు తేదీగా నిర్ణయించారు. రేపటితో గడువు ముగియనుండడంతో అన్ని జిల్లాల్లో ఏవోలు, రైతు సేవా కేంద్రాల ఇన్‌చార్జ్‌లు రంగంలో దిగి రైతుల చేత బీమా ప్రీమియం కట్టించేందుకు చర్యలు చేపడుతున్నారు. అయితే వరికి మాత్రం ఈ నెల 31 వరకు ప్రీమియం చెల్లింపులు చేసేందుకు గడువు పెంచారు. బీమా ప్రీమియం పంట పంటకు వేర్వేరుగా ఉంటుంది. రైతుల వాటా కింద వరికి ఎకరాకు రూ. 638, శనగకు ఎకరాకు రూ.486, వేరుశనగకు ఎకరాకు రూ.486, జొన్నకు ఎకరాకు రూ.319, పెసలకు ఎకరాకు రూ.273, మినుములకు ఎకరాకు రూ.288, నువ్వులకు ఎకరాకు రూ.182, సన్‌ఫ్లవర్‌కు ఎకరాకు రూ.304 రైతులు చెల్లించాల్సి ఉంటుంది. ఉల్లి, టమాటతో పాటు ఇతర పంటలకు కూడా బీమా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది.

# పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ త్యాగఫలమే భాషా ప్రయుక్త రాష్ట్రాలు



అమరజీవి ఆత్మార్పణ సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న మంత్రి పార్థసారథి

### - సమాచార మంత్రి పార్థసారథి - పటేల్, శ్రీరాములుకు ఘనంగా నివాళులు

**విజయవాడ డిసెంబర్ 15 ప్రభాతవార్త ప్రతినిధి:** సామాజికవాది, మానవతావాది అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మబలిదానమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటు అని రాష్ట్ర గృహ నిర్మాణ, సమచార, పౌర సంబంధాల శాఖామాత్యులు కొలుసు పార్థసారథి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మర్పణ దినోత్సవాన్ని విజయవాడ నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధం వేడుకలను నిర్వహించారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు హజరుకాగా, మంత్రి పార్థసారథి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ కారణంగానే ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి గుర్తింపు వచ్చిందన్నారు. పొట్టి శ్రీరాములు స్వాతంత్ర సమరంలో మహాత్మా గాంధీ అడుగుజాడల్లో చురుకుగా పాల్గొని పలుమార్లు జైలు శిక్ష సైతం అనుభవించారని గుర్తుచేశారు. అలాగే అంటరానితనం రూపుమాపాలని విశేషంగా కృషి చేశారు. ఆయన బలిదానం చేసిన రోజున వర్ధంతి వేడుకలను గ్రామగ్రామాన ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఆయన త్యాగనిరతిని భవిష్యత్ తరాలు సైతం గుర్తించేలా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం అరాచక పాలన చేసిందని విమర్శించారు. దిగజారుడు రాజకీయాలు చేశారని, దీంతో ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. ఆఖరుకు పోలవరం ను సైతం నాశనం చేశారని గుర్తు చేశారు. రైతులు పండించిన పంటలను అమ్ముకోలేని స్థితి గత ప్రభుత్వ పాలనలో ఉందన్నారు. సీఎం చంద్రబాబు హైదరాబాద్ కు మణిమకుటంగా సైబరాబాద్ ను నిర్మించారని, అలాగే మన రాష్ట్రంలో కూడా సైబరాబాద్ నిర్మిస్తారాని, మన ముఖ్యమంత్రి విజన్ ఉన్న నాయకుడని కొనియాడారు. వైసీపీ దిగజారుడు రాజకీయాలు చేస్తోందని రాష్ట్ర సమాచార , పౌర సంబంధాల శాఖ మంత్రి పార్థసారథి ధ్వజమెత్తారు. స్వార్ధ పరమైన వ్యక్తులు అధికారపీఠం ఎక్కితే ఏం నష్టం జరుగుతుందో గత ఐదేళ్లలో జరిగిందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మించకుండా నాశనం చేశారని, గత ప్రభుత్వ పాలన వల్ల భూముల ధరలు పడిపోయాయని మండిపడ్డారు. మరో సైబరాబాద్ నిర్మాణం ఏపీలో సీఎం చంద్రబాబు విజన్ వల్ల ఏర్పాటు అవుతుందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. విజయవాడలోని టీడీపీ ఆఫీసులో శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పార్థసారథి వచ్చే ఏడాది నుంచి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణ దినంగా నిర్వహిస్తాం అని తెలిపారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమంలో మంత్రిపార్థసారథి మాట్లాడుతూ వైసీపీ దిగజారుడు రాజకీయాలు చేస్తోంది. స్వార్థ పరమైన వ్యక్తులు అధికారపీఠం ఎక్కితే ఏం నష్టం జరుగుతుందో గత ఐదేళ్లలో చూశాం. పోలవరం నిర్మించకుండా నాశనం చేశారు. గత ప్రభుత్వ పాలన వల్ల భూముల ధరలు పడిపోయాయి. రైతుల ధాన్యంకిడబ్బులు ఇవ్వకపోతే మేమే అధికారంలోకి వచ్చాక డబ్బులు చెల్లించాం. మరో సైబరాబాద్ నిర్మాణం ఏపీలో చంద్రబాబు విజన్ వల్ల ఏర్పాటవుతుంది. వచ్చే ఏడాది నుంచి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణ దినంగా నిర్వహిస్తాం అని అన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) మాట్లాడుతూ ఆంధ్రులు ఆరంభశూరులన్న చోటే అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సాధించి మనకు విముక్తి కల్పించారన్నారు. మనకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడక ముందు మదరాసీలని పిలిచేవారని, ఆ రాష్ట్రం వాళ్లు మనల్ని హీనంగా చేసేవారని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి పరిస్థితుల్లో పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగానికి సైతం సిద్ధపడటమే కాకుండా ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు మన జాతిపిత మహాత్మగాంధీ చేత నువ్వు గట్టివాడివయ్యా అని కితాబు పొందారన్నారు. ఆయన ప్రాణత్యాగ ఫలమే దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూమత మయిందన్నారు. అనంతరం పొట్టి శ్రీరాములు కుటుంబ సభ్యులను శాలువాలు, మెమోంటాలతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అతిథుల చేతుల మీదుగా ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు ఏవీని ప్రదర్శించారు. కార్యక్రమంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పి. నారాయణ, ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావ్, శ్రీరాం రాజగోపాల్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు పెళ్లి శుభలేఖ అందించిన పివి సింధు



**విజయవాడ, డిసెంబరు15, ప్రభాత వార్తప్రతినిధి:** ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి,ఒలింపిక్స్ పతక విజేత పి.వి.సింధు త్వరలో వైవాహిక జీవితంలో అడుగుపెడుతున్నారు.తన పెళ్ళి శుభలేఖను పీవీ సింధు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు స్వయంగా అందించారు. ఆదివారం సాయంత్రం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి వివాహ ఆహ్వాన పత్రిక అందించారు. సింధు ఆమె తండ్రి ఒకప్పటి జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు పి.వి. రమణతో కలిసి ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి వచ్చారు.ఆమె శుభలేఖ అందించిన పవన్ వివాహ శుభాకాంక్షలు తెలిపారు.అతి చిన్న వయస్సు నుంచి బ్యాడ్మింటన్ కేరియర్‌ను ప్రారంభించి,దేశ ఖ్యాతి విఖ్యాత పివి సింధు తెలుగువారందరికి గర్వకారణమన్నారు.ఆమె వివాహనికిగాని,రిస్ప్షన్‌గాని వస్తానని పవన్‌కు చెప్పారు.వివాహం తరువాత కుడా సింధు తన కేరియర్‌ను కొనసాగించి రాష్ట్రానికి దేశానికి వివిధ టోర్నమెంట్‌లో పతకాలు తెవాలని ఆకాంక్షించారు.సింధు మరి కొద్ది సేపట్లో సీఎం చంద్రబాబును కలిసే అవకాశం ఉంది.

## బిఆర్ఎస్ పోరాటఫలితమే ప్రభుత్వ గురుకులాల బాట

### - తిరుమలలో తెలంగాణ మాజీ మంత్రి సత్యవతిరాథోడ్

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్రంలో గురుకులాల్లో అధ్వాన్న పరిస్థితులు ,విద్యార్థుల ఇబ్బందులపై బిఆర్ఎస్ పోరాట ఫలితంగానే కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాల బాట పట్టిందని బిఆర్ఎస్ మాజీమంత్రి, ఎంఎల్‌సి సత్యవతిరాథోడ్ అన్నారు. తెలంగాణాలో గత ప్రభుత్వంలో ,ముఖ్యమంత్రిగా కెసిఆర్ చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తోందని, ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలు చూస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీని మళ్ళీ అదికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రజలు వేచిచూస్తున్నారని, రానున్న రోజుల్లో ప్రజల పక్షాన పోరాటం చేస్తామని ఆమె చెప్పారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు ఆయురారోగ్యాలతో, సంపూర్ణ ఆయుష్షు కలిగించాలని శ్రీవారిని వేడుకున్నట్లు తెలిపారు. రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరినట్లు చెప్పారు. టిటిడి ఆలయ అధికారులు మంచి దర్శనం చేయించారని సంతోషం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం ఆమె కుటుంబసభ్యులతో కలసి తిరుమలేశుని ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. రానున్న నూతన ఆంగ్ల సంవత్సరంలో తెలుగుప్రజలకు అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు.

# వైఎస్సార్సీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి



**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పార్టీ నేతలుఆయన ఆశయాలు కొనసాగిస్తాం, ఆయన ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకుసాగుతామని నినాదాలు చేసారు. ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డిఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి భారతదేశ చరిత్రలో అందరూ గర్వంగా, గౌరవంగా చెప్పుకునే నాయకత్వ లక్షణాలు కల్గిన వ్యక్తిగా, ఈ దేశానికి స్వాతంత్రం కావాలని, నాడు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని, దేశ స్వాతంత్ర్యాన్ని సంపాదించడంలో ప్రధాన పాత్ర పోషించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. తెలుగు మాట్లాడేవారంతా ఒక ప్రాంతంలో, ఒక రాష్ట్రంలో ఉండాలని నిస్వార్థంగా తెలుగు రాష్ట్రం ఏర్పాటు కావాలని ముందుకుసాగి, ఆమరణ నిరాహర దీక్ష చేసిన గొప్ప మహానుభావుడు. ఆంధ్రులు ఆరంభశూరులు కారని నిరూపించిన వారు ఆయన, ప్రొట్టి శ్రీరాములు త్యాగఫలమే నేడు మనం అనుభవిస్తున్నాంనిస్వార్థంగా తెలుగు జాతి కోసం ఆ మహానుభావుడు మరణించారు. సమాజంలో ఆయన ఆశయాలు ముందుకు తీసుకువెళ్ళే ప్రక్రియలో భాగంగా మా నాయకుడు జగన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుకుసాగుతాయి, పొట్టిశ్రీరాములు గారికి మేం ఘనమైన నివాళులర్పిస్తున్నాం.

ఒక మహానాయకుడిగా శ్రీ పొట్టి శ్రీరాములు గారి ఆశయాలను కొనసాగిస్తూ మేం ముందుకు సాగుతామని లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అంకంరెడ్డి నారాయణమూర్తి, వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షుడు రవిచంద్ర, వాణిజ్య విభాగం అధ్యక్షుడు చల్లా బ్రహ్మేశ్వరరావు పలువురు నాయకులు పాల్గొన్నారు. మాజీ సీఎం జగన్" ఎక్స్ " వేదిక అమర జీవికి నివాళిని అర్పించారు.

## నవ్యాంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దుతాం

### - మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** భాషా ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు, ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి అసువులు బాసిన మహనీయులు పొట్టి శ్రీరాములు త్యాగాలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం తన ప్రాణాన్ని తృణ ప్రాయంగా అర్పించిన పొట్టి శ్రీరాములు త్యాగం, స్ఫూర్తిని భావితరాలకు తెలియజేసేందుకు ఆయన వర్ధంతిని ఆత్మార్పణ దినోత్సవంగా కూటమి ప్రభుత్వం నిర్ణయించి జరపడం హర్షణీయం అన్నారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములును త్యాగాలను మననం చేసుకున్న మంత్రి దుర్గేష్ ఘన నివాళి అర్పించారు.. డిసెంబర్ 15వ తేదీని ఆయన గౌరవార్థం ఆత్మార్పణ దినంగా నిర్వహించడం వల్ల ఆయన కృషి, త్యాగం భవిష్యత్ తరాలకు తెలియడమేగాక స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందన్నారు. రాష్ట్రం కోసం, దేశం కోసం, ప్రత్యేకించి తెలుగు జాతి కోసం ఆలోచించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని మంత్రి వివరించారు.. అంతేగాక భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడ య్యారన్నారు. మహాత్మా గాంధీ బోధించిన అహింస, ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేసారన్నారు.

# ఎయిమ్స్‌లో మెషీన్‌ను ఉపయోగించి శరీర నిర్మాణ శాస్త్ర విభాగంలో శిక్షణ

**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఎయిమ్స్ పరిధిలో డియోడయాగ్నోసిస్, అనాటమీ విభాగాలు సంయుక్తంగా రెండు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ శిబిరం ముగిసింది ఇమేజ్‌గైడెడ్ మస్క్యులోస్కెలెటల్ ఇంటర్వెన్షన్‌లపై కాడెరిక్ వర్క్‌షాప్‌ను నిర్వ హించారు. ఇండియన్ రేడియోలాజికల్, ఇమేజింగ్ అసోసియేషన్ ది మస్క్యులో స్కెలెటల్ సొసైటీ ఆఫ్ ఇండియా సంరక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఎయిమ్స్ వైద్యవర్గాలు వివరించారు.. రెండు రోజుల కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా 80 మంది ప్రతినిధులు పాల్గొన్నారు అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన 10 మంది అధ్యాపకులు పాల్గొన్నారు, వీరు అత్యాధునిక ఎంఎస్‌కే జోక్యాలపై శిక్షణ ఇచ్చారు. ఈ జోక్యాలు వివిధ మస్క్యులోస్కెలెటల్ పాథాలజీల చికిత్సకు కీలకం మరియు పెద్ద శస్త్రచికిత్సలకు చాలా తక్కువ చొరబాటు పద్ధతిలో ప్రత్యామ్నాయాలను అందిస్తాయి. 20 హై-రిజల్యూషన్ అల్ట్రా సౌండ్ మెషీన్‌ను ఉపయోగించి శరీర నిర్మాణ శాస్త్ర విభాగం సహాయంతో ఎనిమిది శవాలపై వర్క్‌షాప్ నిర్వహించబడింది. ఇటువంటి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు చాలా అరుదు మరియు రోగి ఫలితాలను మెరుగుపరచడానికి యువ రేడియాలజిస్ట్‌లను నైపుణ్యంతో సన్నద్ధం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. వర్క్‌షాప్ సమయంలో ప్రదర్శించ బడిన ఇమేజ్‌గైడెడ్ జోక్యాలు తరచుగా వీశిదీ ప్రాతిపదికన, తక్కువ నొప్పితో మరియు తక్కువ ఖర్చుతో నిర్వహించబడతాయి, తద్వారా రోగులకు గణనీయంగా ప్రయోజనం చేకూరుతుంది.



శిక్షణలో పాల్గొన్న ఆయా విభాగాల వైద్యా విద్య బోధకులు

# తిరుమల సమాచారం

## కొండలరాయునికి వేడుకగా కార్తీకదీపం



**తిరుమల,డిసెంబర్ 15 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసం చివరి ఆదివారం పౌర్ణమి ఘడియల్లో కలియుగవైకుంఠవానుడు ఆలయంలో,కొండపై నేతితో దీపోత్సవాలు వెలిగించారు. ప్రతి ఏటా కార్తీకదీపాలను శ్రీవారి ఆలయంలో ఆగమోక్తంగా పౌర్ణమి,కృత్తికా నక్షత్రాన వేడుకగా నిర్వహిస్తారు. ఆదివారం సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత ఆలయంలో నేతిదీపాల వత్తులతో ఆలయ అర్చకులు,అధికారులు శాస్త్రోక్తంగా ఛత్రచామర ,మంగళవాయిద్యాల నడుమ ఈ నేతిదీపాలు వెలిగించి గోవింద గోవింద నామస్మరణ చేశారు. తొలిసారిగా బంగారువాకిలిలోని సన్నిధి నుండి లోపల కులశేఖరపడి, రాములవారిమేడ, ద్వారపాలకులు, బంగారువాకిలి, వెండివాకిలి, యోగనరసింహస్వామి ఆలయం, వరదరాజస్వామి సన్నిధి, ధ్వజస్తంభం, మహద్వారం, రంగనాయకుల మండపం, అఖిలాండం, బేడి ఆంజనేయస్వామి ఆలయం, పుష్కరిణి పరిసరాల్లో నేతి దీపాలు వెలిగించారు. లోకం సుభిక్షంగా ఉండాలని, ప్రజలకు అంతా శుభాలు కలగాలని వేడుకున్నారు. గరుడసేవ కూడా రద్దుచేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం దంపతులు, ఆలయడిప్యూటీ ఇఒ లోకనాథం దంపతులు, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, విఎస్‌ఒలు ఎస్టీవి రామ్‌కుమార్, సురేంద్ర పాల్గొన్నారు.

## జై శ్రీరామ్ నినాదంతో ప్రతిధ్వనించిన తిరుమల



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాత వార్తప్రతినిధి:** కార్తీకమాసం చివరి ఆదివారం ఉదయం ఏడుకొండలపై జైశ్రీరామ్ నినాదం మారుమ్రోగింది. చివరి ఆదివారం ఉదయం వేంకటేశ్వరస్వామి ఆలయానికి ఎదురుగా ఉన్న బేడి ఆంజనేయస్వామికి శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ప్రత్యేక అభిషేకంలో పాలు,పెరుగు,తేనె, చందనం, కొబ్బరిజలం,పసుపుతో బేడి ఆంజనేయస్వామిని వేదమంత్రోచ్ఛరణలతో స్తుతిస్తూ అభిషేకించారు. ఆలయ పేష్కార్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి వడపప్పు ప్రసాదం నివేదించి భక్తులకు పంపిణీ చేశారు.

## కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోంది :మంత్రి సవిత



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో అభివృద్ధికి అడుగులు వేస్తోందని, ప్రజల ఆకాంక్ష మేరకు పాలనసాగుతుందని రాష్ట్ర మంత్రి సవితతెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు ఆమె చెప్పారు. ఆదివారం ఉదయం అనుచరులతో కలసి ఆమె ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న ఆశీస్సులతో అంతా శుభాలు కలగాలి



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని ఒరిస్సా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చక్రధర్ సరంగ్ సింగ్ ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దేవుళ్ల దర్శనంతో ప్రత్యేక అనుభూతి :ఎమ్మెల్యే దగ్గుపాటి



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** అయ్యప్పస్వామి, శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ప్రత్యేక అనుభూతినిచ్చిందని, దేవుళ్ళ కరుణాకటాక్షాలతో అనంతపురం నియోజకవర్గ ప్రజలు ఆనందంతో ఉండాలని వేడు కున్నామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వేంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. తన అను చరులతో కలసి ఆదివారం శ్రీవారిని విఐపి బ్రేక్‌లో దర్శించుకున్నారు. ఆలయ అధి కారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆశీస్సులు అందుకున్నా : సినీనిర్మాత అశ్వనీదత్



**తిరుమల,డిసెంబర్ 15 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నానని, స్వామివారి దర్శనం బాగా జరిగిందని సినీనిర్మాత అశ్వనీదత్ తెలిపారు. ఆదివారం ఉదయం ఆయన ఆలయంలోనికి చేరుకుని విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పెళ్లికి వెళుతున్న ట్రాక్టర్ బోల్తా ఒకరు మృతి

**అల్లూరు (నెల్లూరు), డిసెంబర్ 15, ప్రభాతవార్త :** అల్లూరు మండల పరిధిలోని వుడ్ హౌస్ పేట తెల్లగుంట మార్గమధ్యలో శనివారం అర్ధరాత్రి కొండ బిట్రగుంటకు పెళ్లి బృందంతో వెళుతున్న ట్రాక్టర్ బోల్తా పడింది ప్రమాదంలో ఇసుకపల్లి దళితవాడకు చెందిన నూనె దామాక్షమ్మ 40 ట్రాక్టర్ చక్రాల కింద పడి మృతి చెందగా ముగ్గురికి స్వల్ప గాయాలు ట్రాక్టర్లో సుమారు 20 మంది అదే గ్రామానికి చెందినవారు సంఘటన స్థలానికి అల్లూరుఎస్సై కిషోర్ బాబు పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్ట్ మాస్టరం నిమిత్తం కావలి ఏరియా ఆసుపత్రికి తరలిచ్చినారు.

వార్త

మితిమీరిన ఆశలకు పోయేవారే ఎక్కువగా మోసాలకు గురి అవుతుంటారు.

-అరిస్టాటిల్

# సంతానోత్పత్తికి అగచాట్లు!

అభివృద్ధి చెందిన దేశాల్లో సంతానోత్పత్తి క్షీణత ఆదేశాలను కలవరపెడుతోంది. ఆధునికయుగంలో యువతముందు జీవితంలో స్థిరపడినతర్వాతనే పెళ్లి ఆపై పిల్లలు అన్న భావనకు రావడంతో దేశాల్లో వృద్ధుల జనాభా పెరుగుతోంది. ఫలితంగాఆర్థికాభివృద్ధిపరంగా కూడా ఎక్కువ వనరులు పెంచుకోలేని పరిస్థితులు ఏర్పడటం వృద్ధుల సంక్షేమానికి మరింతగా కార్యాచరణలు అమలుచేయాల్సి వస్తోంది. అందుకోసమే ఇప్పుడు అభివృద్ధి చెందిన దేశాలు పెళ్లి, కుటుంబం, పిల్లలు వంటి బంధాలకు దూరం కావద్దని హెచ్చరిస్తున్నాయి. అంతేకాకుండా పిల్లల్ని కనేందుకు ప్రోత్సాహకాలను కూడా ప్రకటిస్తున్నాయి. అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో ఉన్న జపాన్, దక్షిణకొరియా, చైనా వంటి దేశాలు ఇప్పుడు సంతానోత్పత్తి సమస్యలతో సతమతం అవుతున్నాయి. ఈ దేశాల్లోని ప్రజలు పనిలోపడి పెళ్లిళ్లు చేసుకోవడం, పిల్లల్ని కనడంపై పెద్దగా ఆసక్తిని చూపించడం లేదు. దీనివల్ల ఇటీవలికాలంలో ఈదేశాల్లో జననాలరేటు మరీ తక్కువగా నమోదవుతోంది. జపాన్‌లో సంతానోత్పత్తిరేటు చాలా ఏళ్ల తర్వాత రికార్డు స్థాయిలో తగ్గిపోయింది. ఈక్రమంలోనే వృత్తిపరమైన ఒత్తిడి, వైకల్యం లేదా పని కారణంగా ప్రాణాలు కోల్పోవడం వంటివి ఎక్కువ జరుగుతున్నట్లు జపాన్ పాలకులు గుర్తించారు. వీటిని అరికట్టేందుకు ముందు జనాభావృద్ధికి ప్రాధాన్యతనిస్తోంది జపాన్‌లోని ప్రస్తుత ప్రభుత్వం. అంతేకాకుండా పిల్లల్ని కనేందుకు వీలుగా కుటుంబంతో ఎక్కువ గడిపేందుకుగాను వారానికి నాలుగురోజులే పని విధానాన్నికూడా అమలు చేయాలన్న నిర్ణయానికి వచ్చింది. ముందు ప్రయోగాత్మకంగా ఈవిధానం రాజధాని నగరం టోక్యోలో అమలు చేసి తర్వాత దేశవ్యాప్తం చేయాలన్నది జపాన్‌లోని ప్రభుత్వ నిర్ణయం. ప్రస్తుతం దేశంలో సంతానోత్పత్తిరేటు 1.2కి తగ్గడం గతఏడాది ఆదేశంలో 7.27 లక్షలమంది పిల్లలు మాత్రమే జన్మించడం వంటివి ఆందోళన కలిగిస్తోంది. జనాభాలో స్థిరత్వం ఉండాలంటే సంతాత్పోత్తి రేటు 2.1గా ఉండాలని ఆదేశ సంక్షేమశాఖ, అర్థగణాంక శాఖలు సూచనలు చేసాయి. 2008లో ఆ దేశం జనాభా 12.8 కోట్లుగా ఉంది. రానురాను యువతలలో వస్తున్న మార్పుల కారణంగా 2060 నాటికి 8.67కోట్లకు పడిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. జపాన్‌లో ప్రజల పని సంస్కృతి, జీవన వ్యయం వంటి ఆందోళనలతో యువదంపతులు ముందు స్థిరత్వాన్నే కోరుకుంటున్నారు. అందువల్లనే సంతానోత్పత్తిరేటు పడిపోతోంది. అదేవిధంగా ఆసియాలోనే అతిపెద్ద దేశంగా ఉన్న చైనాలో కూడా ఇదే పరిస్థితి. ఒకప్పుడు జనాభా నియంత్రణను కట్టుదిట్టంగా అమలుచేసిన చైనా ప్రభుత్వం ఇప్పుడు పిల్లల్ని కనాలని కూడా ప్రోత్సాహకాలు ఇస్తోంది. తమ ఉద్యోగ విధుల్లో మునిగిపోయి సంపాదనే ధ్యేయంగా నడుస్తున్న యువ జంటలను కలిపేందుకు ఈ ఆసియా దేశాలు ఎన్నో ప్రోత్సాహకాలు ప్రకటించాయి. జపాన్‌లో అయితే మూడు రోజులు కచ్చితంగా కుటుంబంతో గడిపేందుకు వీలుగా పనివిధానం అమలుకు తెస్తోంది. యువతకు పెళ్లిళ్లు చేయడానికి వారి కుటుంబాలను ఏర్పరిచేందుకు కూడా జపాన్ సర్కారు ప్రత్యేకశాఖను ఏర్పాటుచేసే చర్యలు చేపట్టింది. చైనాలో కూడా జిన్‌పింగ్ ప్రభుత్వం ఇదేవిధానం అనుసరిస్తోంది. అయినా కూడా ఆదేశంలో యువత పెళ్లిళ్ల వైపు అంతగా ఆసక్తి చూపించడం లేదు. ముందు జీవితంలో స్థిరపడాలని, ఆ తర్వాతనే పెళ్లి, దాంపత్యం అంటూ విముఖత వ్యక్తం చేస్తున్నారు. ఇదే కొనసాగితే దేశంలో వృద్ధుల జనాభా పెరిగిపోయి యువ జనాభా క్షీణిస్తుందని, సంతానోత్పత్తిరేటు మరింతదిగజారడం అనేదిఆదేశాలకుమంచిది కాదని ఆరోగ్య, ఆర్థికరంగ నిపుణులు అంచనాలు వేస్తున్నారు. మానవవనరులు పుష్కలంగా ఉంటేనే దేశం సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేసినట్లవుతుంది. ఇప్పుడు ఇదేబాటలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌కూడా కొనసాగుతున్నారు. పిల్లల్ని ఎక్కువకనాలని ఇటీవల పదేపదే పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఆదేశంలో ఇప్పుడు జననాల రేటు ప్రతి మహిళకు 1.5మాత్రమే ఉంది. పెద్దకుటుంబాలకు పన్నురాయితీలను కూడా ప్రకటించి వారిని సంతానోత్పత్తి వైపు నడిపించే దిశగా పుతిన్ అడుగులు వేసారు. ఈదేశా ల్లోనే కాదు అనేక తూర్పు ఐరోపాదేశాల్లో కూడా ఇదేసమస్య ఎదురవుతోంది. గతవారంలో అయితే హంగేరీ ప్రధానమంత్రి విక్టర్ ఓర్బాన్ ఉచిత కృత్రిమగర్భదారణ చికిత్సలు, తల్లులకు ఆదాయపు పన్ను రాయితీలు ఇవ్వా లని నిర్ణయించారు. ముగ్గురుకంటే ఎక్కువ మంది పిల్లలున్న తల్లులకు ఆదాయపు పన్నులోపూర్తి రాయితీని కూడా ప్రకటించారు. అదే రష్యాలో అయితే నలుగురి కంటే ఎక్కువ మంది ఉన్న తల్లులకు పన్ను మినహాయింపు ఉంటుంది. పెళ్లిళ్లు చేసుకుంటే ఆరోజు రాత్రి హోటల్ బిల్లు ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఇంటిపట్టునే ఉంటే తల్లులకు ప్రత్యేక నగదు ప్రోత్సాహకాలు ప్రకటించింది. అంతేకాదు ఇప్పుడు ఏకంగా సంతానోత్పత్తిని పెంచేందుకుగాను ఏకంగా ప్రత్యేక మంత్రిత్వశాఖనే ఏర్పాటుచేసింది. అధ్యక్షుడు పుతిన్ కొత్తగా శృంగార మంత్రిత్వశాఖను కూడా ఏర్పాటుచేసారు. ప్రస్తుతం ఐరోపాలో ప్రతి మహిళకు సగటున 1.59 మంది మాత్రమే ఉన్నారు. స్పెయిన్, ఇటలీ, గ్రీస్, మాల్టా వంటి దేశాల్లో కూడా ఇదేపరిస్థితి ఉంది. అభివృద్ధి చెందిన దేశాలు ఇప్పుడు తమ దేశ అభివృద్ధిలో యువశక్తి కీలకం కావాలన్న లక్ష్యంతోనే సంతానంపై ఉన్న ఆంక్షలను సడలిస్తున్నాయి. ఇదే విధంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు కూడా ఇదే బాటలో నడిస్తే ఉత్పాదకతను పెంచడంతోపాటు కార్మికశక్తికి ఢోకా ఉండదని కచ్చితంగా చెప్పగలం.

ఒక వ్యక్తి గుణగణాలు పరీక్షించి చూడాలంటే అతనికి అధికారం ఇచ్చి చూడాలి.



అబ్రహాంలింకన్

ప్రతి ఒక్కరికీ తనని గురించి బహుకొద్దిగా మాత్రమే తెలుస్తుంది. మనిషికి తనని తాను తెలుసుకోవడం చాలా కష్టమైన పని.



సిసిరో

## ప్రజావాక్కు



### పథకాల గడువు పెంపు

ఆహారభద్రతలోభాగంగా దేశవ్యాప్తంగాఉచితంగాబియ్యం, ఆహార ధాన్యాలు అందించేందుకు ఉద్దేశించిన ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన (పిఎంజికెఎవై)తో పాటు సంబంధిత పథకాలను కేంద్రం 2028 డిసెంబర్ వరకు పొడిగించింది. పథకం కాగితాలపై చూస్తే ఎంతో ఘనంగా వున్నా ఆచరణలో ఎంతవరకు సాధ్యం అవుతుందన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. క్షేత్రస్థాయిలో పరిస్థితులపై ఇటీవల వెలువడిన పలు అధ్యయనాలు పరిశీలిస్తే దేశంలోని రేషన్ కార్డులేని పేదలు దాదాపు 8 కోట్లమంది ఉన్నారు. గత కొన్నేళ్లుగా వీరికి రేషన్ కార్డులు లేక ప్రజాపంపిణీ వ్యవస్థ కింద ఎలాంటి ఆహార ధాన్యాలు సరఫరా కావడం లేదు అని తెలుస్తోంది.

-సి.హెచ్. ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

### స్మార్ట్ ఫోన్...స్లో పాయిజన్

ఇప్పుడుఎక్కడ చూసినా, ఆడామగ తేడాఏమీలేదు, అంతటా స్మార్ట్ ఫోన్ల రాజ్యమే. పిల్లలకు చదువు చెప్పే తీరిక లేదు, ఇంటి యజమానికి గ్లాసు మంచినీళ్లు ఇచ్చే దిక్కు లేదు. కాస్త మంచీ చెడూ చెప్పే పెద్దలదీ ఇంచు మించు ఇదే తీరు. కుటుంబ బంధాలకు దూరమై అంతలాస్మార్ట్ ఫోన్ల మాయాజాలంలో బందీ అవుతున్నారు. స్మార్ట్‌ఫోన్ మనిషి ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. స్లో పాయిజన్‌గా మారిపోయింది అన్నవిషయం తెలుసుకోలేక పోతున్నారు. ఆరోగ్యంతో పాటు మానవ సంబంధాలను దెబ్బతీస్తుంది. గంటల తరబడి అత్యధికులు స్మార్ట్‌ఫోన్లకి బానిసలవుతున్నారు. అతి వినియోగం అనర్థానికి దారి తీస్తుంది అన్న విషయాన్ని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఎప్పుడో నిర్ధారించింది.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### ఉచితాలు ఎందుకు?

ఉచితాలు ఎందుకు ఉపాధి కల్పన చేయాలని సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని ప్రభుత్వాలు పరిగణలోకి తీసుకోవాలి. ఉచితాలు కొంతవరకు అవసరమే. కానీ అర్హత లేని వారెందరో వీటిని పొందుతున్నారు. ఓట్లకోసమే వీటిని పోటా పోటీగా ఎలక్షన్లకాలంలో పెంచుకుంటూపోతున్నారు. ముందుచూపు గల రాజకీయ నాయకులు ఆర్థిక శాస్త్రవేత్తలు వీటిని వ్యతిరేకిస్తూనే ఉన్నారు. అంత తేలిక కాదు. వనరులను సృష్టించి సంపద పెంచుకోవడం.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### అధికారులే బాధ్యత వహించాలి!

రాష్ట్రం నుంచి రేషన్‌బియ్యం అక్రమ ఎగుమతులు, గోదాముల్లో నిల్వ ఉంచిన బియ్యం మాయం వెనుక రాష్ట్ర పౌర సరఫరా అధికారుల హస్తం ఉన్నట్లు పత్రికల్లో వస్తున్న వరస వార్తా కథనాలు ధృవ పరుస్తున్నాయి. కొత్త ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు దాటినా అక్రమాలకు కళ్లెం పడలేదంటే పౌర సరఫరాలు, రెవెన్యూ, పోలీసుశాఖల మధ్యపూర్తి సమన్వయంతో దోపిడీ కొనసాగుతున్నట్లు సామాన్యులకు సైతం అవగతమవుతుంది. ప్రభుత్వం ఇప్పటికైనా మరింత దృష్టి సారించి బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. అధికారుల సహకారం, సహాయం లేకుండా ఏరాజకీయ నాయకుడు, వ్యాపారి దోపిడీ కొనసాగించలేడు. రాష్ట్రంలో ఈ దుస్థితికి అధికారులదే పూర్తి బాధ్యత. ప్రభుత్వం వీరి పట్ల కఠినంగా వ్యవహరించాలి. లేకుంటే సుపరిపాలన అసాధ్యం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### రోజు విడిచి రోజు పరీక్షలతో మేలు

ఎపిలో మార్చి 17నుంచి 31వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహించేవిధంగా పరీక్షల టైంటేబుల్ విడుదలచేశారు. పరీక్షలన్నీ రోజు విడిచిరోజు ఉన్నాయి. ఇదివిద్యార్థులకు ఎంతో ఉపయోగకరం. పరీక్షల ఒత్తిడిని తగ్గించుకోవడానికి, స్వేచ్ఛగా పరీక్షలు రాయడానికి ఈ నిర్ణయందోహదపడుతుంది. మంచి మార్కులు సాధించడం, ఉత్తీర్ణతశాతం పెరగడానికి కూడా అవకాశం కలిగింది. పరీక్ష కేంద్రాలు దూరంగా ఉండడం, మధ్యాహ్నం 12:45 వరకు పరీక్ష జరగడం, ఆపై విద్యార్థులు ఇంటికి చేరి భోజనం చేసి కాసేపు నిద్రపోతారు. రాత్రంతా చదివిఉదయాన్నే మరలా పరీక్ష కేంద్రాలకు బయలుదేరాలంటే ఒకింతఒత్తిడికి గురయ్యేవారు. ఈ విద్యా సంవత్సరం ఫార్మేటివ్ పరీక్షలను రోజుకు ఒకటే నిర్వహించారు.

- చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరు జిల్లా

### ఉపాధి హామీలో గోకులం

ఉపాధి హామీలో గోకులం కార్యక్రమం ద్వారా ఉపాధి హామీలో పశువుల కొట్టాలు, గొర్రెల మేకల కొట్టాలు ఇవ్వడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేయడంతో పాటు పశు సంపదను పెంచే ప్రయత్నం చేయడమే అవుతుంది. జీఆర్ రెడ్డి ఆర్థిక తెలంగాణ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ కొంత వరకు సత్ఫలితాలను ఇచ్చిననేపథ్యంలో ఆ కార్యక్రమాన్ని కొనసాగించవలసిఉంది. ఆపథకం కులాల వృత్తులను నిలబెట్టడమే.

-భారత అవినాష్, జనగామ

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# మూడు రాజధానుల పేరుతో వేలకోట్లు వృధా

**అమరావతిలో ఎటువంటి నిర్మాణాలు జరగలేదని, కేవలం గ్రాఫిక్లుమాత్రమే నని ప్రచారంచేసి, వేలకోట్ల రూపాయల విలువైన నిర్మాణాలను పాడుపెట్టారు. పరోక్షంగా వేలకోట్ల రూపాయల నష్టం కలిగించారు. అభివృద్ధి పనులు జరిగే సమయంలో ఎవరైన ప్రభుత్వ అధికారి నిర్లక్ష్యంవహించి ప్రజాధనం దుర్వినియోగం చేస్తే ఆ అధికారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటారు. కేవలం రాజకీయ దుర్బుద్ధి, స్వార్థంతో వేలకోట్ల రూపాయల నష్టానికి కారణమైన రాజకీయనాయకులపై ఎటువంటి చర్యలు తీసుకోరా? ప్రభుత్వ అధికారులకు మరోరూలా?అవినీతి పనులన్ని తెరవెనుక జరుగుతాయి. వాటికి సాక్ష్యంఉండదు. కానీ స్వార్థంవేలకోట్ల రూపాయల ఆస్తులను ధ్వంసంమొత్తం కంటి ముందు జరిగింది. కోట్లరూపాయల విలువైన ప్రజా వేదిక కూల్చడానికి కారణం ఏమిటి? రాజధానిగా అమరావ తికి అసెంబ్లీలో ఆమోదం తెలిపి, ఆ తర్వాత మూడు రాజధానుల పేరుతో వేల కోట్ల ఆస్తులను పాడుపెడితే చర్యలు ఉండవా? అని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు.**



అన్నవరపు బ్రహ్మయ్య

అమరావతిలో అభివృద్ధి పనులకు సంబంధించినసందడి ప్రారంభమైంది. రాజధాని అమరావతి గ్రామాలలో ఎక్కడచూసినా ఉత్సాహం ఉరకలు వేస్తోంది. అన్ని రకాల వృత్తులవారికి పనులు లభిస్తున్నాయి. కార్మికుల కూడళ్లు కిటకిటలాడుతున్నాయి. నిర్మాణ కార్మికులు, రాడ్ బెండింగ్, విద్యుత్, కార్పెంటరీ, పంపులు కార్మికులకు ఉపాధి లభిస్తోంది. అమరావతి పరిధిలో ఒక పండుగ వాతావరణం నెలకొంది. మొత్తం 18 పనులకు సంబంధించి 11,471 కోట్ల, రూపాయల పనులకు సిఆర్‌డిఎ మొదటి విడతగా ఆమోదం తెలిపింది. నిజానికి ఈ పనులను గత ప్రభుత్వం సకాలంలో పూర్తిచేసి ఉన్నట్లయితే 7,431 కోట్ల రూపాయలకే పనులు పూర్తయ్యేవి. గడచిన ఐదేళ్లలో పనులను పూర్తిగా నిర్లక్ష్యవహించడంవల్ల ధరల పెరుగుదల, కాలయాపన నేపథ్యంలో దాదాపు 30 శాతం మేరకు నిధులు అదనంగా ఖర్చుచేయాల్సి వస్తోంది. ఈ పనులకు సంబంధించి జాప్యం, జగన్ నిర్లక్ష్యం ఖరీదు 2,057 వేల 42 లక్షల కోట్ల రూపాయలు అధికారంలోని రాకముందు గజిటెడ్ అధికారుల టైప్1, టైప్2 క్వార్టర్లతో పాటు 4వ తరగతి ఉద్యోగులకు సంబంధించి అపార్టు నిర్మాణం పనులు దాదాపు 80నుంచి 90 శాతం పూర్తయివున్నాయి. కానీ, అయిదు సంవత్సరాల పాటు ఎటువంటి నిర్వహణ లేకపోవడం వల్ల అపార్టుమెంట్లును పాడుపడినట్లు తయారయ్యాయి. ఇంజనీరింగ్ నిపుణులు పరీక్షించిన తర్వాత అపార్టుమెంటులు నిర్మాణ పరంగా బాగానే ఉన్నాయని తెలుపడంతో మిగిలిన పనుల పూర్తిచేయడం నిమిత్తం 594,54 కోట్ల రూపాయలను సిఆర్డిఎ మంజూరు చేసింది. ఇదే సమయంలో చంద్రబాబు హాయాంలో హ్యాపీనెస్ట్ పథకం కింద నిర్మించ తలపెట్టిన ప్లాట్లకు ఆన్లైన్ దరఖాస్తులు కోరినప్పుడు గంట వ్యవధిలో లక్ష్యం పూర్తి అయింది. అటువంటి హ్యాపీనెస్టు జగన్ ప్రభుత్వం వదిలేయడం వల్ల నేటి ప్రభుత్వం దాదాపు 900 కోట్ల రూపాయల మేరకు నష్టం భరించాల్సి వస్తోంది. మళ్లీ రాజధానిలో వేలకోట్ల రూపాయ లతో అభివృద్ధి సందడి ప్రారంభం కావడం సంతోషమే. మరీ అధికారంలో ముసుగులో స్వార్థం, కక్షతో వేలకోట్ల రూపా యల అభివృద్ధిపనులపై నిర్లక్ష్యం వహించిన వారిపైచర్యలు వుండవా?అని ప్రజలు లోలోపల బాధపడుతున్నారు. అవి నీతి, నిర్లక్ష్యం వేరువేరు పదాలైనప్పటికీ ఆ పదాల పర్యా వసానం మాత్రం ఎంతో విలువైన ప్రజాధనాన్ని ప్రజలకు అందకుండా చేయడమే. అవినీతి



ధనంవ్యక్తులకు చేరుతుంది, నిర్లక్ష్యం, కక్షధోరణి వల్ల ఎంతోవిలువైన ప్రజాధనం వృధా అవుతోంది. గత ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి అధికారంలోకి వచ్చి రావడంతోనే కోట్ల రూపాయల విలువైన ప్రజావేదికను కూల్చివేశారు. దాని నిర్మాణానికి ఉపయోగించిన సొమ్ము ప్రజాధనమే, కూల్చడానికి వినియో గించిన సొమ్ము ప్రజాదనమే. పదవికాలం ముగిసే సమ యానికి వ్యక్తిగత కాంక్షతో విశాఖపట్నం రుషికొండపై అమెరికా అధ్యక్షుని వైట్‌హౌస్‌ని మించిన సదుపాయాలతో నిర్మించి ప్యాలెస్ నిర్మాణానికి వినియోగించిన 680కోట్ల రూపాయల ప్రజాధనమే. ఈ రెంటిమధ్య జరిగిన వేలకోట్ల అవినీతి, వేలకోట్ల విలువైన నిర్లక్ష్యం గురించి ఎంతచెప్పినా తక్కువే. తాజాగా వెలుగులోకి వచ్చిన అవినీతి అదానీతో విద్యుత్ ఒప్పందం సందర్భంగా 1750కోట్ల రూపాయల ముడుపుల పుచ్చుకోవడం నూతన ఆంధ్రప్రదేశ్‌కు అమరావతిని రాజధానిగా ఎంపికచేయడం మొదలుకొని, ఆ ప్రాంతంలో చేపట్టిన నిర్మాణాలకు జగన్మోహనరెడ్డి ప్రతిపక్షనాయ కునిగా హోదాలో ప్రత్యక్ష సాక్షిగావున్నారు. కానీ తాను ముఖ్యమంత్రిఅయిన తర్వాత అవేవి తనకు తెలియనట్టుగామూడు రాజధానుల ను ముందుకు తీసుకువచ్చారు. రాజధాని అమరావతిలో పిచ్చిచెట్లు, ముళ్లకంపలతో స్మశానం వుందనిఎద్దేవ చేశారు. అమరావతిలో ఎటువంటి నిర్మాణాలు జరగలేదని, కేవలం గ్రాఫిక్లుమాత్రమేనని ప్రచారంచేసి, వేలకోట్ల రూపాయల విలువైన నిర్మాణాలను పాడుపెట్టారు. పరోక్షంగా వేలకోట్ల రూపాయల నష్టం కలిగించారు. అభివృద్ధి పనులు జరిగే సమయంలోఎవరైన ప్రభుత్వఅధికారి నిర్లక్ష్యంవహించి ప్రజాధనం దుర్వినియో గంచేస్తే ఆ అధికారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటారు. కేవలం రాజకీయ దుర్బుద్ధి, స్వార్థంతో వేలకోట్ల రూపాయల నష్టానికి కారణమైన రాజకీయ నాయకులపై ఎటువంటి చర్యలు తీసుకోరా? ప్రభుత్వ అధికారులకు మరోరూలా?అవినీతి పనులన్ని తెరవెనుక జరుగుతాయి. వాటికి సాక్ష్యంఉండదు. కానీ స్వార్థంవేలకోట్ల రూపాయల ఆస్తులను ధ్వంసంమొత్తం కంటి ముందు జరిగింది. కోట్లరూపాయల విలువైన ప్రజావేదిక కూల్చడానికి కారణం ఏమిటి? రాజధానిగా అమరావతికి అసెంబ్లీలో ఆమోదం తెలిపి, ఆ తర్వాత మూడు రాజధానుల పేరుతో వేల కోట్ల ఆస్తులను పాడుపెడితే చర్యలు ఉండవా? అని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాజధాని అమరావతిలో పిచ్చిచెట్లు, ముళ్లకంపలతో స్మశానంగాఉందని ఎద్దేవచేశారు. అమరావతిలో ఎటువంటి నిర్మాణాలు జరగలేదని, కేవలం గ్రాఫిక్‌లు మాత్రమేనని ప్రచారంచేసి, వేలకోట్ల రూపాయలు విలువైన నిర్మాణాలను పాడుపెట్టారు. వీటన్నింటికి కంటిముందేసాక్ష్యాలున్నాయి. అంతేకాకుండా తాజాగా వెలుగులోకి వచ్చిన విద్యుత్ కుంభకోణంలో అదానీనుంచి 1750కోట్ల ముడుపులు తీసుకున్నట్టు అమెరికాలోని నిఘాసంస్థ అన్ని ఆధారాలను సేక రించింది. కానీ చర్యలు తీసుకోవడానికి ఎందుకు వెనుకా డుతున్నారో ప్రజలకు అర్థం కావడం లేదు. ●

# ఉపాధి కల్పనే అన్ని సమస్యలకు పరిష్కారం

తరిగోపుల నారాయణస్వామి

ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో జనాభా సంక్షోభం నేడు ప్రధానాంశంగా చర్చనీయాంశం అయినది. దీనికి కారణం గతంలో ప్రముఖులు, పాలకులు, తదితర ముఖ్యమైన వ్యక్తులందరూ, జనాభా పెరుగుదల వలన మెరుగైన జీవన విధానం కష్టమవుతుందని, అలాగే వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పించడం, తలసరి ఆదాయం పెంచడం, దేశాభివృద్ధికి అవరోధంగా ఉంటుంది అని చెప్పడమే కాకుండా, జనాభా నియంత్రణ పాటించినవారికి, పాలకులు ప్రోత్సాహకాలు కూడా ఇచ్చారు. దీనివలన ప్రపంచంలోనే అనేక దేశాలలో, జనాభా రేటు బాగా తగ్గినది, సంతాన ఉత్పత్తి రేటు అనేక దేశాలలో 2కన్న తక్కువగా ఉన్నది. దీనివలన యువ జనాభా కంటే, వయోవృద్ధుల జనాభాఅనేక దేశాలలో ఎక్కువగా నమోదు అయినది. ఫలితంగా ఉత్పాదక సామర్థం తగ్గిపోయి, దేశాభివృద్ధికి ప్రతి బంధకం అవుతుంది. నేడు భారతదేశంలో జనాభా పెరుగుదల రేటు 2.1నుంచి 2 తగ్గినది. ఇది రెండు కన్నా మరింత తగ్గితే, జనాభా సంక్షోభం ఏర్పడుతుంది అని, అనేకమంది మేధావులు భావిస్తున్నారు. దక్షిణ భారతదేశంలో జనాభా పెరుగుదల రేటు తక్కువగా నమోదు అయినది. జనాభా పెరుగుదల మీద ప్రజలు దృష్టి సారించాలి అంటే, పాలకులు అనేక మెరుగైన ప్రోత్సాహకాలు కల్పిస్తే తప్ప, పాలకుల చెప్పే జనాభా పెరుగుదల విషయాన్ని, ప్రజలు పాటించే అవకాశం ఉండదు. ప్రజలు పాటించాలంటే, కొన్ని ప్రోత్సా హకాలు పరిశీలించాలి. నేడు విద్యచాలా ఖరీదుగా మారినది. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చదివిం చుట ఒక హోదాగా భావిస్తున్నారు. అందువలన సంపాదన ఎక్కువశాతం, ఈ విద్యకోసం ఖర్చు అవుతున్నది. ఫలితంగా



ఎక్కువ సంతానం మీద దృష్టి ఉండడం లేదు. కనుక పాఠశాల విద్యవరకు ప్రభుత్వ రంగంలోఉండి, ప్రైవేట్‌రంగంలో లేకుండా నిషేధించాలి. ప్రజల ఎక్కువ ఆదాయం, వైద్య ఖర్చులకోసం ఖర్చవుతున్నది. ఈ వైద్య ఖర్చులు భరించలేక ఎక్కువ సంతానంమీద దృష్టి ఉండడం లేదు. కనుక, పాలకులు ప్రభుత్వ వైద్యశాలలను, ప్రవేట్, కార్పొరేట్ దీటుగా, అన్నిరకాల వ్యాధులను, డబ్బు ప్రమేయం లేకుండా, నయం చేయుటకు ప్రభుత్వ ఆధ్వర్యంలోని వైద్యశాలలో సదుపాయాలు కల్పించాలి. అప్పుడు అధిక సంతానం మీద ప్రజలు దృష్టి మళ్లవచ్చు. కుటుంబంలోని పిల్లల వయస్సు 20సంవత్సరాలు వచ్చిన వెంటనే, వారి కుటుంబ యజమానుల మీద ఆధారపడకుండా, స్వతంత్రంగా జీవించే అందులకు ఉపాధి అవకాశాలను ప్రభుత్వం కచ్చితంగా కల్పించాలి. ప్రతి కుటుంబానికి నిర్దిష్టఆదాయం వచ్చేవిధంగా ప్రభుత్వం ప్రోత్సహించాలి. ఆ నిర్దిష్ట ఆదాయం, ఆ కుటుంబం పొందలేకపోతే, ప్రభుత్వమే సమకూర్చాలి. అప్పుడే అధిక సంతానం మీదఆయా కుటుంబాలు ఆసక్తిని కనబరుస్తారు. కుటుంబాలు సంతోషంగా జీవించాలి అంటే నిత్యవసర ధరలు, ఆహార ధాన్యాలు సరసంగా లభించాలి. అంటే వ్యవసాయ రంగం ప్రభుత్వ ఆధ్వర్యంలో నడవాలి. దీనివలన చాలా మందికి వ్యవసాయ రంగంలో ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఆహార ధాన్యాల కొరత ఉండదు. నిత్యవసర ధరలు సరసంగా లభ్యమవుతాయి. మన జనాభాకు అవసరమై, మిగిలిన వాటిని మాత్రమే, ఎగుమతికి అవకాశం కల్పించాలి. అలాంటి పరిస్థితులు ఉన్నప్పుడే, అధిక సంతానంపై కుటుంబాలు మొగ్గు చూపుతాయి. అలాగే ప్రభుత్వ ఆధ్వర్యంలో, అనేక మంది యువతీ ,యువకులకు, నైపుణ్య శిక్షణ ఇచ్చి ,ప్రభుత్వమే ఆయా రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలి .ఉద్యోగ భద్రత కల్పించాలి. ●

# అంతర్యుద్ధాల మారణహోమానికి అంతం లేదా?

డా.కావలి చెన్నయ్య

సిరియాను ఐక్యరాజ్య సమితి "ది బిగ్గెస్ట్ హ్యూమానిటేరియన్ ఎమర్జెన్సీ ఆఫ్ అవర్ ఎరా" (మన యుగంలో అతిపెద్ద మానవతా అత్యవసర పరిస్థితి) అని వర్ణించింది. ఇక్కడ 2011లో జరిగిన అంతర్యుద్ధం పర్యావసరంగా లక్షల మంది మరణించారు, లక్షలమంది శరణార్థులుగా వెళ్లారు. సగం జనాభా అంతర్యుద్ధం వల్ల తమ తమ స్వస్థలాలను వదిలి దేశంలోని వివిధ సురక్షి త ప్రాంతాలకు తరలిపోయింది. ప్రతి ఎనిమిది మందిలో ఒకరు విదేశాలకు వెళ్లిపోయారు. ఘనమైన చరిత్ర గల దేశం నేడు అంతర్యుద్ధాలతో అట్టుడుకుతున్నది. "సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్" నివేదిక ప్రకారం 2011 లో జరిగిన అంతర్యుద్ధంలో దాదాపుగా 94000 మంది మరణించారు. ఇందులో 41000 మందికి పైగా అలవైతీలు మరణించారు. ఒక అనధికార నివేదిక ప్రకారం 2011లో జరిగిన అంతర్ యుద్ధంలోనే ఇంచుమించు 300000మంది మరణించారు. దాదాపు 60లక్షల మంది విలవిల లాడుతూ వలసపోయారు. ఇంత మారణహోమం జరిగి గత అంతర్యుద్ధస్మృతులు కళ్లె దుట కదలాడుతుండగానే మళ్లీ అంతర్ యుద్ధంలోకి జారు కుంటున్న పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పుడు సిరియా మళ్లీ భగ్గున మండింది కారణం, 2100000 జనాభా కలిగి దేశంలో రెండో అతిపెద్ద నగరమైన అలెప్పో ప్రభుత్వ వ్యతిరేక తిరుగుబాటు దారుల వశమైంది. ఇప్పటికే రష్యా ఉక్రెయిన్, పాలస్తీన ఇజ్రాయిల్ సంక్షోభం ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధ మేఘాలు ప్రపంచాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. తాజాగా సిరియా అంతర్యుద్ధం ఎటు దారితీస్తుందో? ప్రపంచశక్తులు చెరువు పక్షం వహిస్తే జరిగే మారణహోమం ఊహకందని నీదే. 2011లో రాజరికానికి/రాజరిక భావాలున్న పాలక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కొన్ని అరబు దేశాలలో అరబ్ వసంతం" పేరిట ప్రజలువీధుల్లో కొచ్చి ప్రజాస్వామ్య పాలన కావాలని నినదించారు. మొదట ఈజిప్టులో అరబ్ వసంతం" ద్వారా ప్రజాస్వామ్యం ఏర్పడడానికి దారితీసింది. ఆ ప్రభావం చేతనే సిరియాలో కూడా బషర్ అల్ అసద్ నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు ప్రారంభించారు. ఈ తిరుగుబాటును ఆసరాగా చేసుకొని అతివాద సున్ని ప్రభావిత అల్‌ఖైదా, ఐసిస్ లాంటితీవ్రవాద సంస్థలు కూడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా యుద్ధం చేశాయి. ఇక్కడ గమనించాల్సిన విషయం సిరియా సున్ని ప్రజాఅధిక సంఖ్యాక దేశం, షియా అల్పసంఖ్యాక వర్గ అధ్యక్షుడైన బషర్ అల్ అసద్ పాలనను వ్యతిరేకించడానికి కారణంగా కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. సున్నివర్గపు తిరుగుబాటుదారులకు సౌదీ అరేబియా, తుర్కియే లాంటి సున్ని అధికసంఖ్యాక వర్గ దేశాలు మద్దతిస్తున్నాయి. వీటికి తోడు అమెరికా, కొన్ని యూరప్ దేశాలు ఇజ్రాయిల్లాంటి

లభిస్తుంది. పాలక పక్షమైన బషర్ అల్ అసద్ ప్రభుత్వానికి షియా అధిక సంఖ్యాక ఇరాన్, రష్యా, చైనా, ఇతర ముస్లిం దేశాలలో షియాల మద్దతు లభిస్తున్న ది. ప్రస్తుతం సున్ని అనుకూల తహరీర్ అల్ షామ్ అనే తీవ్రవాద సంస్థ ఇతర తీవ్రవాద సమూహాలన్నిటిని కలుపుకొని సిరియాలోని అలెప్పో నగరాన్ని ఆక్రమించుకున్నది. ఇదే ఊపుతో హమా నగరాన్ని కూడా ఆక్రమించడానికి ముందుకు సాగుతున్నది. సిరియా ప్రభుత్వానికి తిరుగు బాటుదారులకి భీకర



పోరాటం నడుస్తున్నది. ఈ పోరాటంలో ఇప్పటివరకు సుమారు 500మంది తిరుగుబాటుధరలు మరణించారని తెలుస్తుంది. సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ ప్రభుత్వ దళాలకు వైమానిక దాడులు చేసే యం త్రాంగం బలంగా ఉన్నది. ఈ పరిస్థితులలో తిరుగుబాటు తీవ్రవాదులు ఆక్రమించుకున్న ప్రాంతాలపై ఎంత వరకు పట్టు నిలుపుకుంటారనేది సంశయం. సిరియా ప్రభుత్వానికి ఇరాన్ మద్దతు ఇరాన్ మద్దతు గల హెజ్బుల్లా, ఇరాక్‌లోని ఇరాన్ మద్దతు గల తీవ్రవాద సంస్థలు మద్దతిస్తున్నాయి. రష్యా, చైనాల మద్దతు కూడా ఉన్నది. 2011లో అంతర్యుద్ధ సంక్షోభం ప్రారంభం కావటానికి ముందుగానే అక్కడిప్రజల్లో ప్రభుత్వంపై సదాభిప్రాయం లేక అసంతృప్తి, అసహనం పెరిగిపోయింది కారణం నిరుద్యోగం, అవినీతి, రాజకీయ స్వేచ్ఛకరువైపోవడం, బషర్‌అల్ అసద్ ప్రభుత్వ అణచివేతలు ఉండేవి. ఫలితంగా సోదరా అరబ్ దేశాలలో ప్రజాస్వామ్యంకై రాజరికానికి వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమాలు, సాయుధ పోరాటాలు సిరియాలో సైతం తిరుగుబాటుకు ప్రేరణఇచ్చాయి. 2011 మార్చిలో సిరియాలోని డీరా నగరంలో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు పెద్దఎత్తున చెలరేగాయి కానీ ప్రభుత్వం వాటిని కఠినంగా అణచివేసింది. ఫలితంగా, ఏకంగా ప్రజలు బషర్‌అల్ అసద్ ప్రభుత్వమే గద్దె దిగాలని దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చాయి. రోజురోజుకు పెరుగుతున్న ఆందోళనలను నిరసనలను ప్రభుత్వం కూడాఅంతే స్థాయిలో అణిచివేసింది. కానీ ప్రజలు కూడా ఆయుధాలు చేతపట్టి తమను తాము రక్షించుకుంటూ ఏకంగా సైన్యంపై దాడి చేయడం మొదలుపెట్టారు. ఇది పరాయి దేశాల మద్దతుతో నడుస్తున్న ప్రభుత్వ వ్యతిరేక నిరసనలకు నిదర్శనంగా అధ్యక్షుడు అసద్ పేర్కొన్నాడు. ఇరు వర్గాలకు విదేశీ సహాయం తోడవడంచేత ఈ తిరుగుబాటు ప్రజలకు ప్రభుత్వానికి మధ్యయుద్ధంగా మారింది. స్వయం ప్రతిపత్తి కోరుతున్న కుర్దులు సైతం ప్రభుత్వవ్యతిరేక యుద్ధంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు. ప్రభుత్వం స్వదేశీయులపైనే పెద్ద ఎత్తున పదాతిదళాన్ని, వైమానికదళాన్ని కూడా ఉపయోగించడం చేత అంతర్జాతీయంగా ప్రభుత్వంపై వ్యతిరేకత, తిరుగుబాటుదారులపై సానుభూతి ఏర్పడ్డది. తమ దేశ ప్రజలపై తామే దాడులు చేయడం ఇష్టం లేని సైన్యంలోని కొందరు తిరుగుబాటుదారులతో కలిసి 29072011న ఫ్రీ సీరియన్ ఆర్మీ ( స్వేచ్ఛసిరియా సైన్యం) ఏర్పాటుచేసి సాయుధ తిరుగుబాటుకు బాటలు వేశారు. అసద్ ప్రభుత్వం బీహా" అనే ఒక విధేయ హంతక సంస్థను 5000నుండి10000 మందితో తయారుచేసి సైన్యానికి అదనంగా తిరుగుబాటుదారులపై దాడులుచేయిస్తూ అవసరమైన వారిని చంపిస్తూ తిరుగుబాటు ఉద్యమాన్ని అణిచి వేయడానికి ఉపయోగించాడు. కానీ విద్యార్థులు, యువకులు విస్తృతంగా నిరసనలు కొనసాగించారు. తిరుగుబాటుదారులు 2012 సంవత్సరం వచ్చే నాటికి చాలా భూభాగాలను ఆక్రమించారు. ఈ పరిణామాలనువిషితంగా గమనిస్తున్న ఐక్యరాజ్యసమితి జూన్ 2012 లో సిరియా దేశంలో జరుగుతున్న తిరుగుబాటు నిరసనలను అంతర్యుద్ధంగా ప్రకటించింది. ఐక్యరాజ్యసమితినివేదిక ప్రకారం 2011 మార్చి నుండి 2021 మార్చి వరకు 350000 మంది చనిపోయి ఉంటారని భావిస్తూ ఇంకా లెక్కకు రాని మరణాలు చాలా ఉంటాయని వివరించింది. విశేషం ఏమిటంటే ప్రభుత్వం జైల్లల్లో నిర్బంధించిన వారిలో 47000 మంది మరణించారని పేర్కొంది. 'సిరియన్ అబ్జర్వేటరీ ఆఫ్ హ్యూమన్ రైట్స్" నివేదిక ప్రకారం 53000 కు పైగా మరణాలు నివేదికలకు ఎక్కనే లేదని పేర్కొంది. "ది వైలేషన్స్‌డాక్యుమెంటేషన్ సెంటర్" నివేదిక ప్రకారం 2022ఫిబ్రవరి నాటికి సిరియా అంతర్యుద్ధంవల్ల238000 మరణాలు సంభవించినట్లు పేర్కొంటూ అందులో144000 మరణాలు సామాన్య ప్రజలని పేర్కొంది. ఇందులో సైన్యం చేతచంపబడ్డ వారు165000ల మంది, తిరుగుబాటు దారుల చేత చంపబడ్డవారు 35,000మంది అని ఈ సంస్థ పేర్కొన్నది. 2011లో మొదలైన అంతర్యుద్ధం పర్యవసరంగా ప్రజలు ఘోరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మిగతాప్రాంతాలను సైతం ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తూముందుకు సాగుతున్నారు. కానీ ఇది ఎక్కడకు దారితీస్తుందో. ఏది ఏమైనప్పటికీ ప్రతి సమస్యలో సామాన్యులే సమిధలు. ●

# 'మహా' కొలువులో 39 మంది



## మంత్రివర్గ విస్తరణ జరిపిన సిఎం ఫడ్నవిస్

## నాగ్‌పూర్ రాజ్‌భవన్‌లో ఘనంగా ప్రమాణస్వీకారం



ఆదివారం మంత్రులుగా ప్రమాణం చేస్తున్న బిజెపి రాష్ట్రచీఫ్ చంద్రశేఖర్ బవాంకులే, పంకజా ముండే

**నాగ్‌పూర్, డిసెంబరు 15:** అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన మహారాష్ట్రలోని దేవేంద్ర ఫడ్నవిస్ మహాయుతి ప్రభుత్వం మొత్తం 39 మంది మంత్రులతో కేబినెట్ కూర్పు పూర్తిచేసింది. ఆదివారం నాగ్‌పూర్ రాజ్‌భవన్‌లో జరిగిన ప్రత్యేకకార్యక్రమంలో వీరందరిచేత గవర్నర్ రాధాకృష్ణన్ ప్రమాణంచేయించారు. కేబినెట్‌లోకి మంత్రులను తీసుకోవడం పూర్తి అయినా వారికి కేటాయించే శాఖలే ఇపుడు కీలకం అవుతున్నాయి. హోంశాఖ తనకే ఉండాలని, రెవెన్యూ, పట్టణాభివృద్ధి శాఖలను కూడా కోరిన షిండేకు ఏఏశాఖలు కట్టబడెతారన్నదే ఇపుడు ఉత్కంఠగా మారింది. బిజెపిలో కీలకంగాపనిచేసిన బిజెపి రాష్ట్రచీఫ్ చంద్రశేఖర్ బవాంకులే, పంకజాముండే, నితీష్‌రాణేలు ప్రమాణంచేసారు.

శివసేన షిండే వర్గంనుంచి గులాబ్‌రావు పాటిల్; ఉదయ్ సామంత్; ఎన్సీపి అజితపవార్‌వైపు నుంచి ధనంజయ్‌ముండే బాబాసాహెబ్ పాటిల్‌లు ప్రమాణంచేసారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌తోపాటు డిప్యూటీలు అజిత్ పవార్, ఏక్‌నాథ్‌షిండే తదితరులు పాల్గొన్నారు. పలువురు కొత్త ఎమ్మెల్యేలకుసైతం కేబినెట్‌లో చోటు కల్పించగా గత కేబినెట్‌లో పనిచేసిన కొందరికి ఈ సారి స్థానభ్రంశం తప్పలేదు. బిజెపినుంచి కేబినెట్‌మంత్రులుగా ప్రమాణం చేసినవారిలో చంద్రశేఖర్ బవాంకులే, రాధాకృష్ణ వికే పాటిల్, చంద్రకాంత్‌పాటిల్, గిరిష్ మహాజన్, గణేశ్‌నాయక్, మంగళ్‌ప్రభాత్ లోథా, జయకుమార్ రావల్, పంకజాముండే, అతుల్ సావే,అశోక్ ఉయికే, ఆశిష్ షేలార్, శివేంద్ర రాజే భోసాలే, జయకుమార్ గోరే, సంజయ్ సావ్‌కరే, నితీష్ రాణె, ఆకాశ్ ఫండ కర్‌లు కేబినెట్‌మంత్రులుగాను, సహాయ మంత్రులుగా మధురి మీసాల్, పంకజ్ భోయార్, మెహ్నా బోర్డికర్‌లు ప్రమాణంచేసారు. శివసేన షిండే వర్గంనుంచి గులాబ్‌రావు పాటిల్, దాదా భూసే, సంజయ్‌రాథోడ్; ఉదయ్ సామంత్, శంభురాజ్ దేశాయి, సంజయ్ సిర్సత్, ప్రతాప్ సర్నాయక్, భరత్‌సేథ్ గోగావాలే, ప్రకాష్ అబిత్కర్; ఆశిష్ జైస్వాల్, యోగేశ్ కదమ్‌లు మంత్రులుగా ప్రమాణం చేసారు.

ఇక ఎన్సీపీ అజిత్‌పవార్‌వైపునుంచి హసన్ ముష్రీఫ్, ధనుంజయ్‌ముండే, దత్తామామా భర్నే, అదితి తత్కారే, మానిక్‌రావు కోకటే, నరహరి జిర్వాల్,మక్రంద్ అభా పాటిల్; బాబాసాహెబ్ పాటిల్; ఇంద్రనీల్ నాయక్‌లు మంత్రులుగా ప్రమాణంచేసారు.



# అసెంబ్లీకి ఆప్ తుది జాబితా విడుదల

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** దేశ రాజధాని నగరం ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు ఆప్ అభ్యర్థుల తుది జాబితా విడుదలయింది. వచ్చే ఏడాది ఆరంభంలో మొత్తం70 స్థానాలు కలిగిన ఢిల్లీ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలకు ఇప్పటికే ఆప్ మూడు జాబితాలను ప్రకటించగా తాజాగా 38 మంది అభ్యర్థులతో దుఇజాబితాను విడుదల చేసింది. ఆప్ అధినేత మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ నియోజకవర్గంనుంచి పోటీచేస్తుంటే సిఎం అతిశీ మరోసారి కాల్కాజీ సీటునుంచి బరిలో నిలుస్తున్నారు. అలాగే గ్రేటర్ కైలాశ్ సీటునుంచి సత్యేంద్రకుమార్ జైన్‌ను బరిలో దించింది. ఈ ఎన్నికల్లో 20 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీట్లు నిరాకరించింది. కస్తూర్బానగర్‌నుంచి ఎమ్మెల్యేగా ఉన్న మదన్ లాల్ స్థానంలో రమేష్ పెహల్వాన్‌ను పోటీకి దించింది. బిజెపిని వీడిన రమేశ్‌పెహల్వాన్‌తన సతీమణి కుసుమ్‌లతతో కలిసి ఆదివారం ఉదయమే ఆప్‌లోచేరారు. మరోవైపు న్యూఢిల్లీ సీటులో కాంగ్రెస్‌నుంచి దివంగత సిఎం షీలా దీక్షిత్‌తనయుడు సందీప్ దీక్షిత్ బరిలోఉంటే కేజ్రీవాల్‌కు గట్టిపోటీ ఉండే అవకాశం ఉంది.

ఆప్ పూర్తి ఆత్మవిశ్వాసంతో 70 స్థానాల్లో అభ్యర్థుల్ని నిలబెట్టినట్లు మాజీ సీఎం కేజ్రీవాల్ ఎక్స్ వేదికగా ప్రకటించారు. బిజెపి అదృశ్యం అయింది. ఆ పార్టీకి సీఎం అభ్యర్థి లేరు. ఒక టీమ్‌లేదు. ప్రణాళిక లేదు.

ఢిల్లీపై ఒక విజన్ లేదు. వాళ్లనినాదం ఒక్కటే కేజ్రీవాల్‌ను తొలగిం చాలన్నదే వాళ్లకు ఉన్న ఏకైక మిషన్ అనివిమ ర్శించారు. ఆప్‌కు ఢిల్లీ అభివృద్ధి పట్ల ఒక స్పష్టమైన విజన్ ఉందని, దాన్ని అమలుచేసేం దుకు విద్యావంతులతో కూడిన టీమ్ ఉందన్నారు. గడచిన పదేళ్లలో చేసిన పనులుఅనేకం ఉన్నాయని, ఎవరు పని చేసారో వాళ్లకే ఢిల్లీ ప్రజలు ఓటేస్తారుకానీ దూషించేవారికి కాదన్నారు.

## మందుపాతర పేలి కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు

**కాంకేర్, డిసెంబరు 15:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఛత్తీస్‌గఢ్‌పర్యటన సందర్భంగా భద్రతా సిబ్బంది తనిఖీలుచేపట్టారు. ఈసమయంలో ఓచోట మావోయిస్టులు అమర్చిన ఐఇడిని గుర్తించారు. ఆపేలుడుపాతరను నిర్వీర్యంచేసే సమయంలో ఒక్కసారిగా పేలడంతో భద్రతా సిబ్బంది ఒకరికి గాయాలయ్యాయి. ఆతడిని ఆసుపత్రికి తరలించారు. అనంతరం భద్రతా సిబ్బంది ఆప్రాంతంలో విస్తృత సోదాలు నిర్వహించారు. పేలుడు పదార్థాలతో తిరుగుతున్న తొమ్మిది మంది మావోయిస్టులను అరెస్టుచేసారు. అమిత్‌షా పర్యటనవేళ ఈఘటన చోటుచేసుకోవడంతో హై అలర్ట్ ప్రకటించారు. ఘటనా స్థలంలో భద్రతా దళాలను భారీగా మొహరించినట్లు కాంకేర్‌జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో రెండురోజుల పర్యటనకోసం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆదివారం రాయ్‌పూర్‌చేరుకున్నారు. రాయ్‌పూర్, బస్తర్ జిల్లాల్లో జరిగే పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.

# నా పతనానికి కారణం 'గాంధీ కుటుంబమే'

## కాంగ్రెస్ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** కాంగ్రెస్ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ కాంగ్రెస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. రాజకీయాల్లో తాను అంచెలంచెలుగా ఎదగడానికి 'గాంధీ కుటుంబం' ఎంత కారణమో అదేవిధంగా రాజకీయాల్లో పతనం కావడానికి కూడా అంతే కారణమని అన్నారు. ఆ పార్టీ చిన్న నేతలకు సరైన గుర్తింపు ఉండేది కాదని పేర్కొన్నారు. ఎన్నో యేళ్లు కాంగ్రెస్ పార్టీకి సేవ చేసినా.. అగ్రనాయకత్వం తనను సస్పెండ్ చేసిందన్నారు. అగ్రనేత సోనియాగాంధీని కలుద్దామని ఎన్నిసార్లు ప్రయత్నించినా అవకాశం లభించలేదన్నారు. తర్వాత రాహుల్‌గాంధీతో ఒకసారి, ప్రియాంక గాంధీ రెండుసార్లు మాట్లాడినట్లు తెలిపారు. ప్రయాంకది దయాహృదయం అని.. అప్పుడప్పుడూ తనకు ఫోన్‌చేసి. బాగోగులు తెలుసుకుంటూ ఉంటారని వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో 2012లో తలెత్తిన ద్వంద్వ సంక్షోభాల వల్ల పార్టీకి కొంతమేర ఎదురుదెబ్బ తగిలిందని అన్నారు. సోనియాగాంధీ అనారోగ్యం, అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు బైపాస్ సర్జరీ జరగడం వల్ల వారు పార్టీకి అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డామన్నారు. అయితే ఆ సమయంలో సీనియర్ నేత ప్రణబ్ ముఖర్జీ పార్టీని ఒంటి చేత్తో నడిపించారని గుర్తు చేసుకున్నారు. రాజ్యసభ మాజీ డిప్యూటీ ఛైర్‌పర్సన్, ప్రముఖ రాజకీయ నాయకురాలు నజ్మాహెప్తుల్లా కాంగ్రెస్‌పై ఇటీవల సంచలన ఆరోపణలు చేసిన విషయం విదితమే. తాను ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ (ఐపియు) అధ్యక్షురాలిగా ఎన్నికయ్యాక సోనియాగాంధీకి ఫోన్‌చేస్తే గంటపాటు లైన్‌లో ఉంచారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కోసం ఎంతో కృషి చేసిన తనలాంటి వారికి ఆ పార్టీ సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని.. దాని వల్ల అగ్రనేతలు, పార్టీ శ్రేణుల మధ్య అభిప్రాయభేదాలు వచ్చాయన్నారు. పార్టీ పెద్దల సలహాలు, సూచనలను పట్టించుకునే వారు కాదని, అందువల్లే ఎందరో రాజకీయ అనుభవజ్ఞులు కాంగ్రెస్‌ను వీడాల్సి వచ్చిందని రాసుకొచ్చారు. ఈ క్రమంలో సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ కూడా కాంగ్రెస్‌పై ఆరోపణలు చేయడం గమనార్హం.

# ట్రూత్‌సోషల్‌మీడియా సిఇఒకు ట్రంప్ కేబినెట్‌లో చోటు



**వాషింగ్టన్, డిసెంబరు 15:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్‌ట్రంప్ తన ప్రభుత్వ కార్యవర్గం తుదిరూపం ఇస్తున్నారు. ఈ క్రమంలో తన సన్నిహితులు బంధువర్గానికి కీలకస్థానాలు ఇచ్చారు. తాజాగా ట్రూత్ సోషల్ సిఇఒ డెవిన్ నేనెస్‌కు ప్రెసిడెంట్ ఇంటెలిజెన్స్ సలహా బోర్డు ఛైర్మన్ బాధ్యతలు అప్పగించారు. ఈమేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ట్రూత్‌సోషల్ సిఇఒ డెవిన్‌ప్రెసిడెంట్ ఇంటెలిజెన్స్ సలహాబోర్డు ఛైర్మన్‌గా నియమిస్తున్నా. ఇందులో ఫెడరల్ ప్రభుత్వ విశిష్ట పౌరులుంటారు. హౌస్ ఇంటెలిజెన్స్ కమిటీ ఛైర్మన్‌గాచేసిన అనుభవం ఆయనకు ఉంది. రష్యాకు సంబందించిన భూటకపు సమాచారాన్ని బహిర్గతం చేయడంలో కీలకపాత్ర పోషించారని ట్రంప్ అన్నారు. మరోవైపుట్రంప్ చరికాల స్నేహితులు బిల్‌వైట్‌ను బెల్జియంలో అమెరికా రాయబారిగాను, ట్రాయ్ ఎడ్గర్‌ను డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంలాండ్ సెక్యూరిటీ డిప్యూటీ సెక్రటరీగాను నియమిం చారు. డెవిన్ కొంతకాలం కాలిఫోర్నియానుంచి ప్రతినిధుల సభకు ప్రాతినిధ్యం వహించారు. 2015-2019 వరకూ హౌస్ ఇంటెలిజెన్స్ కమిటీకి ఛైర్మన్‌గాచేసిన అనుభవం ఉంది. 2019నుంచి ట్రూత్ సోషల్‌కు నాయకత్వం వహిం చేందుకు కాంగ్రెస్‌కు రాజీనామాచేసారు.

## మతం పేరిట ముస్లింలకు ఎన్డీయే అన్యాయం

### పార్లమెంటులో హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** కేంద్ర ప్రభుత్వం రోజుకో చట్టంచేస్తూ మైనార్టీల హక్కులను హరించి వేస్తోందని హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ ఆవేదన వ్యక్తంచేసారు. మత మార్పిడికి అనుమతి తప్పనిసరి అంటోంద న్నారు. ఈ రోజు అంబేద్కర్ బతికి ఉంటే మతం మారడానికి ప్రభుత్వ సమ్మతి తీసు కోవాలని ఆయనకూ షరతుపెట్టేవారేమోనని అన్నా రు. 75 ఏళ్ల రాజ్యాంగ మహిమాన్విత ప్రస్థానం అనే అంశంపై లోక్‌సభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో మైనార్టీలకు అధికారం పంచడానికి ఎవరూ ఇష్టపడటంలేదని, 75 ఏళ్లక్రితం అంబేద్కర్ ఛెప్పిన ఇప్పటికీ అక్షర సత్యమని అన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ సరిహద్దులను మెజార్టీ వర్గం గెలిచేలా ఎన్నికల్లో పోటీచేసేందుకు ముస్లింలు ఇబ్బందిపడేలా నిర్ణయించారు. ఈ క్రమంలోనే 2007లో సచార్ కమిటీ ఇక మీదట జరిగే నియోజక వర్గాల పునర్విభజనను అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టాలని సూచించింది.

జనగణన తర్వాతచేపట్టే పునిర్వభజనలోనైనా సచార్ కమిషన్ నివేదికను దృష్టిలో ఉంచుకుం టారా? లేదా అన్నది తెలియడంలేదన్నారు. సామాజిక అన్యాయం పేరిట 15,16 అధికరణాల కింద రిజర్వేషన్లు కల్పించినా దశాబ్దాలుగా ముస్లింలకు మాత్రం మతంపేరు చెప్పి అన్యాయం చేస్తున్నారని, ఒకవైపు వక్ఫ్‌ని మరోవైపు ఉర్దూను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని, బిజెపి సంస్కృతి ఉన్న జాతీయ వాదం పేరుతో హిందూత్వజాతీయ వాదాన్ని రుద్దేస్తోందని ఒవైసీ ఆగ్రహం వ్యక్తం చేసారు.

# నా మనవడిని ఎక్కడ దాచారు?

## అతుల్ తండ్రి ఆందోళన



**బెంగళూరు, డిసెంబరు 15:** భార్య వేధింపులు తాళలేక టెక్కీ ఆత్మహత్య చేసుకున్న ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. తాజాగా ఈ కేసుకు సంబంధించి ఆయన భార్య నిఖితా సింఘానియా, ఆమె కుటుంబసభ్యులను బెంగళూరు పోలీసులు అరెస్టు చేసారు. ఈ క్రమంలోనే మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. తన మనవడు ఎక్కడంటూ అతుల్ తండ్రి పవన్‌కుమార్‌మోడీ కోడలు నిఖితను ప్రశ్నించారు. తన కుమారుడి ఆత్మహత్యకు కారణమైన నిఖిత ఆమె కుటుంబసభ్యులను అరెస్టు చేసినందుకు పోలీసులు పవన్ ధన్యవాదాలు తెలిపారు. 2020లో అతుల్‌కు కుమారుడు జన్మించాడని, ఆ తర్వాత నిఖితా నా కుమారుడు విడిపోయారని, నాటినుంచి నా మనవడిని చూడలేదని కేవలం విడియో కాల్స్‌లో మాత్రమే చూసామని, ఇపుడు ఆ చిన్నారని ఎక్కడ ఉంచిందో తెలియదని అన్నారు. వాడు అసలు బతికే ఉన్నాడో లేదో మా కుటుంబసభ్యులందరికీ ఆందోళనగా ఉం దని, దయచేసి ఆతడిని మాకు అప్పగించాలని, నా దగ్గర ఉంటేనే వాడు క్షేమంగా ఉంటాడని అతుల్ తండ్రి వాపోయాడు. భార్య సతాయిం పులు తట్టుకోలేకనే అతుల్ సుభాష్ బెంగ ళూరులో ఆత్మహత్య చేసుకున్నాడు. మరణానికి ముందు ఆయన ఏకంగా 40పేజీల లేఖ రాసాడని పోలీస్ అధికారులు వెల్లడించారు. యుపికి చెందిన ఆయన ఒక కంపెనీలో ఐటి డైరెక్టర్‌గా పనిచేస్తూ మారతహళ్లిలోని మంజునాథ లేఔట్‌లో ఉండేవారు. భార్య కారణంగా తాను అనుభవించిన మానసిక క్షోభను వివరిస్తూ రాసిన లేఖను ఇమెయిల్ ద్వారా సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు తన కార్యాలయం అధికారులు సిబ్బంది కుటుంబసభ్యులకు పంపిం చాడు. తన నివాసంలో అర్ధరాత్రి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

అతుల్ సుభాష్ ఆత్మహత్య చేసుకునే ముందు సుమారు 80 నిమిషాల విడియోను చిత్రీకరించాడు. ఇదిలా ఉండగా బెంగళూరు టెకీ అతుల్‌సుభాష్ కేసులో పోలీసులు సుభాష్ భార్య నిఖితా సింఘానియా, అత్త నిషా, బావ మరిది అనురాగ్‌ను కర్ణాటక పోలీసులు అరెస్టు చేసారు. అతుల్ భార్య నిఖి తాను హర్యానాలోని గురుగ్రామ్‌లో అరెస్టు చేయగా, అత్త, బావ మరిదిని యుపిలోని అలహాబాద్‌లో అదుపులోకి తీసుకున్నారు. నింది తులను కోర్టులో హాజరుపరిచి జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. కాగా న్యాయస్థానంలో అతుల్‌పై భార్య తన కుమారుడిని అస్త్రంగా ప్రయోగించిందని, యుపి న్యాయ స్థానంలో తనపై ఆమె కుటుంబం పెట్టిన కేసుల్లో హత్య, అసహజ శృంగారం, భర ణం కోసం నెలకు రు.2 లక్షల డిమాండ్ ప్రధాన౦మైవని పోలీసులు తెలిపారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసారు.

# ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాకుంటే ఇవిఎంలకు ప్రశ్నిస్తే ఎలా?

## జమ్మూకాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్య



శ్రీనగర్, డిసెంబరు 15: జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాన ప్పుడు మాత్రమే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్స్ (ఇవిఎం)పై ప్రశ్నించడం తప్పని అన్నారు. ఓటింగ్ యంత్రాంగంపై నమ్మకం లేని పార్టీలు ఎన్నికల్లో పోటీ చేయ కూడదని సూచించారు. ఇవిఎంలపై ఆరోపణలు చేస్తున్న 'ఇండియా' బ్లాక్ పార్టీలకు తన వ్యాఖ్యలతో షాక్ ఇచ్చారు. బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్‌కు డిమాండ్ చేస్తున్న ప్రతిపక్ష కూటమిలో భాగమైన ఒమర్ అబ్దుల్లా పిటిఐకి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఓటింగ్ పద్ధతిని ప్రశ్నించడంలో 'స్థిరంగా' ఉండాలని తెలిపారు. గెలిచినప్పుడు ఒక విధంగా, ఓడినప్పుడు మరో విధంగా మాట్లాడకూడదని హితవు పలికారు. కాగా, ఫలితాలు అంచనాలకు అందనప్పుడు మాత్రమే ఇవిఎంలను ప్రశ్నించడం తప్పు అని కాంగ్రెస్ ఒమర్‌అబ్దుల్లా చురక వేశారు. 'అవే ఇవిఎంలతో మీరు (కాంగ్రెస్) వంద మందికిపైగా పార్లమెంట్ సభ్యులను పొందారు. మీ పార్టీ విజయంగా దానిని సెలబ్రెట్ చేసుకున్నారు. కొన్ని నెలల తర్వాత ఆశించిన విధంగా ఫలితాలు రానప్పుడు ఇవిఎంలకు వ్యతిరేకంగా మా ట్లాడకూడదు. ఓటింగ్ యంత్రాం గంపై నమ్మకం లేని పార్టీలు ఎన్నికల్లో పోటీ చేయకూడదు' అని అన్నారు. మరోవైపు ఓటర్లు ఒకసారి ఎన్నుకుంటారని, మరోసారి ఎన్నుకోరని ఒమర్ అబ్దుల్లా తెలి పారు. దీనికి తాను ఉదాహరణ అని అన్నా రు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిన తాను అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచినట్లు చెప్పారు. అయితే తాను ఎప్పుడూ ఇవిఎంలను నిందించలేదని అన్నారు.




కేంద్రమంత్రి శ్రీపాద వై.నాయక్ నుంచి జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డును అందుకున్న డిఆర్ఎం విజయకుమార్ బృందం

# తెలుగు రాష్ట్రాలకు జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డులు!

**గుంతకల్లు రైల్వే, డిసెంబరు 15, ప్రభాతవార్త:** గత కొన్నేళ్లుగా కేంద్రప్రభుత్వం నుంచి ఇంధన పరిరక్షణ అవార్డులను అందుకుంటున్న తెలుగు రాష్ట్రాలకు చెందిన దక్షిణ మధ్య రైల్వే తన ఒరవడిని కొనసాగిస్తూనే ఉంది. భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆద్వర్యంలో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ నిర్వహించిన సమావేశంలో కేంద్ర విద్యుత్,నూతన పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీపాద వై.నాయక్,తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్‌కు ఆరు జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డులను ప్రధానం చేశారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో 2024లో అత్యుత్తమ శక్తి నిర్వహణ(ఎనర్జీ కన ్సర్వేషన్)విధానాలను అమలు చేయడం ద్వారా అనేక అడ్మినిస్ట్రేటివ్ యూనిట్‌లను ఎంపిక చేశారు. దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ బ్రిజ్‌మోహన్ మీనా,చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్(జనరల్) విష్ణుకాంత్, గుంతకల్లు డిఆర్ఎం విజయకుమార్ వారి సిబ్బంది ఈ అవార్డులను అందుకున్నారు. ఈ ఏడాదిలో తెలుగు రాష్ట్రాల్లో జాతీయ ఇంధన సంరక్షణ అవార్డులను మెరిట్ సర్టిఫికేట్‌లను అందుకున్న వారి వివరాలు హాస్పిటల్ సెక్టార్ విభాగంలో గుంతకల్లు రైల్వే డివిజన్‌లోని డివిజనల్ రైల్వే ఆసుపత్రికి ప్రథమ బహుమతి లభించగా,రైల్వే స్టేషన్ విభాగంలో గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని రేణిగుంట రైల్వే స్టేషన్‌కు కూడా ప్రథమ బహుమతి, సికిందరాబాద్ డివిజన్‌లోని జమ్మికుంట రైల్వేస్టేషన్‌కు ద్వితీయ బహుమతి, లాలాగూడ సెంట్రల్ ఆసుపత్రికి,హైదరాబాద్ రైల్వే స్టేషన్‌కు, నిజామాబాద్ రైల్వేస్టేషన్‌లకు మెరిట్ సర్టిఫికేట్‌లు లభించాయి.

# కోల్‌కతాలో మహిళ దారుణ హత్య

## కోరిక తీర్చనందుకు హత్య చేసి మూడు ముక్కలు!



**కోల్‌కతా, డిసెంబరు 15:** లైంగిక కోరిక తీర్చలేదన్న ఆగ్రహంతో ఓ వ్యక్తి మహిళను హత్య చేశాడు. ఆమె తల నరకడంతోపాటు మృతదేహాన్ని మూడు ముక్కలుగా కోశాడు. శరీర భాగాలను పలుచోట్ల పడేశాడు. తెగిన తలను గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో దర్యాప్తు చేసి చివరకు ఆ వ్యక్తిని అరెస్టు చేశారు. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం ఉదయం రీజెంట్ పార్క్ ప్రాంతంలో తెగిన మహిళ తల పాలిథిన్ బ్యాగ్‌లో ఉండటాన్ని స్థానికులు గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. అలాగే శనివారం చెరువు సమీపంలో మహిళ మొండెం, దిగువ భాగాన్ని పోలీసులు కనుగొన్నారు.

కాగా, ఆ ప్రాంతాల్లోని సిసిటివి ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్న అతిఉర్ రెహమాన్ లస్కర్ (35)ను నిందితుడిగా గుర్తించారు. సొంతూరుకు పారిపోయిన అతడిని అరెస్టు చేశారు. లస్కర్‌ను ప్రశ్నించగా లౌంగిక కోరిక తీర్చనందుకు ఆ మహిళను హత్య చేసినట్లు పోలీసులకు చెప్పాడు.

మరోవైపు రెండేళ్ల కిందట భర్తను వీడిన 30 యేళ్ల మహిళ కూలీగా పని చేస్తున్నదని పోలీసులు తెలిపారు. బావ వరుసైన లస్కర్‌తో కలిసి రోజూ పనికి వెళ్లేదని చెప్పారు. అయితే తన కోరిక తీర్చాలని అతడు వేధిస్తుండటంతో అతడి మొబైల్ నంబరును ఆమె బ్లాక్ చేసిందని అన్నారు. ఆ మహిళ తిరస్కరణ నిందితుడికి కోపం తెప్పించిందని వెల్లడించారు.

కాగా, డిసెంబరు 12న గురువారం సాయంత్రం పని ముగిసిన తర్వాత నిర్మాణంలో ఉన్న భవనంలోకి రావాలని ఆ మహిళను లస్కర్ బలవంతం చేసినట్లు పోలీసు అధికారి తెలిపారు. అక్కడ ప్రతిఘటించిన ఆమె గొంతు నొక్కి హత్య చేశాడని చెప్పాడు.

ఆ తర్వాత మహళ తల నరకడంతోపాటు శరీరాన్ని మూడు భాగాలుగా కోసి వేర్వేరు ప్రాంతాల్లో పడేశాడని వివరించారు. మహిళ హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# బిసి హాస్టళ్లలో సిసి కెమెరాలు: మంత్రి సవిత

## - విద్యార్థులకు భద్రతతో కూడిన విద్య



**తిరుపతి,డిసెంబర్ 15 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఉన్న అన్ని బిసి హాస్టళ్ళలో విద్యార్థినుల రక్షణకోసం ,వారిపై నిరంతరం పర్యవేక్షణకు సిసికెమెరాలు ఏర్పాటుదిశగా కార్యాచరణ అమలుచేస్తున్నామని రాష్ట్ర బిసిసంక్షేమశాఖ మంత్రి సవిత తెలిపారు. బిసి హాస్టళ్ళలో విద్యార్థులకు భద్రతతోకూడిన విద్య అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలోని ప్రతి గురుకుల పాఠశాలల్లో, హాస్టళ్ళలో సిసికెమెరాలు ఏర్పాటుచేయనున్నామన్నారు. ఆదివారం మధ్యాహ్నం తిరుపతిలోని బిసి గురుకులహాస్టల్‌ను అధికారులతో కలసి ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాస్టల్‌లో ప్రతి గదిని, బాత్‌రూమ్‌లను, వంటగదిని .మరుగుదోడ్లను పరిశీలించానన్నారు. ఇటీవల ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో వెనుకబడిన తరగతుల అభివృద్ధికి తమప్రభుత్వం 39కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. రాష్ట్రచరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా బిసిల అభ్యున్నతికి అత్యధిక నిధులు కేటాయించామన్నారు. బిసి హాస్టళ్ళ మరమ్మతులకు 25కోట్లు రూపాయలు కేటాయించామన్నారు. బిసి హాస్టళ్ళకు నిరంతరం విద్యుత్ సరఫరా వుండేలా ఇన్వర్టర్లను ఏర్పాటు చేస్తామన్నారు. హాస్టళ్ళలో పరిశుభ్రమైన వాతావరణం ,నాణ్యమైన ఆహారం, విద్య అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఏ నమ్మకంతో తమ పిల్లలను బిసి హాస్టళ్ళకు పంపుతున్నారో ఆదే నమ్మకాన్ని ప్రభుత్వం కాపాడుతుందన్నారు.

# సిఎం చంద్రబాబుకు పెళ్లి శుభలేఖను అందించిన క్రీడాకారిణి పివి సింధు



**విజయవాడ,డిసెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** త్వరలో పెళ్ళిపీటలు ఎక్కుతున్న ప్రఖ్యాత బాడ్మింటన్ క్రీడాకారిణి,ఏపీ ప్రభుత్వ డిప్యూటీ కలెక్టర్ పీవీ సింధు సీఎం చంద్రబాబును కలుసుకుని తన పెళ్ళి శుభలేఖను అందించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లి నివాసంలో బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు కలిశారు. తన వివాహానికి రావాలని సీఎం చంద్రబాబు గారికి ఆహ్వాన పత్రిక అందించారు. పెళ్ళికి వస్తానని పీవీ సింధుకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.క్రీడా రంగంలో భవిష్యత్తులోను మంచి సహకారం అందిస్తామని సీఎం చంద్రబాబు ఆమెకు భరోసా ఇచ్చారు.వివాహం సందర్భంగా శుభాశ్శీస్సులు అందజేసారు.

# రాయలసీమ ఉద్యమ వికాసంలో కవులపాత్ర కీలకం

## రాయలసీమ మహాకవిసమ్మేళనంలో సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి



**అనంతపురం, డిసెంబర్ 15, (ప్రభాత వార్త బ్యూరో)** రాయలసీమ ప్రజలను చైతన్యవంతం చేయడంలో కవులు, కళాకారులు క్రియాశీలకమై ఉద్యమ వికాసంలో కీలక పాత్ర పోషించాలని రాయలసీమ సాంస్కృతిక వేదిక ఆద్వర్యంలో స్థానిక యస్.యస్.బి.యన్ కలకాశాలలో జరిగిన రాయలసీమ మహాకవిసమ్మేళనంలో ముఖ్య అతిథి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి.. పేర్కొన్నారు.రాయలసీమ రత్నాలు పేరున నూటానలభై మంది వివిధ రంగాల రాయలసీమ ప్రముఖులపై సాగిన కవిసమ్మేళనంలో ఇందులో రాష్ట్రవ్యాప్తంగా కవులు పాల్గొని రాయలసీమ ప్రముఖులపై కవితాగానం చేసారు.ప్రారంభ సమావేశంలో అతిథిలుగా విచ్చేసిన జలసాధన సమితి అధ్యక్షుడు రామకుమార్ మాట్లాడుతూ అనంతపురం లాంటి వెనుకబడిన జిల్లాలలో కీలమైన హంద్రీనీవా కాలువల నిర్మాణం ప్రభుత్వం వెంటనే చేపట్టాలని కోరారు. కేంద్రసాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత ప్రముఖ రచయిత బండి నారాయణ స్వామి మాట్లాడుతూ సమైఖ్యాధ్ర మత్తులో తరతరాలుగా రాయలసీమ మోసపోతూనే ఉందని సీమ సాహిత్యరంగంలో మరింత చలనం రావాలని కోరారు. ప్రముఖ రచయిత శాంతి నారాయణ మాట్లాడుతూ సీమ జీవితంలోని సంక్లిష్టతలను కవులు రచయితలు మరింత పదునుగా రికార్డు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యావంతుల వేదిక అరుణ్, రత్నం, మానవత అమరనాథరెడ్డి, లోచర్ల విజయభాస్కరరెడ్డి , ఈశ్వరరెడ్డి తదితరులు ప్రసంగించారు. మల్లెల నరసింహ మూర్తి గారి మాకు నదికావాలి పుస్తకాన్ని, కడప రామాంజినేయులు గారి సద్దకంకి పుస్తకాన్ని ఆవిష్కరణ చేసారు. తిమ్మాపురం బాలకృష్ణారెడ్డి, మెట్టుపల్లె సుదర్శనరెడ్డిల స్మారకార్ధంకంగా జరిగిన ఈ కవిసమ్మేళనంలో భాగంగా రాయలసీమ జీవితం ఉట్టి పడేలా చిత్రకళా ప్రదర్శన కూడా కొనసాగింది. కవిసమ్మేళనంలో ఏలూరు యంగన్న, సడ్లపల్లి చిదంబరరెడ్డి, కల్లూరు ఆనందరావు, దామోదరరెడ్డి, నబీరసూల్ తదితర సీనియర్ కవులు పాల్గొన్నారు. కవులందరినీ ఘనంగా సత్కారం చేసారు. రాయలసీమ సాంస్కృతిక వేదిక కన్వీనర్ డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డి కార్యక్రమం సమన్వయం చేసారు. వేదిక సభ్యులు రవికుమార్, నిర్మల, లోకన్న, నాగేశారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిలో అంగరంగ వైభవంగా గిరిప్రదక్షిణ



ప్రత్యేక రథంపై ఆశీనులై నగర వీధుల్లో భక్తులననుగ్రహిస్తూ ఆలయానికి చేరుకున్న స్వామి అమ్మవార్లు



జయప్రద, శ్యామలా దేవిలకు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 15, ప్రభాత'వార్త' :** ప్రతి పౌర్ణమి పర్వదినాన వేడుకగా నిర్వహించే గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని ఆదివారం మార్గశిరమాసం పౌర్ణమి సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు ఆదిదంపతుల ముందు భజనలు, కోలాట ప్రదర్శనలు, నృత్యాలు ప్రదర్శిస్తూ ఇంద్రకీలాద్రికి గిరి ప్రదక్షణ చేశారు. ఇఓ కెఎస్ రామారావు ముందుగా ఇంద్రకీలాద్రి పాత గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాత, శ్రీ గణపతి స్వామివార్లకు పూజాదికాలు జరిపిన అనంతరం టెంకాయలు కొట్టి గిరి ప్రదక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తబృందాలు ప్రదర్శించిన గజకర్ణ, గోకర్ణ, టక్కు, టమార, పలు దేవతా మూర్తులతో కూడిన ప్రదర్శనలు ఆద్యంతం భక్తిపారవశ్యాన్ని నింపుతూ గిరి ప్రదక్షణ వైభవంగా జరిగింది. శ్రీ స్వామి అమ్మవార్లకు దారిపొడవునా ఆయా ప్రాంత ప్రజలు మంగళహారతుల స్వాగతం పలుకుతూ టెంకాయలు, పూలు పలు పూజా ద్రవ్యాలను సమర్పించి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా రథం ముందు ప్రదర్శనలతో అలరించిన కళాకారులను ఇఓ అభినందించి వారికి దుర్గమ్మవారి ప్రసాదాలు, చిత్రపటం అందించారు. - లోకరక్షణార్ధం సూర్యోపాసన: దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం సందర్భంగా సూర్యోపాసన సేవను నిర్వహించారు. ఆదిత్యహృదయం, సూర్యాష్టకం, అరుణపారాయణం, సూర్యనమస్కారాలు తదితర మంత్రపఠనాల నడుమ పూజాదికాలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. -దుర్గమ్మసేవలో విఐపిలు: దుర్గమ్మవారిని ఆదివారం ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు, మాజీ రాజ్యసభ్య ఎంపి జయప్రద, మాజీ కేంద్రమంత్రి కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి ఆదివారం దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు. - ఆద్యంతం రసభరితంగా భక్తిసంగీతం: దుర్గమ్మ ఆలయంలో ఆదివారం విజయవాడకు చెందిన ఆరాద్య అకావమి ఆఫ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్‌కు చెందిన యేలేశ్వరపు ఉషా మాధురి నేతృత్వంలో గజాననయుతం, లింగాష్టకం, వరలీలగానలోల, అన్నపూర్ణాదేవి, గరుడగమన, చక్కనితల్లికి, నగుమోము గలవాని, అయిగిరి నందిని, కలిగే నీదే కైవల్యము, శివశివమహాదేవ అంటూ ఆద్యంతం రసభరితంగా కీర్తనలను ఆలపించి భక్తులను ఆకట్టుకున్నారు.

# మాదిగ దాసుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

## జాతీయ ఎస్సీ కమీషన్ చైర్మన్ కిషక్షర్ మక్వినాకి మాదిగదాసు



జాతీయ ఎస్సీ, ఎస్‌టి కమీషన్ చైర్మన్ కిషోర్ మక్వినాను సత్కరిస్తున్న దృశ్యం

**విజయవాడ, డిసెంబర్ 14, ప్రభాత'వార్త' :** ఎస్సీ సామాజిక వర్గంలో ఉప కులంగా వున్న మాదిగ దాసుల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ కమీషన్ చైర్మన్ కిషక్షర్ మక్వినాకి మాదిగదాసు జాతీయసంక్షేమ సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. విజయవాడలో ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబూ జగజ్జీవన్‌రాం ఐక్యతా భవన్లో కలిసి ఈ మేరకు వినతిని అందించారు. కిషోర్ మక్వనాని కి దుశ్శాలువా, పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. మాదిగదాసు సంక్షేమ సంఘం అధ్యక్షుడు మంగళగిరి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తహసీల్దార్ స్థాయిలో తమకు కులధృవీకరణ పత్రం ఇవ్వాలన్నారు. తన దృష్టికి తెచ్చిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి అమలు చేయడానికి కృషి చేస్తానని మక్వనాని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు తాళ్ళూరి విష్ణువి, సహాయకార్యదర్శి టి హనుమంతరావు, సభ్యులు ఎం రమణ, టి అంకినీడు ప్రసాద్, టి ప్రవీణ్, ఎం పవన్‌కుమార్ దాసు, బి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# పౌర్ణమి పూజలకు కదలి వచ్చిన భక్త జనం



శివయ్య దర్శనానికి క్యూలైన్లలో నిరీక్షిస్తున్న భక్తులు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 15 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిట కిట లాడింది. పౌర్ణమి ఆదివారం రావటంతో భక్తుల తాకిడి అధికమైంది. సాధారణంగా అమావాస్య, పౌర్ణమిలు ఆదివారం వస్తే భక్తులు తండోపతండాలుగా కదలి రావటం ఆనవాయితి. ఆదివారం పౌర్ణమి రావటంతో కిట కిట లాడింది. ఇక దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది దర్శనం చేసుకున్నట్లు ఇఓ డి.బాపిరెడ్డి సారధ్యంలో వచ్చిన భక్తులకు సుదర్శనం ఏర్పాటు చేసారు. ఆలయంలో వచ్చిన భక్తుల వాహనాలతో పరిసరాలు కళ కళ లాడాయి. భక్తులు ఇబ్బంది పడకుండా నిత్యాన్న ప్రసాదంలో భోజన వసతి కల్పించారు. ఎటు చూసినా వాహనాలే శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ఆదివారం భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు.దాంతో ఆలయం కిట కిట లాడింది.ఇక వారు వచ్చిన వాహనాలు సన్నిధివీధిలో బారులు తీరాయి. మాస్టర్‌ప్లాన్ కోసం సేకరించిన స్థలం అంతా పార్కింగ్‌కు సరిపోయింది.రాజగోపురం పక్కన దిగువ సన్నిధివీధిలోనూ,సన్నిధివీధిలో దేవస్థానం పార్కింగ్‌లో విచ్చల విడిగా వ్యాపారం జరిగింది.ఇక్కడ నుంచి దళారుల సంస్థానం ప్రారంభం అవుతుంది. అంచనాలకు మించి అభిషేకాలు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుడు అబిషేక ప్రియుడంటారు. ఆదివారం అంచనాలకు మించి భక్తులు రావటంతో వారి సంతృప్తి కోసం అభిషేకం టిక్కెట్లు విచ్చల విడిగా జారి చేస్తున్నారు. రాహుకేతుదదోష నివారణ పూజలు సుమారు 5వేలకు చేరింది, దేవస్థానం అయితే వచ్చిన భక్తులను అసంతృపికి గురి కాకుండా దర్శనాలు,అభిషేకాల్లో అవకాశం కల్పించారు. ఆదివారం పూజలు,అభిషేకాలు: దర్శన టిక్కెట్లు వివరాలు ఇలా ఉన్నాయి. రూ.200లుచెల్లించి ప్రవేశించిన వారు 3575మంది కాగా రూ.200ల టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 3015 మంది ఇక రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్న వారి వివరాలను దేవస్థానం విడుదల చేసింది. రూ.500లు చెల్లించిన వారు 2617, రూ.750ల టిక్కెట్లు ద్వారా 1093 రూ.1500 టిక్కెట్లు ద్వారా 364, రూ.2500ల టిక్కెట్లు ద్వారా 262,రూ.5వేల టిక్కెట్లు 81 మంది పూజలు జరిపించుకున్నారు. రుద్రాభిషేకాలు 95,మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం 50 గోపూజలు 39 జరిగాయి. తలనీలాలు సమర్పించుకున్న వారు 38 మంది ఇక ప్రసాదాల అమ్మకాలు 23వేలు అమ్మకాలు జరిగినట్లు వివరించారు.

# డ్రోన్‌ల ద్వారా తక్కువ మ్యాన్ పవర్‌తో ఎక్కువ ప్రదేశాల్లో పోలీసింగ్ : సిపి రాజశేఖరబాబు

## - స్వర్ణాంధ్ర 2047 సాకారమయ్యేలా సహకరిద్దామన్న ఎంపి కేశినేని చిన్ని



**విజయవాడ క్రైం,డిసెంబరు 15,ప్రభాతవార్త** డ్రోన్‌ల ద్వారా తక్కువ మ్యాన్ పవర్‌తో ఎక్కువ ప్రదేశాల్లో పోలీసింగ్‌ను నిర్వహించవచ్చని విజయవాడ సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. ఆదివారం పోలీస్ కమాండ్ కంట్రోల్‌లో సిపి రాజశేఖరబాబు అథ్వర్యంలో కమీషనరేట్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లకు డ్రోన్‌లను అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన సిపి రాజశేఖరబాబు మాట్లాడుతూ దేశంలోనే ఎన్టీఆర్ జిల్లా పోలీసు ఒక మైలురాయిగా నిలబడబోయే క్లౌడ్ పెట్రోలింగ్ అనే కొత్త కాన్సెప్ట్‌తో విజయవాడ నగర పోలీసు కమీషనరేట్ ముందుకు రావడం జరుగుతుందన్నారు. రెండు రోజుల క్రితం సిఎం 2047 విజన్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించారని, డ్రోన్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా ఏది అంటే ఆంధ్రప్రదేశ్ అని చెప్పాలని, అన్నీ సర్వీసులలో డ్రోన్ వినియోగం పెరగాలని, పోలీసింగ్‌లో డ్రోన్ వినియోగం పెరగాలని పేర్కొన్నారన్నారు. ముఖ్యంగా పోలీసింగ్‌లో లైవ్ డ్రోన్ ట్రాఫిక్ సర్వేలెన్స్,క్రైం సీన్ సర్వేలెన్స్ , అల్లర్లు చేసేవారిని చెదరగొట్టడానికి డ్రన్ టియర్ గ్యాస్ ఉపయోగించవచ్చన్నారు. వనరబుల్ ప్రదేశాలను గుర్తించడం జరిగిందని, ఆ ప్రదేశాల మ్యాపింగ్‌లను డ్రోన్‌కు అనుసంధానం చేయడం ద్వారా అవే ట్రాక్ చేసుకుంటూ ఆయా ప్రదేశాలకు తిరిగి అక్కడి సమాచారాన్ని ఇక్కడ కమాండ్ కంట్రోల్ నుండి చూడచ్చన్నారు. పోలీసులు కనిపించకపోయినా పోలీసింగ్ కనిపించాలని, దీని ద్వారా తక్కువ మ్యాన్‌పవర్‌తో ఎక్కువ ప్రదేశాల్లో పోలీసింగ్ నిర్వహిచవచ్చన్నారు.ఎంపి కేశినేని శివనాథ్(చిన్ని) 10 డ్రోన్‌లను పోలీస్ శాఖకు ఇవ్వడం,మరి కొంత మంది దాతలు మరో 15 డ్రోన్‌లను ఇచ్చి సహకరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. 500 మంది మహిళా సచివాలయ పోలీసులకు అందరికి డ్రోన్ పైలెటింగ్‌పై శిక్షణనివ్వడం జరుగుతుందని,ఈ క్రమంలో ఇప్పటికీ 100 మందికి మహిళా పోలీసులకు డ్రోన్ పైలెటింగ్‌పై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మున్సిపల్ కమీషనర్ మేము కలిసి నగరంలో ట్రాఫిక్ ఎందుకు ఇంత పెరుగుతుందని ప్రి జొక్షన్‌లో అస్త్రం అనే ఏఐ అనే ఆర్టిఫిషియల్ టూల్‌ను ఉపయోగించి ట్రాఫిక్‌ను నియంత్రించడం ద్వారా అక్టోబరు నెలలో 119గా వచ్చిన కంజెక్షన్‌ను ఈ టూల్ 72కు తీసుకురాగలిగామన్నారు.

## పర్యావరణ మైనింగ్, సోలార్ అమలులో

# సింగరేణికి ప్రతిష్టాత్మక ఎనర్షియా అవార్డు

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** పర్యావరణహిత సుస్థిర మైనింగ్ తో పాటు సంప్రదాయేతర విద్యుత్ రంగంలో కూడా విశేషమైన సేవలు అందిస్తున్నందుకు గుర్తింపుగా సింగరేణికి జాతీయ స్థాయిలో మరో ప్రతిష్టాత్మక అవార్డు దక్కింది. దేశంలోనే అత్యుత్తమ కంపెనీగా ఎనర్షియా ఫౌండేషన్ అవార్డు లభించింది. ఈ అవార్డును ఈనెల 20వ తేదీన ఎనర్షియా ఫౌండేషన్ వారు విశాఖపట్నంలో నిర్వహించే తమ జాతీయ స్థాయి 17వ బహుమతి ప్రదానోత్సవ వేడుకలలో సింగరేణికి అందజేయనున్నారు. దక్షిణాసియాలో సుస్థిర ఇంధన, పునరుద్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించడంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్న సంస్థలను ఎనర్షియా ఫౌండేషన్ వారు ఎంపిక చేసి ప్రతీ ఏడాది పురస్కారాలను ప్రదానం చేస్తూ ప్రోత్సహిస్తున్నారు. ఈ ఏడాది ఇండియాస్ బెస్ట్ అండ్ మోస్ట్ సస్టేనబుల్ కోల్ మైనింగ్ ఆపరేటర్ విత్ రెన్యూవబుల్ ఎనర్జీ అడాప్షన్ కేటగిరీలో సింగరేణిని అత్యుత్తమ సంస్థగా ఎంపిక చేశారు.

పర్యావరణ హిత మైనింగ్ కు పెద్దపీట వేస్తూ సుస్థిర మైనింగ్‌ను విజయవంతంగా నిర్వహించటమే కాకుండా సంప్రదాయేతర ఇంధన వనరుల్లో ఒకటైన సోలార్ విద్యుత్తు ఉత్పాదనను చేపట్టి విజయవంతంగా ముందుకు వెళ్తున్న సింగరేణి సంస్థను ఈ రంగాలలో జాతీయస్థాయిలో అత్యుత్తమ సంస్థగా తమ అవార్డుల కమిటీ నిర్ణయించిందని అవార్డు కమిటీ జ్యూరీ కన్వీనర్ శ్రీ ఆర్.త్యాగరాజన్ అయ్యర్ పేర్కొన్నారు. అలాగే ఒడిశాలో నైనీ బొగ్గు గనికి అనుబంధంగా పర్యావరణహితంగా 1600 మెగావాట్ల అత్యాధునిక సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ చేపట్టే ప్రతిపాదన, రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ ఏర్పాటుకు సిద్ధం కావడం, భారీ జలాశయాల్లో ఫ్లోటింగ్ సోలార్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుండటం, కార్బన్ డై యాక్సైడ్ నుంచి మిథనాల్ తయారీ తదితర చర్యలతో పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఆరు కోట్ల కు పైగా మొక్కలు నాటడమే కాక వాటిని వనాలుగా పెంచుతోందన్నారు. అలాగే పర్యావరణహిత మైనింగ్ పద్ధతులైన సర్ఫేస్ మైనర్, కంటిన్యూయస్ మైనర్, ఇన్ పిట్ క్రషర్ అండ్ కన్వేర్ టెక్నాలజీ వంటి సాంకేతికతలను బొగ్గు ఉత్పత్తిలో వినియోగిస్తూ ఆదర్శ కంపెనీగా నిలుస్తోందన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఇప్పటికే 245 మెగావాట్ల సామర్థం గల సోలార్ ప్లాంట్లను పలు ఏరియాలో ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తోందని, తద్వారా తన థర్మల్ విద్యుత్ వినియోగాన్ని సగానికి పైగా తగ్గించుకొని పర్యావరణకు దోహదపడుతోందని కొనియాడారు.

# రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తోన్న బిజెపి

## సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి) డిసెంబరు 15, ప్రభాతవార్త:** భారతీయులు విశ్వమానవులని, వారిని ఒక్కటిగా ఉంచగలిగింది మన రాజ్యాంగమేనని దానిని కాపాడుకోవడం భారతీయుల తక్షణ కర్తవ్యం కావాలని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి వి రాఘవులు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్)

సీనియర్ నాయకుడు అక్షయ కుమార్ దత్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాఘవులు ప్రధాన వక్తగా పాల్గొని స్మారకోపన్యాసం చేశారు. టిఎస్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాఘవులు మాట్లాడుతూ అక్షయకుమార్ దత్ విశ్వ మానవుడని కొనియాడారు.

# మంచు ఫ్యామిలీలో మళ్లీ వివాదం

## జనరేటర్‌లో పంచదార పోయించి, విద్యుత్ సరఫరా నిలిపివేశారని మనోజ్ ఆరోపణ



**హైదరాబాద్ (సరూర్‌నగర్), డిసెంబరు 15, ప్రభాతవార్త:** తెలుగు సినీ పరిశ్రమలో ప్రముఖ సినీ నటుడు, నిర్మాత మంచు మోహన్‌బాబు కుటుంబంలో వివాదాల పరంపర ఇంకా కొనసాగుతూనే ఉంది. గత కొన్ని రోజులుగా రచ్చకెక్కిన వీరి కుటుంబ గొడవల వ్యవహారాలు ఇంకా సద్దుమణిగినట్లు లేదు. తాజాగా మంచు ఫ్యామిలీలో మరో చిచ్చు రేగింది. జల్‌పల్లిలోని తమ ఫాం హౌస్‌లో డీజిల్ జనరేటర్‌లో చక్కెర పోసి ప్రమాదం సంభవించే పరిస్థితి తీసుకొచ్చారని మోహన్‌బాబు రెండవ కుమారుడైన మంచు మోహన్‌బాబు ఆదివారం సాయంత్రం విడుదల చేసిన ప్రెస్ రిలీజ్ సంచలనమైంది. ఈ విషయమై సంబంధింత పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన వెల్లడించడం మంచు కుటుంబంలో మళ్ళీ కాకరేపింది. శనివారం రోజు తన తల్లి నిర్మలా దేవి పుట్టిన రోజు సందర్భంగా తాను ఏర్పాట్లు చేశాననీ అదే రోజు తాను సినిమా షూటింగ్ నిమిత్తం బయటకు వెళ్తే తన సతీమణి కుమారుడి స్కూల్ ఈవెంట్‌కు హాజరయ్యారని మనోజ్ వెల్లడించారు. అయితే తన తల్లికి బర్త్ డే కేకు ఇచ్చే నెపంతో ఫాంహౌస్‌లోకి తన అనుచరులు, కొంత మంది బౌన్సర్లతో మంచు విష్ణు వచ్చి అక్కడ ఉన్న డీజిల్ జనరేటర్లలో పంచదార పోయించాడని ఆరోపించారు. అంతే కాకుండా అక్కడి నుండి విష్ణు వెళ్లే క్రమంలో తన వ్యాయామ కోచ్‌ను బెదిరించడమే కాకుండా ఇంటి వద్ద పని చేసే వారిని పంపించేశాడని తెలిపారు. ఇదిలా ఉండగా శనివారం రాత్రి డీజిల్ జనరేటర్‌లో సమస్య ఏర్పడి అంతరాయం కలగడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యామని మనోజ్ పేర్కొన్నారు. జనరేటర్ నుండి విద్యుత్ సరఫరాలో తీవ్ర హెచ్చు తగ్గులు కలిగి ఇబ్బందులు కలగడంతో తన తల్లి, భార్య, తొమ్మిది నెల పాప, బంధువులు అంతా తీవ్ర ఇబ్బందులకు గురయ్యామని మనోజ్ తెలిపారు. జనరేటర్ సమీపంలోనే వాహనాలు, గ్యాస్ సిలిండర్లు ఉండడంతో వల్ల అగ్ని ప్రమాదం సంభవించే అవకాశం ఉందని హైరానా పడ్డామని ఆయన పేర్కొన్నారు. తమను అంతం చేయడానికి కుట్రే చేశారని మనోజ్ సంచనల ఆరోపణలు చేశారు. తన సోదరుడు విష్ణు, ఆయన అనుచరులు కలిసి ఈ పన్నాగం పన్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయమై తాను సాయంత్రం పహాడీషరీఫ్ పిఎస్‌కు వెళ్ళి ఫిర్యాదు చేసి సమగ్ర దర్యాప్తు చేయాలని పోలీసులను కోరనున్నట్లు తెలిపారు.

**వారం నుండి రోజుకో వివాదం..**

దాదాపు వారం రోజుల నుండి మంచు కుటుంబంలో రోజుకో వివాదం తలెత్తడం గమనార్హం. ఈ నెల 8వ తేదీ ఆదివారం ఉదయం తనపై దాడి జరిగిందనీ.. తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని మరుసటి రోజు సోమవారం సాయంత్రం పహాడీషరీఫ్ ఠానాకి వచ్చి మెడికో లీగల్ రిపోర్ట్‌తో సహా మోహన్‌బాబు రెండవ కుమారుడు మంచు మనోజ్ లిఖితపూర్వక ఫిర్యాదు చేసినప్పటి నుండి సదరు మంచు కుటుంబంలో వివాదాలు పూటకో మలుపు తిరుగుతున్నాయి. అదే రోజు సాయంత్రం మోహన్‌బాబు రాచకొండ పోలీస్ కమీషనర్‌కు లేఖ ద్వారా తనకు తన కుమారుడు మనోజ్ అతని భార్య మౌనిక, వారి మనుషుల నుండి ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేయడం సంచలనమైంది. ఆ తర్వాత మోహన్‌బాబు మొదటి కుమారుడు మంచు విష్ణు దుబాయి నుండి రావడం.. ఫాం హౌస్‌లో విష్ణు, మనోజ్‌లకు చెందిన బౌన్సర్ల మధ్య ఘర్షణ పూరిత వాతావరణం చెలరేగడం ఉద్రిక్తతకు దారి తీసింది. ఆ తర్వాత మోహన్‌బాబు తన ఫాంహౌస్‌లో అగ్రహోదగ్రుడై కవరేజీకి వచ్చిన విలేకరి మైక్ లాక్కొని దాడి చేయడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాశంమైంది. దీంతో మోహన్ బాబుపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేయడం జరిగింది. అయితే జరిగిన సంఘటనపై చింతిస్తూ మోహన్‌బాబు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విలేకరి వద్దకు వెళ్లి విచారం వ్యక్తం చేసిన కొన్ని గంటలకే మంచు కుటుంబంలో మరో వివాదం తలెత్తడం కొసమెరుపు. హైదరాబాద్ నగర శివార్లలోని పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధి కిందకు వచ్చే జల్‌పల్లి ప్రాంతంలో నున్న మంచు ఫాంహౌస్ కేంద్రంగా వారి కుటుంబంలో కొన్ని రోజులుగా గొడవలు, ఘర్షణలు తరచూ జరుగుతుండడం పోలీసులకు, మీడియాకు తలనొప్పి వ్యవహారంగా మారుతోంది. వీరి సమస్యలకు ఎప్పుడు ముగింపు పలుకుతుందోననే చర్చ సర్వత్రా జరుగుతున్నది.

# ప్రభుత్వానికి, పార్టీకి వారధిగా పిసిసి ఛీఫ్ మహేష్‌కుమార్



ఆదివారం గాంధీభవన్‌లో మహేశ్‌కుమార్‌గౌడ్ పిసిసి చీఫ్‌గా బాధ్యతలు చేపట్టి 100 రోజులు పూర్తయిన సందర్భంగా సంబరాలు చేస్తున్న దృశ్యం

## పగ్గాలు చేపట్టి 100 రోజులైన సందర్భంగా గాంధీభవన్‌లో సంబరాలు

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వంకు కాంగ్రెస్ కార్యకర్తకు మధ్య వారధిగా టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ వ్యవహరిస్తూ కాంగ్రెస్ సిద్ధాంతాలను పాలనలో ప్రతిబింబించేలా చర్యలు తీసుకొంటున్నారని నాంపెల్లి అసెంబ్లీ ఇన్‌చార్జీ ఫిరోజ్‌ఖాన్ తెలిపారు. ఆదివారం గాంధీ భవన్‌లో టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ పార్టీ బాధ్యతలు స్వీక రించి వందరోజులైన సందర్భంగా సంబరాలు జరిపారు. మిఠాయిలు పంచిపెట్టారు. బాణ సంచాను కాల్చి సంబురాలు చేసుకున్నారు. రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, సోనియాగాంధీ, రేవంత్‌రెడ్డి, మహేష్ కుమార్‌లకు అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఫిరోజ్‌ఖాన్ మాట్లాడుతూ మంత్రులతో ముఖాముఖి కార్యక్రమాన్ని ప్రారం భించి గాంధీభవన్‌కు వస్తే సమస్యలు పరిష్కరించు కోవడానికి వీలవుతుం దనే నమ్మకం కల్పించారు. సామాన్యుడికి మంత్రులను కలిపే బాధ్యతను తీసుకొన్నారని ఫిరోజ్ చెప్పారు. అంతే కాదు కాంగ్రెస్ కార్యకర్తకు విలువపెరిగేలా టిపిసిసిచీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చేశారని కార్యకర్త ప్రాధాన్యత ఉంటే ఎంతో ఉత్సాహంగా పార్టీకోసం పనిచేస్తారని ఆయన చెప్పారు. బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా గొప్ప విజయం నమోదు చేసుకొంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. మహేష్ సంస్థాగతంగా పార్టీ బలోపే తానికి జిల్లా పర్యటన చేయడం ప్రారంభించడంతో క్షేత్రస్థాయిలో కార్యకర్తలు కూడా చైతన్యంగా పనిచేస్తున్నారని ఆయన తెలిపారు.

# త్వరలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి నియామకం

## ఆ రేసులో నేను లేను : బండి సంజయ్

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని పార్టీ అధిష్టానం త్వరలో ఖరారు చేయనుంది. ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షుడిగా, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి కొనసాగుతున్నారు. అయితే రెండు బాధ్యతల నేపథ్యంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేయాలని గతంలోనే కిషన్‌రెడ్డి సూచించారు. ప్రస్తుతం కొత్త అధ్యక్షుడిగా ఎంపికపై అధిష్టానం దృష్టిసారించింది. త్వరలో కొత్త అధ్యక్షుడి ఎంపి పూర్తవుతుందని పార్టీ నేతలు అంటున్నారు. అధ్యక్షుడి ఎంపిక ఉత్కంఠకు తెర పడత నుంది. అధ్యక్షుడి మార్పు ఉంటుందని పార్టీలో ఎప్పటినుంచో చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే అధ్యక్షుడి ఎంపికపై అధిష్ఠానం ఒక అంచనాకు వచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కొత్త అధ్యక్షుడు ఎవరు అనే ఉత్కంఠకు అతిత్వరలోనే తెరపడనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఈటల రాజేందర్, డికె అరుణ, రఘునందన్ రావుతో పాటు బండి సంజయ్ పేరు కూడా వినిపిస్తోంది. తాజాగా.. ఈ వార్తలపై బండి సంజయ్ స్పందించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర కొత్త అధ్యక్షుడి రేసులో తాను లేనని స్పష్టం చేశారు. తనకు పార్టీ నాయకత్వం అంతకంటే పెద్ద బాధ్యతలు అప్పగించిందని అన్నా రు. ఆ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నాకు మళ్లీ రాష్ట్ర పార్టీ పగ్గాలు ఇస్తారనేది ఊహాగానాలే అని కొట్టిపారేశారు. కొన్ని శక్తులు కావాలనే ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు. వ్యక్తిగతంగా తనకు, పార్టీకి రెండిండికి నష్టం చేయడమే వారి లక్ష్యం అన్నారు. పార్టీ అధ్యక్షుడి విషయంలో హై కమాండ్ ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. బిజె పిలో సమిష్టి నిర్ణయం తీసుకున్న తర్వాతనే ప్రకటన చేస్తారని తెలిపారు. హైకమాండ్ నిర్ణయానికి అందరం కట్టుబడి ఉంటామని వెల్లడించారు. ఈ విషయంలో మీడియా సహకరించాలన్నారు. మరోవైపు ఈటల రాజేందర్, డికె అరుణ, రఘునందన్‌రావులు పార్టీ అధ్యక్ష పదవి కోసం తీవ్రప్రయత్నాలు చేస్తున్నారు. నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్‌సైతం కేంద్రంలో ఉన్న ఒక ముఖ్య నేత సహాయంతో ప్రయత్నాలను ముమ్మరం చేశారు. తెలంగాణలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. స్థానిక సంస్థలలో పాతుకుపోతే వచ్చే ఎన్నికలలో సత్తా చాటలన్నది బిజెపి లక్ష్యం. ఎన్నికలతో పాటు కాంగ్రెస్‌ను, బిఆర్ఎస్‌ను ధీటుగా ఎదుర్కొనే నాయకుడు ఎంపిక చేయాల్సిన బాధ్యత అధిష్ఠానంపై ఉంది. అందుకే అధ్యక్షుడి ఎంపిక విషయంలో అధిష్ఠానం ఆచితూచి అడుగులు వేస్తుంది. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి రాష్ట్రంలో బలపడడంతో పాటు అధికారమే లక్ష్యంగా ముందుకు వెళ్లాల్సి ఉండడంతో బలమైన, సమర్థవంతమైన నేతను ఎంపిక చేస్తుందని పార్టీ నేతలు అంటున్నారు. త్వరలో కొత్త అధ్యక్షులు వస్తారని పార్టీలు అంటున్నారు.



ఆదివారం సోమాజిగూడలోని యశోద ఆస్పత్రికి వచ్చిన చికిత్స పొందుతున్న జర్నలిస్టు రంజిత్‌కుమార్‌ను కలిసి పరామర్శించిన మోహన్‌బాబు, ఆయన కుటుంబసభ్యులు

# దాడి ఘటనలో గాయపడిన రిపోర్టర్‌కు సినీనటుడు మోహన్‌బాబు క్షమాపణ

## యశోదా ఆస్పత్రిలో కలిసిన మంచు కుటుంబసభ్యులు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), డిసెంబరు 15, ప్రభాతవార్త:** ఒనటీవీ చానల్‌కు చెందిన రిపోర్టర్‌పై దాడి సంఘటనలో సినీనటుడు మోహన్‌బాబు దిగి వచ్చారు. గాయపడిన రిపోర్టర్‌కు క్షమాపణ చెప్పడంతోపాటు టివి చానల్‌కు కూడా బహిరంగంగా క్షమాపణ తెలిపారు. మోహన్‌బాబు నివాసం వద్ద చోటు చేసుకున్న కుటుంబ తగాదా విషయంలో సమాచారం కోసం వెళ్లిన టీవీ రిపోర్టర్‌పై మోహన్‌బాబు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రంజిత్ కుమార్‌ను తన కుమారుడు విష్ణుతోపాటు ఆయన కుటుంబసభ్యులు ఆస్పత్రిలో కలిసి క్షమాపణ తెలిపారు. ఆయన కుటుంబసభ్యులతో కూడా మాట్లాడారు.

# తబలా విద్వాంసుడు జాకిర్ హుస్సేన్ కన్నుమూత

## అమెరికా శాన్‌ఫ్రాన్సిస్కో ఆస్పత్రి ఐసియులో చికిత్స

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** ప్రముఖ తబలా వాద్యకారుడు జాకిర్ హుస్సేన్ తీవ్రఅస్వస్థతకు గురి కావడంతో రాజధాని నగరంలోని శాన్‌ఫ్రాన్సిస్కో ఆసుపత్రిలో చే రారు. ప్రస్తుతం ఆయన్ను ఐసి యులో చేరి చికిత్స పొందుతూనే కన్నుమూసినట్లు కుటుంబ సభ్యు లు తెలిపారు. ఆయన స్నేహితుడు ప్రముఖ వేణు విద్వాంసుడు రాకేష్ చౌరాసియా ఆదివారం వివరాలను వెల్లడించారు. 73 ఏళ్ల అమెరికా నివాసి అయిన తబలా వాద్య విద్వాంసుడు జాకిర్‌హుస్సేన్‌కు బిపి సంబంధిత ఆరోగ్యసమస్యలున్నాయని తెలుస్తోంది. శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఒక ఆసుపత్రిలో గుండెసంబంధిత సమస్యలతో గతవారంలోనే చేరినట్లు ఆయన స్నేహితుడు తెలిపారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఆయన్ను ఐసియులో ఉంచి చికిత్స అందించారు. ఆయన ఆరోగ్యపరిస్థితి విషమించ డంతో ఆదివారం రాత్రి పొద్దుపోయాక తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తబలా విద్వాంసుడు అల్లారఖా పెద్దకుమారుడయిన హుస్సేన్ తండ్రి అడుగుజాడల్లోనే నడిచారు.

# రైతులే వ్యవసాయ శాస్త్రవేత్తలు : మంత్రి సీతక్క

## వారికి సంపూర్ణ సహకారం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## పాంబండ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని హామీ

## మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న మంత్రులు



పరిగి మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో ప్రసంగిస్తున్న మంత్రి సీతక్క

**పరిగి, డిసెంబరు 15, ప్రభాతవార్త:** ఆదివారం పరిగి నియోజకవర్గంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క , ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి లు పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలు, పరిగి, కులకచ్చర్ల మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారంలో పాల్గొన్నారు.. ఉదయం కులకచ్చర్ల మండల పరిధిలోని పాంబండ దేవాలయ క్షేత్రాన్ని సందర్శించి, దేవాలయ పాలకమండలి నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు.. ప్రాచీనమైన పాంబండ దేవా లయ అభివృద్ధికి కృషి చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్క హామీ ఇచ్చారు. పాంబండ రామ లింగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పంచాయతీ రాజ్ మంత్రి అనసూయ సీతక్క, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి లు ప్రత్యేక పూజలు చేశారు.. అనంతరం పరిగి , కులకచ్చర్ల మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారంలో పాల్గొని వారు మాట్లాడుతూ .... రైతుల కన్నీటిని తూడ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ, రైతు బంధు పథకాలను చేపట్టి రైతులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం వచ్చే విధంగా రైతులు పంటలు సాగు చేయాలని , రైతులు పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధరను అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. రైతులు దొడ్డు బియ్యం కాకుండా సన్నబియ్యం పండించే రైతులకు క్వింటాలుకు అదనంగా 500 రూపాయల బోనస్ ను ప్రభుత్వం అందిస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# ఛత్తీస్‌గఢ్ ఆదివాసీ గ్రామాలపై డ్రోన్ దాడుల కలకలం!

## ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ జీవనం



**చర్ల, డిసెంబరు 15, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావో యిస్టులకు భద్రతా బలగాల మధ్య నిత్యం భీకర పోరు సాగుతుంది. మావోయిస్టుల ఉనికి తెలుసుకునేం దుకు అక్కడ పోలీసు అధికారులు డ్రోన్లను ఉప యోగిస్తున్నారు. మావోయిస్టుల స్థావరాలనే లక్ష్యంగా చేసుకొని డ్రోన్ దాడులకు పాల్పడు తున్నారు. ఈ డ్రోన్ దాడుల కారణంగా ఆదివాసి గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురౌతున్నా రు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం లోని సుక్మా, బీజాపూర్ జిల్లాలలో ఆదివాసి గ్రామాలపై భద్రతా బలగాలు నిత్యం డ్రోన్ రాకెట్ లాంచర్లతో దాడులు నిర్వహి స్తుండటంతో అక్కడి ఆదివాసీలు భయాందోళన నడుమ జీవనం సాగిస్తున్నారు. సుక్మా జిల్లా లోని రాయగూడెం బీజాపూర్ జిల్లా పామేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని గొమ్ముగూడెం గ్రామా లలో నూతనంగా ఏర్పాటు చేసిన బేస్ క్యాంపుల నుండి పెద్ద ఎత్తున రాత్రి పగలు తేడా లేకుండా డ్రోన్లు రాకెట్ లాంచర్లతో ఆదివాసి గ్రామాలపై దాడులకు పాల్పడుతున్నారని ఆదివాసీలు ఆందోళన చెందుతున్నారు. ఏకపక్షంగా వ్యవహరిస్తూ అడవులను ఆదివాసీలకు కాకుండా చేయ డం ఎంత వరకు సమంజసమని నిలదీస్తున్నారు. బాంబ్ దాడుల వల్ల పంట పొలాలు నాశనం అవుతున్నాయని వాపోతున్నారు. అత్యంత దారుణంగా గ్రామాలపై పడి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆదివాసీలు వాపోతున్నారు. మావోయిస్టులతో ఎటువంటి సంబంధాలు లేని వారిని సైతం బేస్ క్యాంపుల దగ్గరకు తీసుకువెళ్లి రోజుల తరబడి అదుపులో ఉంచి పోలీసులు నానా చిత్రహింసలకు గురి చేస్తున్నారని ఆయా గ్రామాల ఆదివాసీలు ఆరోపిస్తున్నారు. రాకెట్ లాంచర్లతో మరు భూమిని యుద్ధభూమిగా మారుస్తున్నారని స్వతంత్ర భారతావనిలో స్వేచ్ఛగా బ్రతకలేక గిరిజనులు నలిగిపోతు న్నారని ఆదివాసీ సం ఘాల నాయకులు ఆరోపి స్తున్నారు. అడవితల్లిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఆదివాసీలను కాపాడాలని కోరుతున్నారు.

# రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన విద్యుత్

## ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలకు నాణ్య మైన విద్యుత్తును నిరంతరాయంగా సరఫరా చేసేందుకు విద్యుత్తు శాఖ ప్రాధాన్యమిస్తోందని తెలంగాణ ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా అన్నారు. ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకూ జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాన్ని పురష్కరించుకుని ఆదివారం ఆయన మాట్లాడుతూ పరిశ్రమలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యుత్తు సరఫరా చేయడంపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. తద్వారా పెట్టుబడులు పెరిగి ఉద్యోగాల కల్పన, ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. కేంద్ర విద్యుత్తు శాఖ, ఎంఎన్ఆర్ మద్దతుతో, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా 2030 కల్లా 20 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనం, 2035 కల్లా 40 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వివరించారు. స్వయం సహాయక మహిళా సంఘాలు, టీజీరెడ్కో ద్వారా ఇందన సామర్థం, సంరక్షణలో సుస్థిరత సాధించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు వివరించారు. కాగా వాతావరణ మార్పులను సమర్థంగా ఎదుర్కోవడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ పిలుపునిచ్చింది. ఈ విషయంలో జాతీయ స్థాయి లో ఉద్యమంలా పనిచేయాలని, అన్ని భాగస్వామ్య పక్షాలు కలిసికట్టుగా ముందుకు సాగాలని పేర్కొంది. ప్రభుత్వాలు, పరిశ్రమలు, వ్యక్తులు ఇలా అన్ని వర్గాలు ఐక్యంగా పనిచేయాలని సూచించింది. అప్పుడే రోజురోజుకీ పెరిగిపోతున్న గ్రీన్ హౌస్ ఉద్గారాలు, అడవుల నరికివేత, కాలుష్యాన్ని ఎదుర్కోవడం సాధ్యమవుతుందని తెలిపింది.

# తెలంగాణ స్థూల ఉత్పత్తి రూ.15.02 కోట్లు

## రూ.1.9 లక్షల కోట్లు పెరిగిన జిఎస్‌డిపి

## స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియా నివేదిక వెల్లడి

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త :** వివిధ రంగాల్లో తెలంగాణ గణనీయంగా వృద్ధి సాధించింది. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ప్రస్తుత ధరలకు అనుగుణంగా తెలంగాణ జీఎస్డీపీ, వివిధ రంగాల వాటాల వృద్ధి బాగానే ఉందని ఆర్బీఐ గణాంకాలు చెబుతున్నాయి. తెలంగాణ స్థూల ఉత్పత్తి పదేళ్ల తర్వాత రూ.15 లక్షల కోట్లు దాటింది. అంటే దాదాపు మూడు రెట్లు పెరిగింది. రాష్ట్ర స్థూల ఉత్పత్తి 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.15,01,981 కోట్లకు చేరింది. అంతకుముందు ఏడాది 2022-23 లో అది రూ.13,11,823 కోట్లు ఉండగా, రాష్ట్రం ఏర్పడిన 2014-15లో రూ.5,05,848 కోట్లుగా ఉంది. అలాగే జీఎస్డీపీ గత ఆర్థిక సంవత్సరంలో రూ.1.9 లక్షల కోట్లుకు పెరగడం గమనార్హం. ఈ మేరకు స్టాటిస్టిటక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్-2024కు సంబంధించి ఆర్బీఐ తాజాగా విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. దీని ప్రకారం రెట్టింపు కంటే ఎక్కువగా వ్యవసాయ రంగం వృద్ధి చెందింది. నివేదిక ప్రకారం వ్యవసాయ రంగం పదేళ్లలో రెట్టింపు కంటే ఎక్కువగా నేవృద్ధిని నమోదు చేయడం విశేషం. 2014-15లో జీఎస్డీపీలో వ్యవసాయ రంగం వాటా రూ.41,706 కోట్లు ఉండగా, 2023-24 నాటికి రూ.1,02,359 కోట్లుగా నమోదయింది. జీఎస్డీపీలో సేవల రంగం తర్వాతి స్థానంలో పరిశ్రమల రంగం నిలిచింది. 2023-24లో పరిశ్రమల రంగ స్థూల ఉత్పత్తి రూ.2,05,399 కోట్లుగా నమోదయ్యింది. 2014-15లో ఇది రూ.88,792 మాత్రమే కావడం గమనార్హం. ఇక తయారీ, నిర్మాణ రంగాలు కూడా గత పదేళ్ల స్థూల ఉత్పత్తిలో చెప్పుకోదగిన వృద్ధిని నమోదు చేశాయి. తయారీ రంగం స్థూల ఉత్పత్తి 2014-15లో రూ.54,533కోట్లుండగా, 2023-24కు రూ. 1,23,325 కోట్లకు చేరింది.నిర్మాణ రంగం వాటా రాష్ట్రం ఏర్పాటయ్యే నాటికి రూ.27,786 కోట్లుంటే, 2023-24 నాటికి రూ.71,708 కోట్లకు చేరింది.



# అల్లు అర్జున్ ఏం ఘనకార్యం చేశారని పరామర్శలు?

## రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద, రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి

## ప్రాణపాయస్థితిలో ఉన్న శ్రీతేజ కుటుంబానికి పరామర్శ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 15, ప్రభాతవార్త:** హీరో అల్లు అర్జున్ ఏం ఘనకార్యం చేశారని అంతమంది వెళ్లి ఆయనను పరామర్శించారని రాష్ట్రమహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ళ శారద, రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి విమర్శించారు. అల్లు అర్జున్ నటించిన పుష్ప-2 చిత్రం విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజను నేరెళ్ల శారద, బండ్రు శోభారాణి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము ఈలలు వేసి..చప్పట్లు కొడితేనే మీరు హీరోలు, సెలబ్రెటీ అయ్యారనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. అల్లు అర్జున్‌ను పరామర్శిస్తున్న వారు, అదే ఆయన సినిమా విడుదల సందర్భంగా తొక్కిసలాటలో గాయపడి ప్రాణాపాయంలో ఉన్న బాలుడిని ఎందుకు పరామర్శించి మద్దతుగా నిలవట్లేదని ప్రశ్నించారు. 'మీకు ఒక న్యాయం, వీళ్ళకు న్యాయమా' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీతేజ కుటుంబానినికి తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ళ శారద మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో తొక్కిసలాటలో గాయపడ్డ బాలుడు శ్రీతేజను పరామర్శించామని, ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబం సహాయం కోరితే ప్రభుత్వం తరఫున తప్పకుండా ఆదుకుంటామని అన్నారు. తొక్కిసలాట ఘటనపై ప్రభుత్వం చట్టప్రకారమే చర్యలు తీసుకుందని, అందులో ఎలాంటి కక్షసాధింపు చర్యలు లేవని ఆమె స్పష్టం చేశారు. కాగా పుష్ప-2 చిత్రం ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో హీరో అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో ప్రవేశపెట్టగా కోర్టు పద్నాలుగు రోజుల రిమాండ్ విధించగా అల్లు అర్జున్‌ను చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఇదే సమయంలో తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడంతో అల్లుఅర్జున్ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ క్రమంలో జైలుకు వెళ్లి వచ్చిన అల్లుఅర్జున్ ఇంటికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు వెళ్లి బన్నీకి సంఘీభావం తెలుపుతున్నారు.

# ముగిసిన అరుణోదయ 50 వసంతాల సభలు




అరుణోదయ కళాకారులతో పాటలు పాడుతున్న విమలక్క

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 15, ప్రభాతవార్త:** అరుణోదయ 50 వసంతాల కార్యక్రమం ఆదివారం రెండో రోజు బాగ్‌లింగంపల్లి వివిఎస్టీ ఫంక్షన్ హాల్‌లో ప్రతినిధుల సభ నిర్వహించారు. కేంద్రం కాట్రగడ్డ శ్రీనివాస్ రావు పేరుతో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో మొదట కామ్రేడ్ మల్సూర్ అధ్యక్షతన ప్రభాకర్ సమన్వయం చేశారు. 'ప్రజా సాంస్కృతిక ఉద్యమంలో ఎదురవుతున్నసవాళ్లు' అనే అంశంపై అంబటి నాగయ్య సుదీర్ఘ ఉపన్యాసం చేశారు. సామ్రాజ్యవాదపు సంస్కృతి దాడిలో భాగంగా ఈనాటి వస్తువు వ్యవస్థ డిస్పోసల్ వ్యవస్థగా మారిన విధానాన్ని అది ప్రజలపై చూపుతున్న ప్రభావాన్ని సోదాహరణంగా వివరించారు. తర్వాత "సామ్రాజ్యవాద సాంస్కృతిక దాడిన నివారించడం ఎలా "?అనే అంశంపై భాస్కర్ నాయక్ సమన్వయంలో మోత్కూరు శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ప్రొఫెసర్ కొండా నాగేశ్వర రావు ఉపన్యాసించారు. అతి ప్రాచీన నాగరికతలైన సింధులోయ హరప్పా మొహంజోదారు నాగరికతల సంస్కృతిక విషయాలను వివరిస్తూ ఆనాటి మన ఆహారపు అలవాట్లను ధాన్యా గారాలను చరిత్ర ఏ విధంగా లెక్కించిందో కూడా గుర్తు చేశారు. అత్యంత ప్రాచీనమైన మన సంస్కృతిని బ్రాహ్మణీయ భావాజాలం ఫాసిజం పేరుతో ప్రస్తుతం మనపై ఏ విధమైన దాడిని జరుపుతుందో గుర్తు చేశారు. దానిని ప్రతిఘటించడం కోసం అరుణోదయ లాంటి సంస్థలు పనిచేస్తున్నాయంటే దాని వెనకాల ఒక సైతాంతిక దృక్పథం కలిగి ఉండటం అన్నారు. ఇదే సమావేశంలో ప్రజా కళా మండలి, విరసం, తమిళనాడు వారు పంపిన సందేశాలు చదవబడ్డాయి. భోజన విరామానం తరం సుధాకర్ అధ్య క్షతన నిర్వహించబడిన కార్యక్రమంలో కొంతమంది సౌహార్ద ప్రతినిధులు సందేశాలించారు. ఒక రచయిత్రి జూపాక సుభద్ర, మాస్టార్జీ, తాయమ్మ కరుణ, భూపాల్, మన్నారం నాగరాజు, జనర్దన్, కల్వకుర్తి రాములు పాల్గొన్నారు. సమావేశానంతరం ముంబాయి ఖిరాము పవర్‌ఖి (నిశాంత్ నాట్య మంచు) వారి చేతుల మీదుగా 'అరుణోదయం' సవనీర్ ఆవిష్కరించారు.

# తెలంగాణ వెనకబాటుకు బిఆర్ఎస్ పాలనే కారణం

## గడీల పాలనలో ప్రజలకు కన్నీరు మిగిల్చారు

## సోనియాగాంధీని విశ్వసించి ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టారు

## మాజీ సిఎం కెసిఆర్‌కు పిసిసి ఛీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ బహిరంగ లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పదేళ్లలో పాలనలో తెలంగాణ వెనుకబాటుకు గురైందని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ తెలంగాణ మాజీ సీఎం ప్రతిపక్ష నేత కే.చంద్రశేఖర్ రావు సుదీర్ఘ బహిరంగ లేఖ రాసి అందులో గత ప్రభుత్వవైఫల్యాలు, ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమాలను వివరిస్తూ ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వంపై అవాకులు చెవాకులు పేలడం మానుకోవాలని హితవు చెబుతూ ముగించారు.టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ లేఖాసారాంశం ఈ విధంగా ఉంది....." తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియా గాంధీ అని విశ్వసించిన ప్రజలు కాంగ్రెస్ కి అధికారం కట్టబెట్టారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక మీ పార్టీ నేతలు అసత్యాలను ప్రచారం చేస్తున్నారు. సెంటిమెంట్ పేరుతో రెండు దఫాలుగా అధికారంలోకి వచ్చిన మీరు గడీల పాలనతో ప్రజలకు కన్నీరు మిగిల్చారు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో ఉద్యమించిన మీరు పీఠమెక్కాక మాయమాటలతో పాలించారు. యువతకు ఉపాధి చూపకుండా మీ కుటుంబంకు రాజకీయా ఉపాధికల్పించుకొన్నారు. తెలంగాణ ఉద్యమదశ నుంచి మీరు యువతను బలిచేశారు. ఇంతెందుకు మీ అల్లుడు హరీశ్రావు పెట్రోల్ డబ్బాతో, అగ్గిపులతో డ్రామాలు చేసి అమాయక యువతను బలిదానాలవైపు ప్రోత్సహించారనేది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలోనే రాష్ట్రంలో దాదాపు 54 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి దేశంలోనే రికార్డు నెలకొల్పాం.టిజిపిఎస్‌సి అవినీతిమయం చేస్తే మేము ప్రక్షాళన చేసి నిరుద్యోగ యువతలో వ్యవస్థలమీద నమ్మకం కలిగేలా సంస్కరణ చేశామని ఆయన తెలిపారు. మీ కుటుంబ సభ్యులు , మీ పార్టీ నేతల కుట్రలను తిప్పి కొట్టి గ్రూపు 1 పరీక్షలను విజయవంతంగా నిర్వహించాం.

మీ అవినీతికి అజ్ఞానంకు నిలువెత్తు నిదర్శమైన కాళేశ్వరం ప్రాజెక్టు మీ కమీషన్ల కక్కుర్తిలో కుంగిపోయినా ఆనీటని వుపయోగించకుండానే తెలంగాణ రైతులు ఈ ఖరీఫ్ సీజన్లో 66.76 లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఉత్పత్తి చేసేలా సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదిఅని లేఖలో ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడే నాటికి రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్తోఉండగా.. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం రూ.7 లక్షల కోట్ల అప్పుతో ఉందనేది వాస్తవం కాదా..?అని ఆయన నిలదీశారు. ఉద్యమ సమయంలో ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని చెప్పిన మీరు? అధికారంలోకి వచ్చాక మీ కుటుంబ సభ్యులకే ఉపాధి కల్పించుకున్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు మీకు, మీ అనుచరులకు ఒక ఏటిఎంలా మారిందనేది అక్షరాల సత్యం వరంగల్లో రైతు డిక్లరేషన్త్ కట్టుబడి రూ.21 వేల కోట్లు రైతు రుణ మాఫీ చేశాం. రాష్ట్రంలో 25 లక్షల మంది రైతులు రుణమాఫీ సహాయం పొందడాన్ని మేము గర్వంగా భావిస్తున్నాం. ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం 42 లక్షలకుపైగా రైతులకు బీమా కవరేజీ కోసం రూ.1,433.33 కోట్ల ప్రీమియం చెల్లించింది. మహాలక్ష్మి పథకం తో ఏటా 3 వేల 500 కోట్ల రూపాయల లబ్ధి జరుగుతుంది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామన్న హామీ నిలబెట్టుకున్నాం. రూ.500 గ్యాస్ అందించి మాట నిలుపుకున్నాం. రాష్ట్రంలో ఏ ఈరెండు పథకాల వల్ల 50 లక్షల కుటుంబాలకు లబ్ధి జరుగుతుంది మూసీ పునరుజ్జీవనం, సుందరీకరణలో అవినీతి జరిగిందని మీ పుత్రరత్నం గగ్గోలు పెడుతున్నారు.



# 'డాకు మహారాజ్' నుంచి మొదటి గీతం విడుదల



**కథల ఎంపికలో** వైవిధ్యం చూపిస్తూ, ప్రతి చిత్రంతో ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తూ, వరుస భారీ విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, తన తదుపరి చిత్రం 'డాకు మహారాజ్'ను బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో చేస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.

కేవలం ప్రకటనతోనే 'డాకు మహారాజ్' పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ప్రచార చిత్రాలతో ఈ సినిమాపై అంచనాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా ఇటీవల విడుదలైన టైటిల్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. నందమూరి అభిమానులతో పాటు, సాధారణ ప్రేక్షకుల్లోనూ ఈ సినిమా చూడాలనే ఆసక్తి రోజురోజుకి పెరుగుతోంది. ఆ ఆసక్తిని రెట్టింపు చేస్తూ, ఇప్పుడు ఈ చిత్ర పాటల పండుగ మొదలైంది.

బాలకృష్ణ నటించిన గత మూడు చిత్రాలకు అద్భుతమైన సంగీతం అందించి, ఆ ఘన విజయాలలో కీలక పాత్ర పోషించిన తమన్ 'డాకు మహారాజ్'చిత్రానికి కూడా సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి 'ది రేజ్ ఆఫ్ డాకు' పేరుతో మొదటి గీతం విడుదలైంది. బాలకృష్ణ, తమన్ కలయిక అంటే, సంగీత ప్రియుల్లో ఉండే అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా, తమన్ ఈ పాటను అద్భుతంగా స్వరపరిచారు. 'డాకు మహారాజ్' పాత్ర తీరుని తెలియజేసేలా గీత రచయిత అనంత శ్రీరామ్ అర్థవంతమైన, శక్తివంతమైన సాహిత్యాన్ని అందించారు. "దేగ దేగ దేగ దేఖో వో దేఖో బేగా.. ఈ గుర్రంపై నరసింహం చేసే సవారి ఇదేగా" వంటి పంక్తులతో మరోసారి తన కలం బలం చూపించారు. ఇక గాయకులు భరత్ రాజ్, నకాష్ అజీజ్, రితేష్ జి. రావు, కె. ప్రణతి తమ అద్భుతమైన గాత్రంతో పాటకు మరింత అందం తీసుకొచ్చారు. లిరికల్ వీడియోలో బాలకృష్ణ మునుపెన్నడూ చూడని సరికొత్త అవతారంలో కనిపిస్తున్నారు. విజువల్‌గా అద్భుతంగా ఉంది. ప్రతి ఫ్రేమ్‌లో భారీతనం కనిపిస్తోంది. అలాగే ప్రగ్యా జైస్వాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భారీ యాక్షన్ సన్నివేశాలతో పాటు, బలమైన భావోద్వేగాలతో సినిమా అద్భుతమైన అనుభూతిని పంచనుందని లిరికల్ వీడియో స్పష్టం చేస్తోంది.

ఈ చిత్రంలో ప్రముఖ బాలీవుడ్ నటుడు బాబీ డియోల్‌తో పాటు ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, చాందిని చౌదరి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు విజయ్ కార్తీక్ కన్నన్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కళా దర్శకుడిగా అవినాష్ కొల్లా, ఎడిటర్‌గా నిరంజన్ దేవరమానే వ్యవహరిస్తున్నారు.

'డాకు మహారాజ్' చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా 2025, జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

## 'ఉల్లాసంగానే ఉత్సాహంగానే' టీజర్ లాంచ్



**లోకేష్ బాబు దాసరి,** శిరీష నులు హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ఉల్లాసంగానే ఉత్సాహంగానే'. ఈ సినిమాను శ్రీ మైత్రీ క్రియేషన్స్ పతాకంపై యార్లగడ్డ ఉమామహేశ్వరరావు నిర్మిస్తున్నారు. కేవీజీ రాజు దర్శకత్వం వహిస్తున్నారు. ఎండీ కలామ్, ఖదీర్ కో ప్రొడ్యూసర్స్‌గా వ్యవహరిస్తున్నారు. ఉల్లాసంగానే ఉత్సాహంగానే సినిమా టీజర్ లాంచ్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడుతూ, ఏ సినిమాకైనా మంచి ప్రమోషన్ చేయాలంటే పీఆర్‌ఓ బాగా పనిచేయాలి. ఈ సినిమాకు నివాస్ బాగా ప్రమోషన్ చేస్తున్నారు. కొత్త ప్రొడ్యూసర్ ఇండస్ట్రీకి వస్తే ప్యాషనేట్‌గా సినిమాలు నిర్మిస్తారు. ఉల్లాసంగానే ఉత్సాహంగానే టైటిల్ ఫ్రెష్‌గా ఉంది. టీజర్ ఆకట్టుకుంది. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా. అన్నారు. నటుడు జబర్దస్త్ ప్రవీణ్ మాట్లాడుతూ, ఉల్లాసంగానే ఉత్సాహంగానే సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ రాజు గారికి, ప్రొడ్యూసర్స్ కు థ్యాంక్స్. మా జబర్దస్త్ నుంచి వచ్చిన ఎంతోమంది హీరోలు, మంచి ఆర్టిస్టులు అయ్యారు. అలా నాకు కూడా ఈ చిత్రంతో మంచి పేరు దక్కుతుందని ఆశిస్తున్నా. అన్నారు. హీరో లోకేష్ బాబు మాట్లాడుతూ, ఉల్లాసంగానే ఉత్సాహంగానే సినిమాలో హీరోగా నటించే అవకాశం ఇచ్చిన మా రాజు గారికి థ్యాంక్స్. అలాగే మా ప్రొడ్యూసర్స్‌కు కూడా కృతజ్ఞతలు చెబుతున్నా. సినిమా కోసం మా రాజు గారు, ప్రొడ్యూసర్స్ ఎంత కష్టపడ్డారో దగ్గరగా చూశాను. ఇదొక మంచి లవ్ స్టోరీ. ఫీల్ గుడ్‌గా ఉంటూ అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఆకట్టుకుంటుంది. ఈ సినిమా మా టీమ్‌కు మంచి సక్సెస్ ఇస్తుందని ఆశిస్తున్నాని అన్నారు. దర్శకుడు కేవీజీ రాజు మాట్లాడుతూ, దేవుడు మనకు డైరెక్ట్ గా సాయం చేయకుండా మరో మనిషి ద్వారా సాయం చేస్తుంటాడు. అలా నాకు మా ప్రొడ్యూసర్స్ రూపంలో వచ్చి సాయంచేశాడు. ఈ చిత్రంలో లోకేష్ ఎనర్జిటిక్‌గా నటించాడు. ఈ మధ్య మన హీరోలు లవ్ స్టోరీస్ తగ్గించారు. లోకేష్ మంచి లవ్ స్టోరీస్ చేస్తే పేరు తెచ్చుకుంటాడు. మా ఉల్లాసంగానే ఉత్సాహంగానే మూవీ టీజర్ చూశారు. మీ అందరికీ నచ్చిందని అనుకుంటున్నాం. మా సినిమాలో మచ్చరవి గారు హీరో ఫాదర్ రోల్ చేశారు. అలాగే నాగమహేశ్ గారు హీరోయిన్ ఫాదర్ రోల్ చేశారు. మా హీరోయిన్ శిరీష మరో మూవీలో బిజీగా ఉండి రాలేకపోయింది. త్వరలో సాంగ్స్, ట్రైలర్ కూడా రిలీజ్ చేస్తాం. మీ అందరి సపోర్ట్ ఉంటుందని కోరుకుంటున్నా. అన్నారు. ప్రొడ్యూసర్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, ఉల్లాసంగానే ఉత్సాహంగానే టీజర్ ఎలా ఉంది. మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నా. సినిమా కూడా అంతకంటే బాగుంటుంది. ఒక మంచి లవ్ స్టోరీని ఈ చిత్రంలో తెరకెక్కించారు మా డైరెక్టర్ రాజు గారు. ఈ చిత్రంతో ఆయన దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకోవాలని కోరుకుంటున్నా. అన్నారు. కో ప్రొడ్యూసర్ ఎండీ కలామ్ మాట్లాడుతూ, మా ఉల్లాసంగానే ఉత్సాహంగానే సినిమా టీజర్ లాంఛ్ కు వచ్చిన పెద్దలు రామసత్యనారాయణ గారికి థ్యాంక్స్. టీజర్ ఎంత బాగుందో మూవీ అంతకంటే బాగుంటుంది. త్వరలోనే చిత్రాన్ని మీ ముందుకు తీసుకొస్తాం. అన్నారు.

## శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న 'బాబు జగజ్జీవన్ రామ్'



**స్వాతంత్ర్య సమర యోధుడు,** భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ జీవితవిశేషాల ఆధారంగా రూపొందుతున్న సినిమా బాబు జగజ్జీవన్ రామ్. ఈ చిత్రాన్ని పెదరావూరు ఫిలిం స్టూడియోస్, తెనాలి బ్యానర్‌పై దర్శకుడు దిలీప్ రాజా రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో బాబు జగజ్జీవన్ రామ్ పాత్రలో మిలటరీ ప్రసాద్ నటిస్తున్నారు. ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ లో ఉన్న ఈ సినిమా శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. ఈ సందర్భంగా చిత్ర షూటింగ్ విశేషాలను హైదరాబాద్ ఫిలిం ఛాంబర్ లో జరిగిన కార్యక్రమంలో చిత్రబృందం వివరించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు దిలీప్ రాజా మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ సేవల గురించి ప్రేక్షకులకు తెలియజెప్పాలనే ఉద్దేశంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాను. ఇప్పటికి రెండు షెడ్యూల్స్ కంప్లీట్ అయ్యాయి. బాబు జగజ్జీవన్ రామ్ గారి వర్థంతి అయిన జూలై 6న ఈ చిత్రాన్ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. ఈ చిత్రంలో బాబు జగజ్జీవన్ రామ్ పాత్రలో మిలటరీ ప్రసాద్ నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని డాక్యుమెంటరీలా కాకుండా ప్రేక్షకులకు నచ్చేలా రూపొందిస్తున్నాం. గాంధీజీ, నేతాజీ, లాల్ బహదూర్ శాస్త్రి, చంద్రశేఖర్ ఆజాద్ పాత్రలు ఉంటాయి. పీరియాడిక్ మూవీ కాబట్టి చిత్రీకరణకు కొంత సమయం ఎక్కువగానే తీసుకున్నా మంచి క్వాలిటీతో మూవీ చేస్తున్నాం. తెలుగుతో పాటు పాన్ ఇండియా భాషల్లో బాబు జగజ్జీవన్ రామ్ చిత్రాన్ని రిలీజ్‌కు తీసుకొస్తాం అని అన్నారు. నటుడు మిలటరీ ప్రసాద్ మాట్లాడుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ దిలీప్‌రాజా గారికి థ్యాంక్స్. బాబు జగజ్జీవన్ రామ్ గొప్పదనాన్ని ఈ మూవీ ద్వారా మనకు తెలియజెప్పే ప్రయత్నం చేస్తున్న డైరెక్టర్ దిలీప్ రాజా గారికి అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు.

నటి మోనిక రెడ్డి మాట్లాడుతూ, బాబు జగజ్జీవన్ రామ్ చిత్రంలో ఇందిరా గాంధీ పాత్రలో నటిస్తున్నాను. ఇలాంటి అరుదైన పాత్రలో నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది అన్నారు.



కావ్యా థాపర్

## మోడ్రన్ అప్సరసలా రెజీనా మెరుపులు



**సౌత్‌లో గ్లామరస్** హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ సొంతం చేసుకున్న అందాల భామ రెజీనా కసాండ్ర. ఈ అమ్మడు 2005లో నటిగా కెరియర్ స్టార్ట్ చేసింది. అయితే 2010లో శివ మనసులో శృతి సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. నెక్స్ట్ సందీప్ కిషన్‌కి జోడీగా రొటీన్ లవ్ స్టోరీ అనే మూవీలో చేసింది. ఈ సినిమాలు ఆశించిన స్థాయిలో మెప్పించలేదు.

అయితే రవితేజకి జోడీగా చేసిన 'పవర్', సాయి ధరమ్ తేజ్ మొదటి సినిమా 'పిల్లా నువ్వు లేని జీవితం' రెజీనాకి కమర్షియల్ బ్రేక్ ఇచ్చాయి. ఈ సినిమాల తర్వాత అమ్మడు వెనక్కి తిరిగి చూసుకోలేదు. వరుసగా తెలుగులో అవకాశాలు అందుకుంది. ఆమె చివరిగా తెలుగులో 'ఎవరు' అనే మూవీతో సూపర్ హిట్ అందుకుంది. ఆ తరువాత చెప్పుకోదగ్గ మూవీస్ పడలేదు. తమిళంలో కూడా వరుసగా సినిమాలు చేస్తోన్న స్టార్ హీరోలతో జోడీ కట్టే అవకాశాలు మాత్రం రావడం లేదు. రీసెంట్‌గా తెలుగులో ఉత్సవం అనే మూవీతో రెజీనా ప్రేక్షకుల ముందు కొచ్చింది. ఈ మూవీ పెద్దగా మెప్పించలేదు. అజిత్ విడాముయార్చి సినిమాలో రెజీనా కీలక పాత్రలో నటించింది. హిందీలో గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాబీ డియోల్ హీరోగా తెరకెక్కుతోన్న 'జాట్' మూవీలో నటించింది. అలాగే 'సెక్షన్ 108', 'ఫ్లాష్ బ్యాక్' అనే హిందీ సినిమాలు పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్నాయి. ఇలా ఈ బ్యూటీ చేతిలో నాలుగు సినిమాలున్నాయి. ఇదిలా ఉంటే ఈ రోజు రెజీనా కసాండ్రా బర్త్ డే సందర్భగా సోషల్ మీడియాలో చాలా మంది ఆమెకి విషెస్ చెబుతున్నారు.

## కొంటెచూపుతో కుర్రకారు మనసు దోచేస్తున్న రాశి సింగ్..



**వెండితెరపై** నటీనటులు యాక్టివ్‌గా ఉన్నా లేకపోయినా వారిని ప్రేక్షకులకు దగ్గర ఉంచేది సోషల్ మీడియా. అలా తన సోషల్ మీడియా పోస్టులతో ప్రేక్షకులకు బాగా దగ్గరయ్యింది రాశి సింగ్. మామూలుగా ఒక క్యారెక్టర్ ఆర్టిస్టా తన ప్రయాణాన్ని మొదలుపెట్టిన నటికి హీరోయిన్‌గా అవకాశాలు రావడం చాలా అరుదు. కానీ రాశి సింగ్‌కు ఆ అదృష్టం దక్కింది. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా తన కెరీర్ను ప్రారంభించిన రాశి సింగ్.. పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లో కనిపించి అలరించింది ఆ తర్వాత తనకు హీరోయిన్‌గా మాత్రమే కాకుండా విలన్‌గా కూడా బ్యాక్ టు బ్యాక్ ఛాన్సులు వచ్చాయి. 'భూతద్దం భాస్కర నారాయణ' లాంటి కామెడీ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్లో రాశి సింగ్ నటన చాలామంది ప్రేక్షకులను ఆకట్టుకుంది. సుహాస్ హీరోగా నటించిన 'ప్రసన్నవదనం'లో విలన్‌గా నటించిన తర్వాత రాశి సింగ్ టాలెంట్ ఏంటో చాలామంది తెలిసింది. ప్రస్తుతం రాశి సింగ్ అప్‌కమింగ్ సినిమాలపై ఎలాంటి క్లారిటీ లేకపోయినా.. తన సోషల్ మీడియా ఫోటోలతో కుర్రకారును కవ్వించడం మాత్రం ఆపదు ఈ ముద్దుగుమ్మ. తాజాగా పింక్ కలర్ లెహెంగాలో ఫోటోలు షేర్ చేసి కొంటెచూపులు చూస్తూ మరోసారి తన ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటోంది రాశి.

## 'సతీ లీలావతి' టైటిల్ అనౌన్స్‌మెంట్



**వైవిధ్యమైన పాత్రలతో** కథానాయికగా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న హీరోయిన్ లావణ్య త్రిపాఠి. ఆమె ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న సినిమా 'సతీ లీలావతి'. దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాల సంయుక్త నిర్మాణ సారథ్యంలో ప్రొడక్షన్ నెం.1గా ఈ సినిమా రూపొందనుంది. భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్(శివ మనసులో శృతి)తదితర విభిన్న చిత్రాల దర్శకుడు తాతినేని సత్య దర్శకత్వంలో నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. డిసెంబర్ 15,లావణ్య పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా టైటిల్‌ను అనౌన్స్ చేసిన చిత్ర యూనిట్, ఆమెకు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేసింది. 'సతీ లీలావతి' చిత్రంతో మరోసారి డిఫరెంట్ రోల్, ఎగ్జయిటింగ్ కథాంశంతో మెప్పించటానికి లావణ్య త్రిపాఠి సిద్ధమయ్యారు. త్వరలోనే ఈ మూవీ షూటింగ్ ప్రారంభం కానుంది. మరిన్ని వివరాలను త్వరలోనే తెలియజేస్తామని నిర్మాతలు తెలిపారు. మిక్కీ జె.మేయర్ ఈ చిత్రానికి సంగీత సారథ్యం వహిస్తుండగా, బినేంద్ర మీనన్ సినిమాటోగ్రాఫర్‌గా వర్క్ చేస్తున్నారు. ఉదయ్ పొట్టిపాడు మాటలు అందిస్తుండగా.. కోసనం విఠల్ ఆర్ట్ డైరెక్టర్‌గా, సతీష్ సూర్య ఎడిటర్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

## డైరెక్టర్లే నాకు గురువులు

### - మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ అరసాడ



**'మా ఇంట్లో అత్త,** అక్కలు వీణ వాయిస్తూ ఉండేవారు. అది చిన్నప్పటి నుంచి గమనించేవాడిని. అలా ఆసక్తి పెరుగుతూ వచ్చింది. అలా నిశితంగా గమనించటంతోనే సంగీతాన్ని నేర్చుకుంటూ వచ్చాను'అన్నారు మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ అరసాడ. ఆయన సంగీతాన్ని అందించిన పీరియాడిక్ వెబ్ సిరీస్ 'వికటకవి' నవంబర్ 28 నుంచి జీ5లో స్ట్రీమింగ్ అవుతూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ అరసాడతో స్పెషల్ చిట్ చాట్..

**నేపథ్యం..?**

వైజాగ్‌లో పుట్టి పెరిగాను. గీతం యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చదువుకున్నాను. టిసిఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా 2011 నుంచి 2018వరకు జాబ్ చేశాను. ఉద్యోగం మానేసిన సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చాను. ఈ క్రమంలో నాకు మా ఫ్యామిలీ నుంచి చాలా మంచి సపోర్ట్ వచ్చింది.

**మ్యూజిక్ అంటే ఆసక్తి ఎందుకు?**

మా ఇంట్లో అత్తలు, అక్క వీణ వాయిస్తూ ఉండేవారు. అది చిన్నప్పటి నుంచి గమనించేవాడిని. అలా ఆసక్తి పెరుగుతూ వచ్చింది. ముందు గిటార్ నేర్చుకోవాలనుకున్నాను. అందుకని శరత్ మాస్టర్ దగ్గర రెండున్నర నెలల పాటు బేసిక్స్ నేర్చుకున్నాను. తర్వాత నాకు నేనుగా సొంతంగా ప్లే చేస్తూ నేర్చుకోవటం స్టార్ట్ చేశాను. గీతం యూనివర్సిటీలో ఇంజనీరింగ్ జాయిన్ అయిన తర్వాత కాస్త ఎక్కువ సమయం దొరికినట్లయ్యింది. కొన్ని సందర్భాల్లో అయితే కాలేజీలకు బంకులు కొట్టేసేవాడిని. అక్కడ మ్యూజిక్ బ్యాండ్స్‌తో కలిసి తిరగటం వల్ల మ్యూజిక్‌పై కాస్త పట్టు పెరిగింది.

**సినీ రంగంలోకి ఎలా ఎంట్రీ ఇచ్చారు?**

2011నుంచి 2018 వరకు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తూనే షార్ట్ ఫిల్మ్స్‌కు వర్క్ చేసేవాడిని. ఈ క్రమంలో ప్రదీప్ అద్వైత్ నన్ను జగన్నాటకం డైరెక్టర్ ప్రదీప్‌కు పరిచయం చేశారు. అలా సినీ ఇండస్ట్రీలోకి నా తొలి అడుగు పడింది. తర్వాత ఇండిపెండెంట్‌గా వర్క్ చేసుకుంటూ వస్తుండేవాడిని. ఆ సమయంలో నా చిన్ననాటి స్నేహితుడు మ్యూజిక్ డైరెక్టర్ శ్రీచరణ్ పాకాల నన్ను గూఢచారి సినిమాలో కీ బోర్డ్ ప్రోగ్రామింగ్ కోసం వర్క్ చేయమని అడగటంతో వర్క్ చేశాను. ఆ తర్వాత క్షీర సాగర మథనం, నేడే విడుదల, మిస్సింగ్, శ్రీరంగనీతులు సినిమాలకు వర్క్ చేశాను. సినిమాలతో వెబ్ సిరీస్‌లైన సేవ్ ది టైగర్స్ సీజన్1, సీజన్2లకు సంగీతాన్ని అందించాను. రీసెంట్‌గా వికటకవి సిరీస్‌కు వర్క్ చేశాను.

**ఆయ్ సినిమాలో అవకాశం ఎలా వచ్చింది?**

నేను సంగీతాన్నందించిన మిస్సింగ్ మూవీలో ఓ బీజీఎం బిట్ విన్న నిర్మాత బన్నీవాస్‌గారికి అది బాగా నచ్చింది.తప్పకుండా కలిసి పని చేద్దామని ఆ సందర్భంలో బన్నీవాస్‌గారు చెప్పారు. అన్నట్లుగానే ఆయ్ సినిమాకు వర్క్ చేసే అవకాశాన్ని కల్పించారు. అలా ఆయ్ సినిమాకు వర్క్ చేశాను.

**పీరియాడిక్ సిరీస్ వికటకవి వర్కింగ్ ఎక్స్‌పీరియెన్స్ ?**

డైరెక్టర్ ప్రదీప్ మద్దాలికి ఏం కావాలనే దానిపై పక్కా క్లారిటీ ఉంది. అందువల్ల నేను వికటకవి సిరీస్‌కు వర్క్ చేసేటప్పుడు ఎక్కువగా కష్టపడలేదు. డైరెక్టర్సే నాకు గురువులు. అందువల్ల డైరెక్టర్ ప్రదీప్ మద్దాలికి కావాల్సిన ఔట్‌పుట్ ఇస్తూ వెళ్లానంతే. ఆయ్ సినిమాకు వర్క్ చేసేటప్పుడే వికటకవి సిరీస్‌లో మూడు ఎపిసోడ్స్‌కు మ్యూజిక్ చేశాను. ఆయ్ రిలీజ్ తర్వాత మరో మూడు ఎపిసోడ్స్‌ను కంప్లీట్ చేశాను. నేను డైరెక్టర్స్ టెక్నిషియన్.. వాళ్లకి కావాల్సిన ఔట్‌పుట్ ఇవ్వటమే నా ప్రయారిటీ. అది ఏ జోనర్ సినిమా అయినా, సిరీస్ అయినా మ్యూజిక్ చేయటానికి సిద్ధమే.

**మీకు ఇన్‌స్పైరింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు?**

దేవిశ్రీ ప్రసాద్‌గారంటే నాకు చాలా ఇష్టం.

**నెక్స్ట్ ప్రాజెక్ట్స్?**

ప్రస్తుతం త్రీరోజెస్ సీజన్ 2తో పాటు ఆహాలో మరో రెండు వెబ్ సిరీస్‌లకు వర్క్ చేస్తున్నాను. కొన్ని సినిమాలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి. త్వరలోనే వాటి వివరాలను తెలియజేస్తాను.

# ఆధ్యాత్మిక ప్రాధాన్యం గల ధనుర్మాసం



సాధారణంగా కొన్ని మాసాలలో భక్తులు నిష్ఠలతో, భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తుంటారు. అలాంటి మాసాలే శ్రావణమాసం, కార్తీక మాసం, మాఘమాసం. చాలామంది ఈ మాసాలకే ఎక్కువ ప్రాధాన్యత ఉందనుకుంటారు. కానీ ధనుర్మాసం కూడా ఎంతో ఆధ్యాత్మిక ప్రాధాన్యంగల నెల. ఈ నెలకు కూడా చాలా ప్రత్యేకత ఉంది. ఈ ధనుర్మాసం శ్రీమహావిష్ణువుకు ఎంతో ఇష్టమైన మాసం. ఒక సంవత్సరాన్ని రెండు ఆయనాలుగా విభజించారు. మొదటిది ఉత్తరాయణం, రెండవది దక్షిణాయనం. దక్షిణాయనమంటే దేవతలకు రాత్రి, ఉత్తరాయణమంటే పగలు. దక్షిణాయనమంటే రాత్రి వదిలి పగలు ప్రవేశించే సమయం, ప్రాతఃకాలం వంటిది. మకర సంక్రాంతి రోజున సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడంతో దక్షిణాయన ముగిసి ఉత్తరాయణం ప్రారంభమవుతుంది.

సూర్యుడు నెలకు ఒక్కసారి చొప్పున 12 నెలలు 12 రాశులలో సంచరిస్తాడు. ఈ విధంగా సూర్యుడు ధనస్సు రాశిలోకి సంచరించే సమయాన్ని ధనుర్మాసం అని పిలుస్తారు. సాధారణంగా ధనుర్మాసం ఎప్పుడూ కూడా చాంద్రమానాన్ని అనుసరించి డిసెంబర్ 15 లేదా 16వ తేదీన వస్తుంది. ఈరోజు నుంచి ప్రొద్దున్నే ప్రాతఃకాలంలో ఆలయాలన్ని సూర్యోదయానికి ముందే తెరుచుకుంటాయి బ్రహ్మీ ముహూర్తంలో. సూర్యోదయానికి ముందే అర్చనాధి కార్యక్రమాలని పూర్తిచేస్తారు దేవాలయాల్లో. ధనుర్మాసానికి ఇంత ప్రత్యేకత రావడానికి కారణాలేంటో తెలుసుకుందాం. ఆండాళ్ లేదా గోదాదేవి శ్రీ విష్ణుచిత్తుల వారికి పూల తోటలో లభించిన కుమార్తె. విష్ణు చిత్తుల దంపతులు ఈమెను అల్లారుముద్దుగా పెంచుకున్నారు. యుక్త వయసు వచ్చాక గోదాదేవి స్వామి రంగనాథుడిని తన భర్తగా పొందాలని తలచింది. అందుకోసం తిరుప్పావై వ్రతాన్ని ఆచరిస్తుంది. ఈమె 30 గీతాలు అంటే 30 పాసురాల్ని తానే రాసి స్వామి వారి కోసం రోజు ఒక గీతాన్ని ఆలపించి స్వామివారిని అలరిస్తుంది. దాంతో రంగనాథుడు పెద్దల సమక్షంలో ఆమెను వివాహం చేసుకుంటాడు. కళ్యాణం జరిగిన వెంటనే గోదాదేవి స్వామి వారిలో ఐక్యమైపోతుంది.

ఈ నెల రోజులు పల్లెలు, పట్టణాలు కళకళలాడుతూ కనిపిస్తాయి. ధనుర్మాసం ఆరంభాన్ని సంక్రాంతి పట్టడం అంటారు. ఈ మాసం రోజులు హరిదాసుల కీర్తనలు, జంగమదేవరలతో, గంగిరెద్దులు ఆడించే వాళ్ళతో బహు సందడిగా ఉంటుంది ఊరువాడా. ఇంటి ముంగిళ్ళలో ముత్యాల ముగ్గులు కనువిందు చేస్తాయి. ధాన్యపు రాశులను ఇళ్లకు చేర్చిన రైతుల సంబరాలతో పల్లెలు సంక్రాంతి పండుగ కోసం ఎదురు చూస్తుంటాయి.



ధనస్సు రాశికి బృహస్పతి అధిపతి. బృహస్పతి అంటే బుద్ధిని వికసింప చేసేవాడు, జ్ఞానవంతుడు, సంస్కారవంతుడు. కాబట్టి ధనుర్మాస వ్రతం చేసేవారు జ్ఞానవంతులు, ఐశ్వర్యవంతులు అవుతారని పెద్దలు చెబుతారు. ఈ మాసంలో శ్రీ మహావిష్ణువును మధుసూదనుడు అని కూడా అంటారు. కాబట్టి ఈ ధనుర్మాస వ్రతానికి మధుసూదన వ్రతం అని పేరు. భక్తులు తమ శక్తి కొలది బంగారం, వెండి, రాగి లేదా మట్టితో చేసిన విష్ణు విగ్రహాన్ని అయినా చేయించి పూజా మందిరంలో పెట్టి పూజిస్తారు. బ్రహ్మీ ముహూర్త కాలంలో స్నానాధికాలు ముగించుకుని నిత్య పూజదికాలు పూర్తి చేసుకుని ఆ తర్వాత పంచామృతాలు కొబ్బరినీళ్ళు, పాలు, సుగంధ ద్రవ్యాలతో స్నానంచేయిస్తారు. శ్రీమహావిష్ణువు అలంకార ప్రియుడు, తులసి దళాలంటే ప్రీతి. పసుపు రంగు అంటే మహా ఇష్టం. కాబట్టి పసుపుపచ్చని పూలతో, తులసి దళాలతో ఆయనను అర్చిస్తాం. అలరిస్తాం, అలంకరిస్తాం. విష్ణు నామాన్ని గానం చేస్తాం. కొన్నిచోట్ల నగర సంకీర్తన కూడా చేస్తారు. రకరకాల ప్రసాదాలు నైవేద్యం పెడతారు. వీటిలో చక్కెర పొంగలి, దద్ధోజనం తప్పనిసరిగా ఉంటాయి. పులగం, కట్టెపొంగలి, పులిహోరలను మన శక్తి కొలది చేసుకోవచ్చు. ఈ ప్రసాదాలన్నింటిలో ఆరోగ్యకరమైన ఔషధ గుణాలు ఉన్నాయి. కాబట్టి మనం వీటిని ప్రసాదంగా స్వీకరించడం వల్ల ఆరోగ్యం దోషాలు తొలగిపోతాయి .

ఈ ధనుర్మాసం ముగ్గుల కి కూడా పెద్దపేట వేసిందనే చెప్పాలి. తెలతెలవారేసరికి ముద్దులొలికే లోగిళ్ళలో అందమైన ముగ్గులు వేసి ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మల్ని ముగ్గులో పెట్టి పూలతో అలంకరిస్తారు. గొబ్బెమ్మలకు గుమ్మడి, బంతి, చామంతి, ముళ్ల గోరింటాకు మొదలైన పూలతో ఇంటి ఆడపడుచులు అలంకరించి తమ కోరికలు తీర్చుకుంటూ వారి కోర్కెల చిట్టాకు పాట కట్టి తమ కుటుంబాన్ని చల్లగా చూడ మంటూ ఇంతులంతా వేడుకునే తరుణమే ఈ గొబ్బెమ్మల సంబరం. అలాగే ఆవు పేడ క్రిమిసంహారిణి, భూసారాన్ని సారవంతం చేయడానికి కూడా ఇవి దోహదపడతాయి. మరో భక్తి, ఆధ్యాత్మి కతల కలబోత హరిదాసుల నగర సంకీర్తన. హరిదాసులు తల మీద ఒక పాత్ర పెట్టుకొని రెండు చేతులలో చిడతలు, తాళాలు పట్టుకొని హరినామ సంకీర్తన చేస్తూ ఇంటింటికి వస్తారు. అందులో మనం ధాన్యాన్ని వేస్తాము. దేశం మొత్తం అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఇలా హరిదాసుల్ని ఆదరిస్తారు. ఇంకా ఈ ధనుర్మాసంలో గంగిరెద్దులు కూడా ఊరువాడ సందడి చేస్తాయి. పాడికి ఆవులు, పైరు పంటలకు ఎద్దులు చాలా ఉపకారం చేస్తాయి. కాబట్టి ఈ గోమాతని, ఎద్దుల్ని పూజించి కృతజ్ఞతా పూర్వకంగా ఈ గంగిరెద్దులని అలంకరించి గౌరవించడం మన సంప్రదాయం. ఈ మాసంలో సూర్యుడు ధనుస్సులో ప్రవేశించేటువంటి సమయం ప్రత్యేకంగా ధనుర్మాసం అనే పేరుతో మరల " కార్ముకంతు పరిత్యజ్య జషం సంక్రమతే రవిహి". అంటే ధనస్సును విడిచిపెట్టి మకరంల్లోకి ప్రవేశించేంతవరకు ధనుర్మాసం. అదే జనవరి 14వ తేదీ లేదా 15వ తేదీ ఉత్తరాయణంతో ధనుర్మాసం పూర్తవుతుంది. భోగి పండుగతో ధనుర్మాసానికి సమాప్తి. ఆరోజు గోదాదేవి కళ్యాణం చేస్తే ధనుర్మాసం పరిపూర్ణమవుతుంది. ఫ్రెండ్స్ అందరికీ ధనుర్మాస ప్రారంభ శుభాకాంక్షలు.

-పింగళి భాగ్యలక్ష్మి

## తిరుప్పావై
## 1వ పాశురము



మార్గళిత్తింగళ్ మదినిఱైన్ద
నన్నాళాల్
నీరాడ ప్పోదువీర్ పోదుమినో
నేరిళైయీర్!
శీర్‌మల్‌గుమ్ ఆయ్ప్పాడి
శెల్వచ్చిఱుమీర్ కాళ్ కూర్‌వేల్
కొడున్దొళిలన్ నన్ద కోపన్
కుమరన్
ఏరార్న్ద కణ్ణి యశోదై యిళం
శింగమ్
కార్‌మేని చ్చెంగణ్ కదిర్
మతియమ్బోల్ ముకత్తాన్
నారాయణనే నమక్కే
పఱైతరువాన్
పారోర్ పుగళప్పడిన్దేలో
రెమ్బావాయ్

మార్గశిరమాసము. వెన్నెలతో నిండిన మంచి రోజు. మార్గశిరస్నానము చేయగోరు అందమైన ఆభరణ ములుగల, ఐశ్వర్యము నిండిన వ్రేపల్లెలో నివసించు, సకల సంపదలుగల బాలికల, రెండు ఎవరిని అర్థించని మనము నారాయణుని అర్థించి ఖిపరఖి యను సాధనమును పొందుట. అదియే మన వ్రతము. ఈ వ్రతము శ్రద్ధతో చేయుదము. అందరు మనలను పొగడుదురు.మన ఇష్టదైవము కృష్ణుడు, నందగోపాలుడు, వేలాయుధముతో యశోదాదేవి బాలసింహము అయిన కృష్ణుడిని కాపాడుతున్నాడు. నల్లని శరీరముగల, సౌందర్య ముతో నిండిన కన్నులుగల, సూర్యచంద్రుని ముఖముగల, ఎర్రని నేత్రములుగల, తాపమును పోగొట్టగల, మన ఇష్ట దైవము అయిన కృష్ణుడిని ప్రార్థించి ఖిపరఖి యను సాధన మును అడుగుదాం రెండు అని అండాళ్ళల్లి గోపికలను ఆహ్వానిస్తున్నది.

ఫలం : "కాలం కలిసిరావటానికి"

## చెలి చిట్కా

★గుమ్మడిగింజలను అముదపు దీపమున కాల్చి మసిచేసి తమలపాకులతో మడిచి తినవలయును ఎక్కిళ్ళు తగ్గును.
★. చింతగింజలను తనెతో గంధముతీసి పచ్చకూర్పురమును చేర్చికంటిలో వేసుకొనిన కన్నులు నిర్మలముగా వుండును.
★. మజ్జిగలో సుద్ద కలిపి రాసిన కాలినపుండ్లు మానును.

# పట్టు చీరెలు పదిలంగా ..

ఎంతో ఖరీదైన పట్టు చీరలను మహిళలు కట్టుకోవటం కంటే అల్మారాల్లోనే ఎక్కువ రోజులు దాచుకుంటూ ఉంటారు. ఏదో ఫంక్షన్ కు కాసేపు కట్టుకుని మళ్లీ అల్మారాకే పరిమితం చేస్తారు. మరి అలాంటి పట్టుచీరలను పదేపదే ఉతకటం సాధ్యం కాదు. కాబట్టి... కొన్ని జాగ్రత్తలు పాటిస్తే మనసుకు నచ్చిన చీరలను ఏళ్ల తరబడి పదిలంగా కాపాడుకోవచ్చు. అదెలాగంటే... పట్టు చీరలను



**ఏళ్ల తరబడి పదిలంగా కాపాడుకోవాలంటే...**

★ ఒకసారి వాడిన చీరను రెండు మూడు గంటలసేపు నీడలో గాలి తగిలేలా ఆరేయాలి. ఆ తరువాత పైట చెంగు లోపలివైపు వచ్చేలా మడతపెట్టాలి. పైటంచు భాగం లోపలివైపు ఉంటే మంచిది. పొడిగా ఉండే తెల్లటి కాటన్ లేదా మస్లిన్ వస్త్రంలో చుట్టి బీరువాలో పెట్టాలి.

★ పట్టుచీరలను మూడు నెలలకోసారి బయటకు తీసి కాసేపు నీడపట్టున ఆరేయాలి. ఆ తరువాత గతంలో వేసిన మడతను మార్చాలి. ఒకే మడతలో ఎక్కువ రోజులుంటే పోగులు తెగిపోవచ్చు.

★ వీటిని డ్రైక్లీనింగ్‌కు ఇవ్వాలి. చీర మీద కాఫీ, టీ మరకలు పడితే అక్కడ రెండు చుక్కలు షాంపూ వేసి చన్నీటితో శుభ్రం చేయాలి.

★ పట్టుచీరలను హ్యాంగర్‌లకూ తగిలించొచ్చు. కానీ హ్యాంగర్‌కు ఒక్క చీరే ఉండాలి. వేరే హ్యాంగర్లకు మధ్య దూరం ఉండేలా చూసుకోవాలి. స్టీలు/ ఇనుప హ్యాంగర్ల వల్ల చీరలపై మెటల్ మరకలు పడే ప్రమాదముంది కాబట్టి చెక్క హ్యాంగర్లనే వాడాలి.

★ నాఫ్తలిన్ ఉండలను వేసి మూటకట్టి చీరల మధ్య పెడితే పురుగుల బెడద ఉండదు. మంచి పరిమళమూ వస్తుంది. అలాగే ఎండు వేపాకులను మూటకట్టి చీరల అడుగున పెట్టాలి. దీనివల్ల చిన్నచిన్న పురుగులు దరిచేరకుండా పట్టుచీరలకు చిల్లులు పడకుండా ఉంటాయి.

# పిల్లలకు కథలు చెప్పేస్తాయి..







అమ్మ చెప్పే కథ వింటేచాలు. బుజ్జాయిలు కంటినిండా నిద్రపోతారు. ఆ కథలోని పాత్రలను ఊహించుకుంటూ నిద్రలోకి జారుకుంటారు. అలాగే చిన్నారుల సృజనాత్మకతను పెంచడానికి వస్తున్న వీటన్నింటినీ వాళ్ల గదిలో ఉండేలా చూస్తే చాలు. వాళ్ల చిట్టి బుర్రను కథాలోకంలోకి వెళ్లేలా చేసేస్తాయి.





కోనేరు. అడవి, రాజురాణి కోట వంటి పెయింటింగ్స్ ఆకర్షణీయమైన రంగుల్లో వస్తున్న వాల్పేపర్స్ పిల్లల గది గోడలకు ఉండేలా చేయాలి. వాటిని చూస్తే చిన్నారుల మనసులో ఎన్నో ఊహలు మెదులుతాయి. మరెన్నో ఆలోచనలు మొదలవుతాయి. వాటి నుంచి కథాప్రపంచంలోకి అడుగు పెడతారు. వారికొచ్చే సందేహాలను తీర్చి, ఆ బొమ్మల నుంచి కథ అల్లేలా చేయాలి.



పిల్లలు చూస్తే కార్టూన్లు వాళ్ల నిద్రపోయే తలగడలా మారితే ఎలా ఉంటుంది? వాళ్ల ఊహాప్రపంచాన్ని మాటల్లో వర్ణించలేం. బార్బీ, చోటా భీమ్, ఢోక్లా వంటి పాత్రలన్నీ వారికి సమీపంలోనే ఉన్నట్లు అనిపించి మురిసిపోతారు. వాటికి సంబంధించినవన్నీ కథలుగా చెప్పడం మొదలు పెడతారు. నదిలో నావలు, వాటిలో డిస్నీ క్యారెక్టర్లు ప్రయాణిస్తున్నట్లూ, బుజ్జాయిలకు నచ్చే జంతువులు డ్యాన్స్ చేస్తున్నట్లూ ఉండే బొమ్మల కార్పెట్లను పిల్లల గదిలో పరిచి చూడండి. వాటి నుంచే వాళ్ళు ఎన్నో కథల్ని ఊహించి చెప్పేస్తారు. ఏడాదిలోపు చిన్నారుల కోసం అక్షరాలు, అంకెల కార్పెట్లు పరిస్తే... వాటిని చూస్తూ నేర్చేసుకుంటారు. అలాగే వారి బెడ్‌పై పరిచే దుప్పట్లూ, కప్పుకొనే బ్లాంకెట్లపై బొమ్మలుంటే ఇక చెప్పనవసరం లేదు. ఆ డిజైన్ల పై ఇష్టంగా నిద్రపోతారు. అంతేకాదు, మత్స్యకన్యలా తయారుచేసిన బ్లాంకెట్, దిండు కలిపి కూడా వస్తున్నాయి. వీటిని చూసి ఏవేవో ఊహిస్తూ చిన్నారులు చెప్పే కథలను మనం వినాల్సిందే.



## జొన్న లడ్డు



**కావలసిన పదార్థాలు**

జొన్న పిండి: ఒక కప్పు, బెల్లం: అర కప్పు, పల్లీలు: అర కప్పు, నెయ్యి: పావు కప్పు, యాలకుల పొడి: అర టీస్పూన్.

తయారీ విధానం

పల్లీలను దోరగా వేయించి పక్కన పెట్టుకోవాలి. అదే పాన్‌లో పావుకప్పు నెయ్యి వేసి, వేడయ్యాక జొన్నపిండి జోడించి పచ్చి వాసన పోయేవరకు సన్నని మంటమీద వేయించాలి. ఇప్పుడు ఒక మిక్సీ జార్ తీసుకుని వేయించిన పల్లీలు, జొన్నపిండి, బెల్లం వేసి మెత్తగా మిక్సీ పట్టి ప్లేట్లో తీసుకోవాలి. పిండి మిశ్రమంలో మిగతా నెయ్యి, యాలకుల పొడి జోడించి బాగా కలిపి లడ్డూలు చేసుకుంటే కమ్మటి జొన్న మిఠాయి సిద్ధం.

# తగ్గాలంటే ఎన్ని మెట్లెక్కాలి?

**వ్యాయామానికి సమయం లేదు...** దగ్గర్లో జిమ్ లేదు అనేవారికి నిపుణులు ఇస్తున్న సలహా మెట్లు ఎక్కమనే! కెలోరీలు తగ్గిస్తూ దృఢంగా ఉండేలా చేయడం దీని ప్రత్యేకత. సరే కానీ...


ఇంతకీ ఎన్ని మెట్లు ఎక్కాలి అంటే... హాయ్ ఇంటెన్సిటీ వర్కవుట్... ఇది మెట్లు ఎక్కడకు సరిగ్గా సరిపోతుంది. పూర్తి శరీరానికి వ్యాయామం. నడక లాంటివాటితో ప్రస్తుత ఎక్కువ కెలోరీలు ఖర్చయ్యేలా చేయగలదు. మెట్లు ఎక్కడం వల్ల నిమిషానికి 811 కెలోరీల వరకూ ఖర్చవుతాయట. అందుకే తరచూ చేస్తే త్వరగా బరువు తగ్గేలా చేయగలదు. వారానికి అయిదురోజులు అరగంట చొప్పున చేస్తే మేలట. లేదంటే 500700 మెట్లు ఎక్కినా మంచిదే. అయితే ఇలాపాటు ఆరోగ్యకరమైన ఆహారంపైనా దృష్టిపెట్టాలి. అంతేకాదు, కొన్ని విషయాలనూ గుర్తుంచుకోవాలి. 30 నిమిషాలు మెట్లు ఎక్కడం ఇబ్బందిగా అనిపిస్తే చాలాసేపు ఆగకుండా చేసి, ఆపై చిన్నపాటి విరామాలు తీసుకోవచ్చు. లేదా వీలున్నప్పుడల్లా ఎక్కినా సరే! ఇక్కడ ఎంత వేగంగా ఎక్కితే అంతే వేగంగా కెలోరీలు కరుగుతాయి. అయితే వంగిపోయినట్లుగా నడవొద్దు. పూర్తిగా శరీరాన్ని నిటారుగానే ఉంచాలి. ఇంకా చేతిలో బరువులు ఉంచుకుంటే ఫలితం మెరుగవుతుంది. దిగెప్పుడూ లిఫిని ఉపయోగించకుండా మెట్లదారినే నడవండి.. ఇదీ మేలు చేసేదే!



# టచ్ చేయనివ్వకండి !

ఇప్పుడు అందరి కాలక్షేపం ఫోనుగా మారిపోయింది. మారాం చేస్తున్నారనో, పనికి అడ్డుపడుతున్నారనో పిల్లల చేతికి ఫోనులు ఇచ్చేస్తున్నాం. తీరా అది వదులుకోని అలవాటుగా మారాక... ఎలా మాన్పించాలో తెలియక సతమతమవుతున్నాం. ఈ పరిస్థితి మీకూ ఎదురయ్యిందా? అయితే వెంటనే అడ్డుకట్ట వేయండి. లేదంటే శారీరకంగా, మానసికంగా వారిలో ప్రతికూల లక్షణాలెన్నో చూడాల్సి వస్తుందని హెచ్చరిస్తోంది డబ్ల్యూహెచ్ అధ్యయనం. అంతేకాదు. వీరి సూచనల ప్రకారం ఐదేళ్లలోపు చిన్నారులు రోజు మొత్తంలో గంటకు మించి గ్యాడ్జెట్స్ ఉపయోగించకూడదట. మరేం చేయాలి?

**వ్యాపకాలు కావాలి:** భార్యాభర్తలిద్దరం ఉద్యోగులం. పిల్లల్ని కని పెట్టుకోలేకపోతున్నాం... ఫోనుని వదలడం లేదని వాపోతుంటారు చాలామంది. అరచేతిలోనే కావల్సినంత వినోదం, కాలక్షేపం దొరుకుతున్నప్పుడు దాన్నెలా వదులుతారు? మీరే ఆ దృష్టిని మళ్లించాలి. ఇందుకోసం వారికి ఇష్టమైన వ్యాపకాలు కల్పించాలి. అభిరుచులు ఏర్పరచాలి. మెచ్చిన ఆటలో శిక్షణకు పంపండి. సంగీతం నేర్పించండి. ఇవే కాదు... పెయింటింగ్, డ్యాన్స్... ఇలా పిల్లలు మెచ్చేది ఏదైనా పరవాలేదు. మెదడు పనితీరునీ మెరుగు పరుస్తుంది. సమయం ఇవ్వండి. ఇంట్లో కొన్ని ప్రదేశాలను అంటే.. డైనింగ్ టేబుల్, రీడింగ్, పడక గదులను టెక్ ఫ్రీగా ఉంచడం తప్పనిసరి. ఒక్కసారి ఫోన్ చూడొద్దని ఆంక్షలు పెడితే మీకు తెలియకుండా. ఇతరుల ఫోన్లపై ఆధారపడటం, కాస్త పెద్దపిల్లలైతే దొంగతనంగా మొబైల్స్ కొనడం జరుగు తుంది. మీరా అవకాశం ఇవ్వకుడి నెమ్మదిగా అలవాటుని తప్పించుకోవ డానికి ముందు రోజుకి గంట సమయాన్ని సెట్ చేయండి. క్రమంగా ఆ టైం లేకుండా వారికి పనులు కల్పించండి.



# చర్మ సంరక్షణకు తాగండి !



చర్మ సంరక్షణ విషయంలో చాలా పట్టింపుతో ఉంటారు దక్షిణ కొరియా వాసులు. చర్మం ఆరోగ్యంగా, నిగారింపుతో ఉండాలంటే ఎంత మోతాదులో నీరు తీసుకోవాలి అనే అంశంపై బుసాన్కు చెందిన పరిశోధకులు ఓ అధ్యయనం చేశారు. 2040 ఏళ్ల మధ్య వయసున్న మందిని దీనికోసం ఎంచుకున్నారు. రోజులో ఎంత నీరు తీసుకున్నారు. ఎన్నిసార్లు మాయి రాసుకున్నారన్న దాన్నిబట్టి వాళ్లని బృందాలుగా విభజించారు. నెల తర్వాత వారి చర్మంపై పరిశీలించారు. ఎక్కువ నీరు తీసుకోవడంవల్ల మాయిశ్చర్ స్కిన్ వచ్చిందని తేల్చారు. అయి మెరుగైన చర్మ ఆరోగ్యానికి నీరు తీసుకోవడంతోనే సరిపెట్టుకోకుండా, మాయిశ్చరైజర్నీ వాడమంటున్నారు.

## ముగ్గులకు ఆహ్వానం

ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.



**సూచనలు :**

★ గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.
★ ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.
★ మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.
★ ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.
★ ముగ్గులు క్లియర్‌గా, రంగులతో కనిపించాలి.
★ మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**

ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.

Gmail: cheli@vaartha.com

# భారీ స్కోర్ దిశగా ఆస్ట్రేలియా




## రెండో రోజు ఆట ముగిసే సరికి 405 పరుగులు

**న్యూఢిల్లీ:** బోర్డర్‌గవాస్కర్ సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియా, టీమిండియా మధ్య బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లో ఆస్ట్రేలియా భారీ స్కోర్ దిశగా దూసుకువెళ్తూ పట్టు బిగిస్తోంది. రెండో రోజు ఆట ముగిసే సరికి ఆసీస్ 7 వికెట్లు నష్టానికి 405 పరుగుల స్కోర్‌తో పటిష్ట స్థితిలో ఉంది. క్రీజులో అలెక్స్ కేరీ 4 పరుగులు, మిచెల్ స్టార్క్ 7 పరుగులతో ఉన్నారు. ఉదయం 28 పరుగుల వద్ద ఆస్ట్రేలియా రెండోరోజు బ్యాటింగ్ మొదలుపెట్టింది. ఆదివారం 377 పరుగులు చేసి ఏడు వికెట్లు కోల్పోయింది. స్టార్ బ్యాటర్లు ట్రావిస్ హెడ్ 160 బంతుల్లో 18 ఫోర్ల సాయంతో 152 పరుగులు, భారీ శతకంతో మరోసారి సత్తాచాటగా, స్టీవ్ స్మిత్ 190 బంతుల్లో, 12 ఫోర్ల సాయంతో 101 పరుగులు చేసి సెంచరీతో రాణించాడు. టీమ్‌ఇండియా బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా 5 వికెట్లతో అదరగొట్టాడు. సిరాజ్, నితీశ్ కుమార్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. వర్షం కారణంగా తొలి రోజు 13 ఓవర్ల ఆట సాధ్యపడింది. దీంతో రెండో రోజు అరగంట ముందుగానే మ్యాచ్ ప్రారంభమైంది. 280 ఓవర్ నైట్ స్కోరుతో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్, బుమ్రా, నితీశ్ దెబ్బకు 75 పరుగులకు మూడు కీలక వికెట్లు కోల్పోయింది. ఓపెనర్లు నాథన్ మెక్‌స్వీని 9 పరుగులు, ఉస్మాన్ ఖవాజా 21 పరుగులు చేసేటప్పటికి వారిని బుమ్రా ఔట్ చేశాడు. అనంతరం మార్నస్ లబుషేన్ 12 పరుగులు చేయగా, అతన్ని ఆల్ రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి వెనక్కి పంపాడు. లబుషేన్ ఔట్ తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన ట్రావిస్ హెడ్ దూకుడుగా బ్యాటింగ్ చేశాడు. మరో ఎండ్‌లో స్మిత్ నిలకడగా బ్యాటింగ్ చేస్తున్నాడు. భారత బౌలర్ల దాడిని సమర్థంగా ఎదుర్కొంటూ ఈ జోడీ క్రీజులో పాతుకుపోయింది. వీరిద్దరూ కలిసి నాలుగో వికెట్‌కు ఏకంగా 241 పరుగులు జోడించారు. ఈ క్రమంలోనే ఇద్దరూ సెంచరీ మార్క్ దాటేశారు. టెస్టుల్లో హెడ్‌కు ఇది 9వ శతకం కాగా, భారత్‌పై మూడోది కావడం గమనార్హం. ఇక స్మిత్ దాదాపు 25 ఇన్నింగ్స్‌ల తర్వాత శతకం బాదాడు. టెస్టుల్లో ఆతడికి ఇది 33వ సెంచరీ అయింది. ఇక సెంచరీలతో మరింత ప్రమాదకరంగా మారిన హెడ్, స్మిత్‌ను యార్కర్ కింగ్ బుమ్రా విడదీశాడు. స్వల్ప వ్యవధిలో స్మిత్, మిచెల్ మార్ష్ 5 పరుగులు చేసే సమయానికి ట్రావిస్ హెడ్‌ను పెవిలియన్‌కు చేర్చి, భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. దీంతో రెండో రోజు ఆఖర్లో టీమ్ ఇండియా మళ్లీ రేస్‌లోకి వచ్చింది. ఇక మిగిలిన మూడు వికెట్లను మూడో రోజు తొలి సెషన్‌లోనే పడగొట్టి, భారీ స్కోర్ నమోదు చేస్తేనే భారత్ గేమ్‌లో ఉంటుంది.



## ఇండియన్ సూపర్ లీగ్‌లో..
# మోహన్ బగాన్ జోరు

**న్యూఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)లో మోహన్ బగాన్ ఫుట్‌బాల్ క్లబ్ జోరు కొనసాగుతోంది. లీగ్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో మోహన్ బగాన్ జట్టు 3-2 గోల్స్ తేడాతో కేరళ బ్లాస్టర్స్ విజయం సాధించింది. మోహన్ బగాన్ తరఫున జేమీ మెక్లారెన్ 33వ నిముషంలో, జాసన్ కమ్మింగ్స్ 86వ నిముషంలోను, ఆల్బెర్టో రోడ్రిగ్వెజ్ 90+5వ ని.లోను తలా ఒక గోల్ సాధించారు. కేరళ బ్లాస్టర్స్ తరఫున జెసస్ జిమెనెజ్ 51వ నిముషంలో, మిలోస్ డ్రింకిక్ 77వ నిముషంలో ఒక్కో గోల్ చేశారు. తాజా సీజన్లో 11 మ్యాచ్‌లు ఆడిన మోహన్ బగాన్ జట్టు 8 విజయాలు, ఒక పరాజయం, 2 డ్రాలతో 26 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో అగ్ర స్థానంలో కొనసాగుతోంది. ఇక కేరళ బ్లాస్టర్స్ 11 మ్యాచ్‌ల్లో 3 విజయాలు, 7 పరాజయాలు, 2 డ్రాలతో 11 పాయింట్లు సాధించి పట్టికలో పదోస్థానంలో కొనసాగుతోంది. కాగా బెంగళూరు ఫుట్‌బాల్ క్లబ్, గోవా ఫుట్‌బాల్ క్లబ్ మధ్య జరిగిన మరో మ్యాచ్ 2-2 గోల్స్‌తో డ్రాగా ముగిసింది. బెంగళూరు తరఫున ర్యాన్ విలియమ్స్ 71వ నిమిషంలో, జార్జ్ డియాజ్ 83వ నిముషంలో చెరో గోల్ చేయగా, గోవా తరఫున సందేశ్ జింగాన్ 7వ నిముషంలో, సాహిల్ తవోరా 66వ నిముషంలో ఒక్కో గోల్ చేశారు. తొలి సగంలో ప్రత్యర్థికి ఆధిక్యం సమర్పించుకున్న బెంగళూరు జట్టు, ద్వితీయార్థంలో సత్తాచాటి స్కోరు సమం చేసింది. తాజా సీజన్లో 12 మ్యాచ్‌లు ఆడిన బెంగళూరు 7 విజయాలు, 2 పరాజయాలు, 3 డ్రాలతో 24 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో రెండో స్థానంలో ఉండగా, గోవా 19 పాయింట్లుతో నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

## మహిళల ఐపిఎల్ మినీ వేలంలో..
# ఆటగాళ్లపై రూ.కోట్ల వర్షం
### విండీస్ ఆల్ రౌండర్‌కు రూ.1.7 కోట్ల భారీమొత్తం

**న్యూఢిల్లీ:** మహిళల ఇండియన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యుఐపీఎల్) మినీ వేలంలో ఆటగాళ్లపై కోట్ల రూపాయల వర్షం కురుస్తోంది. బెంగళూరు వేదికగా ఆదివారం జరిగిన ఈ వేలంలో విండీస్ ఆల్రౌండర్, లేడీయూనివర్సల్ బాస్గా పిలువబడే డియాండ్రా డొట్టిన్ను గుజరాత్ జెయింట్స్ రూ.1.7 కోట్ల భారీ మొత్తనికి సొంతం చేసుకుంది. ఈ మినీ వేలంలో మొదటిగా సోల్డ్ ఔటైన ప్లేయర్ డొట్టినే. డొట్టిన్ను 2023 డబ్ల్యు పీఎల్ ఇనాగురల్ ఎడిషన్లో కూడా గుజరాత్ జెయింట్సే సొంతం చేసుకుంది. ఆ సీజన్లో జెయింట్స్ డొట్టిన్ను రూ.60 లక్షలకు దక్కించుకుంది. అయితే ఏమైందో ఏమో తెలీదు కానీ లీగ్ ప్రారంభానికి ముందే జెయింట్స్ డొట్టిన్ను వదిలేసింది. డొట్టిన్ తొలుత 2022లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికింది. అయితే ఈ ఏడాది టి20 వరల్డ్ కప్ ముందు డొట్టిన్ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కు తీసుకుంది. ఈ యేడు పొట్టి ప్రపంచ కప్‌లో డొట్టిన్ అద్భుతమైన ప్రదర్శన చేసింది. ఐదు ఇన్నింగ్స్‌లలో 120 పరుగులు చేయడంతో పాటు ఐదు వికెట్లు తీసింది. కాగా, ఈసారి మెగా వేలంలో గుజరాత్ జెయింట్సే అత్యధిక పర్స్ వాల్యూతో బరిలోకి దిగింది. జెయింట్స్ వద్ద రూ.4.4 కోట్ల పర్స్ బ్యాలెన్స్ ఉంది.

# ఐపిఎల్‌లో భారత్ ఫ్యూచర్ స్టార్లు


అభిషేక్ శర్మ



హర్షిత్ రాణా


ముషీర్ ఖాన్


వైభవ్ సూర్యవంశీ

## వీరిపైనే అందరి చూపు

**న్యూఢిల్లీ:** పలువురు క్రికెటర్లు భవిష్యత్తులో టీమిండియా స్టార్‌లుగా ఎదగగలరని ఈ ఏడాదిలో నిరూపించుకున్నారు. ఇదే ఏడాదిలో, విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా వంటి వెటరన్ క్రికెటర్లు కూడా టి20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యారు. అయితే, ఈ ఏడాది టీమ్ ఇండియాకు కొత్త స్టార్లు కూడా వచ్చారు.వీరిలో 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ నుంచి అభిషేక్ శర్మ వరకు పేర్లు ఉన్నాయి. భవిష్యత్తులో టీమిండియాకు కాబోయే స్టార్‌లుగా మారే సత్తా ఉన్న ఐదుగురు ఆటగాళ్లపైనే అందరి దృష్టి నెలకొంది. ఐపిఎల్-2024లో అభిషేక్ శర్మ సన్ రైజర్స్ హైదరాబాద్‌కు ఆడుతున్నప్పుడు చాలా వివాదాలు సృష్టించాడు. ఈ ఐపిఎల్‌లో అద్భుత ప్రదర్శన చేసినందుకు అతనికి రివార్డ్ లభించింది ఇప్పటి వరకు 12 టి20 మ్యాచ్‌లు ఆడి 1 సెంచరీ, 1 హాఫ్ సెంచరీతో 256 పరుగులు చేశాడు. అలాగే ఈ ఏడాది రాజ్‌కోట్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో సర్ఫరాజ్ ఖాన్ అరంగేట్రం చేశాడు. తొలిసారే రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ హాఫ్ సెంచరీలు చేసి చరిత్ర సృష్టించాడు. ఆ తర్వాత న్యూజిలాండ్‌తో జరిగిన బెంగళూరు టెస్టులో 150 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. సర్ఫరాజ్ ఇప్పటివరకు 6 టెస్టుల్లో 3 హాఫ్ సెంచరీలు, ఒక సెంచరీ సాయంతో 371 పరుగులు చేశాడు. ప్రస్తుతం టీమిండియాతో కలిసి ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నాడు. ఇక 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఇంకా టీమ్ ఇండియా జెర్సీని ధరించలేదు. ఈ ఏడాది ఐపిఎల్ వేలంలో వైభవ్‌ను పంజాబ్ కింగ్స్ రూ.1.10 కోట్లకు కొనుగోలు చేసింది. ఇటీవల అండర్ 19 ఆసియా కప్‌లో అతడు అద్భుత ప్రదర్శన చేశాడు. కాగా సర్ఫరాజ్ ఖాన్ తమ్ముడు ముషీర్ ఖాన్ ఈ ఏడాది దేశవాళీ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. అతను 2024 అండర్19 ప్రపంచ కప్‌లో భారతదేశం తరఫున 2 అద్భుతమైన సెంచరీలు చేశాడు. అతను రంజీ ట్రోఫీలో వడోదరపై డబుల్ సెంచరీ చేశాడు. మరో ప్లేయర్ హర్షిత్ రాణా 2024 ఐపిఎల్ సీజన్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ తొలి టెస్టు ద్వారా ఈ ఫాస్ట్ బౌలర్ టీమిండియాలో అరంగేట్రం చేశాడు. ఈ మ్యాచ్‌లో 4 వికెట్లు తీశాడు.

# ప్రొ కబడ్డీలో తెలుగు టైటాన్స్ విక్టరీ
### 36-32 తేడాతో గుజరాత్ జెయింట్స్ చిత్తు

**న్యూఢిల్లీ:** రెండు వరుస పరాజయాల తర్వాత తెలుగు టైటాన్స్ గెలుపు బాటపట్టింది. ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్-11)లో భాగంగా పూణేలో జరిగిన లీగ్ మ్యాచ్‌లో టైటాన్స్ 36-32తో గుజరాత్ జెయంట్స్‌పై విజయం సాధించింది. 12 పాయింట్లు సంపాదించిన స్టార్ రెయిడర్, కెప్టెన్ పవన్ సెహ్రావత్ కూతకెళ్లిన ప్రతీ సారి ప్రత్యర్థుల్ని హడలెత్తించాడు. 18 సార్లు రెయిడింగ్‌కు వెళ్లి 12 పాయింట్లు తెచ్చిపెట్టాడు. సహచర రెయిడర్ ఆశిష్ నర్వాల్ కూడా 6 పాయింట్లుతో రాణించాడు. ఆల్రౌండర్ విజయ్ మాలిక్ 18 పాయింట్లతో అదరగొట్టాడు. ప్రమార్థం ముగిసే ఆఖరి నిమిషంలో గుజరాత్ ఒకసారి తెలుగు టైటాన్స్‌ను ఆలౌట్ చేస్తే, ద్వితీయార్థంలో పవన్, ఆశిష్, విజయ్‌లు చెలరేగడంతో ప్రత్యర్థి జట్టును స్వల్ప వ్యవధిలో రెండు సార్లు ఆలౌట్ చేసి మ్యాచ్ గెలిచింది. గుజరాత్ జట్టులో కెప్టెన్ గుమన్ సింగ్ 9 పాయింట్లు, రాకేశ్ 10 పాయింట్లు రెయిడింగ్‌లో ఆకట్టుకున్నారు. అనంతరం జరిగిన మ్యాచ్‌లో హ్యాట్రిక్ విజయాలతో ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు అర్హత సంపాదించిన హరియాణ స్టీలర్స్ దబంగ్ ఢిల్లీ షాకిచ్చింది. ఢిల్లీ జట్టు 44-37తో స్టీల్స్‌పై గెలుపొందింది. రెయిడర్, ఢిల్లీ కెపెన్ అషు మాలిక్ లిక్ 15 పాయింట్లతో అద్భుతంగా రాణించాడు. అదేపనిగా పాయింట్లు తెచ్చిపెట్టాడు. సహచరుల్లో రెయిడర్ నవీన్ 7 పాయింట్లు, డిఫెండర్లు యోగేశ్ 4 పాయింట్లు, ఆశిష్ 5 పాయింట్లతో రాణించారు. హరియాణా జట్టులో ఆల్ రౌండర్ మొహమ్మద్ రెజా 9పాయింట్లు, రెయిడర్ శివమ్ పతారే 6పాయింట్లతో ఆదుకున్నారు. సంజయ్, నవీన్, వినయ్ తలా 3పాయింట్లు చేశారు. జైదీప్, రాహుల్ చెరో 2 పాయింట్లు కొట్టారు.

# యేడాది మొత్తం రియల్ ఎస్టేట్ ర్యాలీ

**ముంబై, డిసెంబరు 15:** భారతదేశ రియల్ ఎస్టేట్ రంగం 2024లో బలమైన డిమాండ్, విభిన్న వృద్ధి, పెట్టుబడిదారులకు మంచి లాభాలు చేకూర్చింది. ఈ సంవత్సరం ఒక మైలురాయి సంవత్సరంగా సెట్ చేయబడింది. రికార్డ్‌బ్రేకింగ్ ఆఫీస్ లీజులు, రెసిడెన్షియల్ సేల్స్ రికార్డు స్థాయిలో దూసుకుపోయాయి. ముఖ్యమైన విదేశీ పెట్టుబడులు, బహుళజాతి సంస్థల విస్తరణలు ఈ రంగం వృద్ధి సాధించాయని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఈ యేడాది అన్ని రికార్డులు బద్దలు కానున్నాయి. ఇప్పుడు డిసెంబర్ నెలలో దాదాపు సగం రోజులే మిగిలి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో



రియల్ ఎస్టేట్ రంగంలో ఏడాది చివరి నాటికి రూ.5.10 లక్షల కోట్ల విలువైన ఇళ్లు అమ్ముడవుతాయని అంచనా. నిపుణుల అభిప్రాయం ప్రకారం, భారతదేశ గృహాల మార్కెట్ చాలా బలమైన స్థితిలో ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మిగిలిన నెలల్లో కూడా ఇదే పరిస్థితి కనిపించవచ్చు. 2024లో దేశంలోని టాప్ 7నగరాల్లో రియల్ ఎస్టేట్ రంగం చాలా బలమైన స్థానంలో ఉందని నివేదికలు చెబుతున్నాయి. రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ జేఎల్ఎల్ ఇండియా నివేదిక ప్రకారం, ప్రస్తుత సంవత్సరంలో దేశంలోని 7 ప్రధాన నివాస మార్కెట్లలో రూ. 5.0 లక్షల కోట్ల విలువైన 3.05 లక్షల ఇళ్లు విక్రయించబడతాయని అంచనా. ఈ ఏడు నగరాలు ఢిల్లీ విదిళి, ముంబై, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, పుణె, హైదరాబాద్.

48.5 కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.5,10,000 కోట్ల విలువైన 3,00,000 ఇళ్లను ఈ యేడాది చివరి నాటికి విక్రయించే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ జేఎల్ఎల్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. 2024 సంవత్సరంలో గృహాల విక్రయాలు 9 నెలలు (జనవరి సెప్టెంబర్) కొత్త గరిష్ట స్థాయికి చేరుకున్నాయని, ఈ కాలంలో 3,80,000 కోట్ల రూపాయల విలువైన 2,000,000 యూనిట్లు అమ్ముడయ్యాయని నివేదిక పేర్కొంది. పండుగల కారణంగా గృహాలకు డిమాండ్ నాల్గవ త్రైమాసికంలో బలంగా ఉంటుందని భావిస్తున్నారు. ఢిల్లీ విదిళి ముందుంది సంవత్సరంలో మొదటి తొమ్మిది నెలల్లో ఢిల్లీ విదిళి అమ్మకాల విలువ, విక్రయాల ప్రాంతం రెండింటిలోనూ ముందంజలో ఉంది. ఇది పెద్ద, ప్రీమియం గృహాలకు బలమైన డిమాండ్‌తో నడిచింది. ఈ ప్రాంతంలో దాదాపు 90 మిలియన్ చదరపు అడుగుల స్థలం విక్రయాలు జరిగాయి. 39,322 యూనిట్లలో రూ.1,20,000 కోట్ల కంటే ఎక్కువ విలువైనది. ఇది గత సంవత్సరం మొత్తం అమ్మకాల కంటే ఎక్కువ. విక్రయించిన ఇళ్ల విలువ పరంగా ఎన్‌సిఆర్ తర్వాత ముంబై రెండవ స్థానంలో ఉండగా, విక్రయించబడిన ప్రాంతం పరంగా బెంగళూరు రెండవస్థానంలో ఉంది. ముంబైలోని అపార్ట్‌మెంట్లు ఎక్కడ చిన్నవిగా ఉన్నాయో ఇది స్పష్టంగా సూచిస్తుంది. పండుగల సీజన్, హౌసింగ్ డిమాండ్ నాల్గవ త్రైమాసికంలో బలంగా ఉంటుందని భావిస్తున్నందున, బెంగళూరులో ఇంటి విక్రయాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. డిసెంబర్ త్రైమాసికంలో అమ్మకాలు 75,000 యూనిట్లను దాటే అవకాశం ఉంది గత మూడు త్రైమాసిక సగటుకు సమానంగా, మించి, పూర్తి సంవత్సర అమ్మకాలను 305,000 యూనిట్లకు తీసుకు వస్తుంది.

# భారత్‌లో నియామకాల జోరు

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఉద్యోగ నియామకాలు భారీగా పెరిగే అవకాశం ఉందని అంచనావేసింది. ఇండియా డీకోడింగ్ జాబ్స్ రిపోర్ట్ ప్రకారం, గత సంవత్సరంతో పోలిస్తే 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారతీయ కంపెనీల నియామక వృద్ధి 9.75% ఉండనుందని అంచనా వేస్తోంది. అకాడమీలో సగటున 3000 మంది ఉద్యోగులతో దేశవ్యాప్తంగా ఉన్న 200 ప్రముఖ కంపెనీల నివేదిక అందించింది. ఈ సంవత్సరం ఇండియా ఇంక్ 2025 వర్సెస్ 2024లో సగటున 9.75% ఎక్కువ ప్రొఫెషనల్‌ని నియమించుకునే రంగాల్లో కంపెనీలతో సానుకూల సంకేతాలను చూపుతోంది. ఐటీ పరిశ్రమ ఇంకా పుంజుకోనప్పటికీ ఈ పెరుగుదల ఉందని టాగ్డ్ వ్యవస్థాపక సభ్యుడు, సీఈవో దేవాశిష్ శర్మ ఈటీకి తెలిపారు. 2026 కోసం చాలా వరకు నియామకాలు (దాదాపు 76 శాతం) భర్తీ చేయబోతున్నాయని తెలిపింది. అయితే తాజా నియామకాలు కంపెనీలు ప్లాన్ చేసిన మొత్తం నియామకాల్లో 24% మాత్రమే. గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు (జిసిసిలు), కోర్ సెక్టార్, ఇంజినీరింగ్, మాన్యుఫ్యాక్చరింగ్, బిఎఫ్ఎస్ఐల ద్వారా నియామకాల వృద్ధిని చూడవచ్చని తెలిపింది. పరిశ్రమలలో 30% పైగా నియామకాలు భారతదేశంలోని టైర్ 2, 3 నగరాల్లో జరుగుతున్నాయి. పరిశ్రమలలోని 10 మంది యజమానులలో ఆరుగురు టైర్ 2, టైర్ 3 నగరాలు రాబోయే సంవత్సరంలో తమ టాలెంట్ అక్విజిషన్ ప్లాన్‌లో భాగమని శర్మ పేర్కొన్నారు. అన్ని పరిశ్రమలలో డిజిటల్, సైబర్ సెక్యూరిటీలలో అధిక డిమాండ్ ఉంది. ప్రస్తుతం భారతదేశంలో 1.66 మిలియన్ల మంది నిపుణులు పనిచేస్తున్నారు 1,600 గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లులు ఉన్నాయి. ఇది 2025లో 36% వరకు వృద్ధి ఉంటుందని అంచనా వేశారు. ఫలితంగా ఈ జిసిసిల ద్వారా నియామకాలు ఉన్నాయని, వీటిలో ఎక్కువ భాగం కొత్త నియామకాలేనని చెబుతున్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో 12% పెరిగే అవకాశం ఉందని సీఈవో దేవాశిష్ శర్మ అన్నారు.



# వాణిజ్యం

# ఎలక్ట్రిక్ మార్కెట్‌కు 'ఛార్జింగ్' కొరత

**ముంబై, డిసెంబరు 15:** ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన మన దేశంలో స్థాయికి తగిన విధంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం జరగడంలేదని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో అమ్మకాలు జరుగుతున్నా, మిగిలిన వాహనాలతో పోల్చితే తక్కువగానే ఉంటున్నాయి. దీనికి గల కారణాలను తెలుసుకుందాం. దేశంలో ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్ ఇటీవల బాగా పెరిగింది. కానీ మొత్తం ప్యాసింజర్ వాహనాల పరిమాణంతో పోల్చితే చాలా తక్కువగా ఉంది. ఇక్కడ ఎలక్ట్రిక్ కార్ల కంటే ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అమ్మకాలే ఎక్కువ. కార్లు కేవలం పట్టణ ప్రాంతాలకు మాత్రమే పరిమితమవుతున్నాయి. వాహనాల విక్రయాలలో 'ఇవి'లు 2023లో చైనాలో 30 శాతం, యూనైటెడ్ స్టేట్స్‌లో 10శాతం ఉన్నాయి. కానీ మన దేశంలో కేవలం ఆరు శాతం మాత్రమే ఉండటం విశేషం. ఇటీవల వెల్లడైన ఓ నివేదిక ప్రకారం, ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుదారులకు ఛార్జింగ్ అతి పెద్ద సమస్యగా మారింది. మన దేశంలో 2024 ఫిబ్రవరి నాటికి 12,146 పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్లు మాత్రమే ఉన్నాయి. అంటే 125 'ఇవి'లకు కేవలం ఒక స్టేషన్ మాత్రమే అందుబాటులో ఉంది. అయితే చైనాలో పది 'ఇవి'లకు, అమెరికాలో20 'ఇవి'లకు ఒక స్టేషన్ ఉన్నట్టు లెక్కలు చెబుతున్నాయి. ఈవిధంగా మన దేశంలో చాలామంది తమ ఎలక్ట్రిక్ వాహనాలకు ఛార్జింగ్ కోసం హోమ్ ఛార్జింగ్ సొల్యూషన్లపై ఆధారపడుతున్నారు. సాధారణంగా పెట్రోలు నడిచే వాహనంలో ఇంధనం పోయించుకుని రాకపోకలు సాగించవచ్చు. కానీ ఎలక్ట్రిక్ వాహనాలు పని చేయాలంటే వాటికి ఛార్జింగ్ అవసరం. వీటిని ఛార్జింగ్ చేయడానికి కొంత సమయం పడుతుంది. మన దేశంలో పబ్లిక్ ఛార్జర్లు తొందరగా లభించకపోవడం పెద్ద సమస్యగా మారింది. పరిమిత గ్రిడ్ కనెక్టివిటీ, నిర్వహణఆలస్యం



కారణంగా కొన్ని నిర్మాణాలకు ఉన్నాయి. ఛార్జింగ్ విషయానికి వస్తే దేశంలో సగటు 'ఇవి' ఛార్జింగ్ సమయం 90 నుంచి 120 నిమిషాల వరకూ ఉంటుంది. అది ప్రపంచంలోని పలు దేశాలలో ఇది 30 నుండి 60 నిమిషాలు మాత్రమే ఉంది. ప్రపంచంలోని మూడో అతిపెద్ద వాహన మార్కెట్‌గా మన దేశం పేరుపొందింది. ఇక్కడ ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మహీంద్రా, మారుతీ సుజుకీ, జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటారు, హ్యుందాయ్, కియా తదితర కంపెనీలు వివిధ మోడళ్లను విడుదల చేస్తున్నాయి. ఎలక్ట్రిక్ కార్ల ప్రత్యేక టాటా మోటార్స్‌దే ఆధిపత్యం. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా లాంగ్ రేంజ్ బ్యాటరీలను డెవలప్ చేయాలి. మరింత తక్కువ ధరకు ఉత్పత్తిని కొనసాగించాలి.

# బ్లూస్టోన్ జ్యుయెలరీ ఐపిఒ

**ముంబై, డిసెంబరు 15:** బెంగళూరు కేంద్రంగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్న బ్లూస్టోన్ జ్యుయలరీ కంపెనీ ఐపీవో ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.1,000 కోట్లను సమీకరించాలని చూస్తున్నట్లు డీఆర్హెచ్‌పీ వివరాల ద్వారా వెల్లడైంది. ప్రస్తుతం కంపెనీ డైమండ్స్, గోల్డ్, ప్లాటినమ్, స్టడెడ్ జ్యుయెలరీ కేటగిరీల కింద ఉత్పత్తులను విక్రయిస్తోంది. కంపెనీ ఐపీవోలో ఆఫర్ ఫర్ సేల్ పోర్షన్ కూడా ఉంటుందని తెలుస్తోంది. ఆఫర్ ఫర్ సేల్ కింద కలరీ కేపిటల్ ద్వారా 70,73,980 షేర్లు, సామా కేపిటల్ 41,00,970 షేర్లు, సునీల్ కాంత్ ముంజాల్, హీరో ఎంటర్‌ప్రైజ్ పార్టనర్ వెంచర్స్, ఇతర భాగస్వాములు 40,00,000 షేర్లను విక్రయించనున్నాయి. అలాగే కంపెనీ తాజా ఐపీవో నుంచి సమీకరించనున్న తాజా ఇష్యూ రూ.750 కోట్లను వర్కింగ్ కేపిటల్ అవసరాలతో పాటు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం వినియోగించాలని నిర్ణయించింది. బ్లూస్టోన్ మార్చి 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రూ.1,266 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. ఇది అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోల్చితే 64 శాతంఅధికం. ఇదే క్రమంలో కంపెనీ నికరనష్టాలు స్వల్పంగా తగ్గి రూ.142 కోట్లకు చేరుకున్నాయి. కంపెనీని 2011లో విద్యా నటరాజ్, గౌరవ్ కుష్వాహా స్థాపించారు. 2024 జూన్ నాటికి కంపెనీకి దేశవ్యాప్తంగా 110 సొంత స్టోర్లు ఉన్నాయి.




# క్రెడిట్ స్కోర్ పెరుగుదలకు టిప్స్

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** క్రెడిట్ కార్డ్ పరిధిని పెంచడంతో పాటు త్వరగా లోన్ పొందడానికి మంచి క్రెడిట్ స్కోర్ అవసరం. దీనిని సిబిల్ స్కోర్ అని కూడా అంటారు. ఇది మూడు అంకెల సంఖ్య. ఇది 300నుండి 900 వరకు ఉంటుంది. ఇది కస్టమర్ సకాలంలో చెల్లింపు తీరును చూపిస్తుంది. ఇప్పటి వరకు మీ పర్సనల్ లోన్, హోమ్ లోన్, ఆటో లోన్, ఓవర్‌డ్రాఫ్ట్ వినియోగం, సకాలంలో లోన్ రీపేమెంట్ మీ స్కోర్ బాగుండేందుకు కారణం. ఈ స్కోర్ మీరు మీ బకాయిలను సకాలంలో చెల్లించడం కోల్పోయారో లేదో చూపుతుంది. ఈ కారకాలన్నీ మీ క్రెడిట్ కార్డ్ స్కోర్‌ను రూపొందించడంలో సహాయపడతాయి. సాధారణంగా 750 లేదా అంతకంటే ఎక్కువ స్కోరు మంచిగా పరిగణించబడుతుంది. బ్యాంకులు తక్కువ స్కోర్లు ఉన్న కస్టమర్లను రిస్క్‌గా పరిగణిస్తాయి. బ్యాంకులు ఎప్పుడైనా డిఫాల్ట్ అవుతాయని భావిస్తున్నాయి. అటువంటి పరిస్థితుల్లో బ్యాంకు క్రెడిట్ కార్డ్ పరిమితిని కూడా చాలాసార్లు తగ్గిస్తుంది. మంచి క్రెడిట్ స్కోర్ అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఎక్కువ క్రెడిట్ స్కోర్‌లు ఉన్నవారు తరచుగా తక్కువ వడ్డీరేట్లతో ఎక్కువ రుణాలను పొందుతారు. ప్రాధాన్య రీపేమెంట్ వ్యవధిని ఎంచుకునే అవకాశం ఉంటుంది. కొన్ని సార్లు బీమా కంపెనీలు కూడా క్రెడిట్ స్కోర్‌ల ఆధారంగా ప్రీమియంలను సెట్ చేస్తాయి. అధిక క్రెడిట్ స్కోర్ ఆటో, ఆరోగ్యం లేదా ఇతర బీమా పాలసీలపై ప్రీమియంలను కూడా తగ్గిస్తుంది. ఎందుకంటే బీమా కంపెనీలు ఎక్కువ స్కోర్లు ఉన్న వ్యక్తులను తక్కువ రిస్క్, డిస్కౌంట్ ప్రీమియంలుగా పరిగణిస్తాయి. కొన్నిసార్లు అలాంటి కస్టమర్లు పాలసీపై 15 శాతం వరకు తగ్గింపును పొందుతారు. మీ క్రెడిట్ స్కోర్ బాగుంటే, రుణం పొందే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయి. వారు వడ్డీపై తగ్గింపును కూడా పొందుతారు. ఇది చాలా డబ్బు ఆదా చేస్తుంది. ఉదాహరణకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కస్టమర్ సిబిల్ స్కోర్‌ను బట్టి మారుతూ ఉండే రాయితీ ప్రభావవంతమైన వడ్డీ రేట్లతో హోమ్ లోన్ సౌకర్యాలను అందిస్తుంది. అలాంటి పరిస్థితుల్లో మీ క్రెడిట్ స్కోర్‌ను మెరుగుపరచుకోవడానికి ఎల్లప్పుడూ ప్రయత్నించండి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.